



# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 2, మే 2026 | 16 పేజీలు







# స్మార్ట్(గా)మాయలో..

- పిల్లల నుండి పెద్దల దాకా రీల్స్
- నిత్యం ఫోన్ తోనే గడుపుతున్న జనం
- యువతకు వ్యసనంగా మారినా వైనం
- లైక్‌లు,షేరింగ్‌లతో మస్తు బిజీ
- ఆప్యాయత, అనురాగాలుకు దూరం
- పలకరింపులకు నోచుకొని బంధాలు
- రోజురోజుకు ముదురుతున్న స్మార్ట్ రోగం
- వేసవిలో మరింత ప్రభావం చూపే అవకాశం..
- సర్వేల్లో విస్తుపోయే నిజాలు

2 లో

వరంగల్ సిటి, ప్రభాతవార్త పిల్లల నుండి పెద్దల దాకా స్మార్ట్ ఫోన్ లో మునిగి పోతున్నారు.వయస్సు తో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు రీల్స్ మోజు లో పడి మైమరచి పోతున్నారు.నిద్రాహారాలు మానేసి వీడియో లు చూస్తూ స్మార్ట్ ఫోన్ ను అంటిపెట్టుకొని కాలయాపన చేస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానం వైపు నడువాల్సిన యువత సోషల్ మీడియా లో చాలా బిజీ గా ఉంటున్నారు. అంతటి తో ఆగకుండా లైక్ లు,షేరింగ్ లు జీవితం లో చాలా ఇంపార్టెంట్ అనే స్థాయి లోకి వెళ్ళిపోయారు. ఎంతగా అంటే తన చేతిలో స్మార్ట్ ఫోన్ ఉంటే తన చుట్టూ ఏం జరుగుతుందో తెలుసుకో లేనంతగా వెళ్ళిపోయారు. ఏ విడియో పోస్ట్ చేస్తున్నాము. దేనికోసం రీల్స్ చేస్తున్నాము.






# స్మార్ట్(గా)మాయలో..

## పిల్లల నుండి పెద్దల దాకా రీల్స్
## నిత్యం ఫోన్ తోనే గడుపుతున్న జనం
## యువతకు వ్యసనంగా మారినా వైనం
## లైక్‌లు,షేరింగ్‌లతో మస్తు బిజీ
## ఆప్యాయత, అనురాగాలుకు దూరం
## పలకరింపులకు నోచుకోని బంధాలు
## రోజురోజుకు ముదురుతున్న స్మార్ట్ రోగం
## వేసవిలో మరింత ప్రభావం చూపే అవకాశం..
## సర్వేల్లో విస్తుపోయే నిజాలు

వరంగల్ సిటి ఏప్రిల్30 ప్రభాతవార్త




పిల్లల నుండి పెద్దల దాకా స్మార్ట్ ఫోన్ లో మునిగిపోతున్నారు.వయస్సు తో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు రీల్స్ మోజు లో పడి మైమరచి పోతున్నారు.నిద్రాహారాలు మానేసి వీడియో లు చూస్తూ స్మార్ట్ ఫోన్ ను అంటిపెట్టుకొని కాలయాపన చేస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానం వైపు నడువాల్సి న యువత సోషల్ మీడియా లో చాలా బిజీ గా ఉంటున్నారు. అంతటి తో ఆగకుండా లైక్ లు,షేరింగ్ లు జీవితం లో చాలా ఇంపార్టెంట్ అనే స్థాయి లోకి వెళ్ళిపోయారు.ఎంతగా అంటే తన చేతిలో స్మార్ట్ ఫోన్ ఉంటే తన చుట్టూ ఏం జరుగుతుందో తెలుసుకోలేనంతగా వెళ్ళిపోయారు. ఏ విడియో పోస్ట్ చేస్తున్నాము. దేనికోసం రీల్స్ చేస్తున్నాము.ఏ విషయానికి లైక్ లు కొడుతున్నమో తెలుసుకోలేనంతగా ప్రభావితం అవుతున్నారు. దాని వలన బంధాలు, బంధుత్వాలకు దూరం అవుతున్నారు. ఆప్యాయత అనురాగాలకు కుటుంబాలు నోచుకోవడం లేదు.స్మార్ట్ మాయలో పడి ఒక్కరిని ఒక్కరు పలకరించుకోవడం మరిచిపోయారు.ఇంతగా ప్రభావం చూపుతున్న స్మార్ట్ రోగం రోజురోజుకు ముదురుతుందని నిపుణులు అంటున్నారు. వేసవి లో ప్రతి ఒక్కరి పై మరింత ప్రభావం చూపే అవకాశం ఉంటుందని మానసిక నిపుణులు చెబుతున్నారు.ఇప్పటికే రోగాలతో సతమతం అవుతున్న జనానికి స్మార్ట్ రోగం పలు వ్యాధులకు కారణం అవుతుందని డాక్టర్లు,మానసిక నిపుణులు వెల్లడిస్తున్నారు.చిన్న పిల్లలను,యువత ను స్మార్ట్ ఫోన్ కు దూరం గా ఉంచాలని తల్లిదండ్రులకు వారు సూచిస్తున్నారు.

### సర్వే ల్లో విస్తుపోయే నిజాలు

స్మార్ట్ ఫోన్ పై జరిపిన వివిధ సంస్థల సర్వేలు విస్తుపోయే నిజాలను వెల్లడించాయి.140 కోట్ల దేశ జనాభా లో 86.3 కుటుంబాలు ఇంటి ప్రాంగణంలో ఇంటర్ నెట్ ఉపాయోగిస్తున్నారు.భారత దేశ జనాభా లో 85 కుటుంబాల్లో కనీసం ఒక్కరు ఫోన్ వాడుతున్నారని మినిస్ట్రిరి ఆఫ్ స్టాటిస్టిక్స్ అండ్ ప్రోగ్రామి ఇంప్లిమెంటేషన్(ఎన్ఓఎస్) ద్వారా సర్వే చేసి చెప్పారు. మోటోరోలా నిర్వహించిన సర్వే లో భారతీయులు 74 మంది ఫోన్ పక్కన పెట్టుకొని నిద్రిస్తున్నారని తేల్చారు.అసర్ సర్వే నివేదిక లో ఎక్కువ శాతం గణితం,ఇతరాత్ర విద్య సమాచారం కోసం స్మార్ట్ ఫోన్ పై ఆదార పడుతున్నారని తెలిపింది. దేశంలో 1529 సంవత్సరాల వయస్సు గలవారు గ్రామీణ ప్రాంతంలో 95.5,పట్టణ ప్రాంతాల్లో 97.6 స్మార్ట్ ఫోన్ ను కలిగి ఉన్నారు.అలీఘర్ ముస్లిం యూనివర్సిటీ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రిసోర్స్ లో కాలేజీ విద్యార్థులు రోజుకు 150 సార్లు ఫోన్ చెక్ చేస్తున్నారని తెలిపారు.సిఎమ్అర్,వివో జరిపిన సర్వే లో ఫోన్ ధ్యాస లో పడి 68 వైవాహిక జీవితం లో సరిగా ఉంటలేరని తేలింది.

### పిల్లలకు స్మార్ట్ ఫోన్ ఇవ్వకూడదు



తల్లిదండ్రులు పిల్లలను స్మార్ట్ ఫోన్ లకు దూరంగా ఉంచాలి.వేసవి సెలవు లో పిల్లలను కనిపెడుతూ ఉండాలి.ఫోన్ కు దూరంగా ఉండడానికి తల్లిదండ్రులు పిల్లలకు వ్యాయామం, క్రీడలు అలవాటు చేయాలి.వాటి వలన మానసిక ప్రశాంతత తో పాటు శారీరక దృఢత్వం పెంపోందుతుంది.అలాగే తల్లిదండ్రులు పిల్లల తో సమయం కేటాయించాలి. లేకుంటే పిల్లలు దారి తప్పే ప్రమాదం ఉంది.

బి వీరస్వామి రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయుడు

### వ్యసనంగా మారినా స్మార్ట్ ఫోన్ డాక్టర్ బారుపాటి గోపి సైకాలజిస్ట్.



యువత కు స్మార్ట్ ఫోన్ వ్యసనంగా మారింది. సోషల్ మీడియా లో అనవసరమైన వాటి కోసం సమయం వృధా చేస్తున్నారు.కొత్త పరిచయాలకు పోయి చిక్కుల్లో పడుతున్నారు. నిద్ర పోకుండా అశ్లీల వీడియోలు చూడడం వలన ఆరోగ్య సమస్యల పాలవుతున్నారు.దానికి గల ప్రధాన కారణం విడియోలు చూస్తున్నాప్పుడు,డోపమైన్ అనే హార్మోన్ ఉత్పత్తి చెంది ఫోన్ ను అంటిపెట్టుకొని పోయేలా చేస్తుంది. అంతేకాదు రాబోయే రోజుల్లో ఫోన్ దూరమైతే నోమాఫోబియా బారినా పడే ప్రమాదం ఉంది.కాబట్టి యువత ఫోన్ కు దూరంగా ఉండడం మంచిది.లేకుంటే జీవితం లో లక్ష్యాలకు దూరం అవుతారు.

# నీట్ ఎగ్జామ్ కు అన్ని ఏర్పాట్లు పూరి

## అభ్యర్థులు సమయం లోపు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి
## అడ్మిట్ కార్డ్ లేకుంటే పరీక్ష కేంద్రంలోకి అనుమతి లేదు
## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ సిటి మే1 ప్రభాతవార్త

మే 3న నిర్వహించనున్న నీట్ ఎగ్జామ్ సెంటర్ ను సికెఎం కాలేజ్ లో ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటను ద్వారా తెలిపారు.323 అభ్యర్థులు ఈ నీట్ ఎగ్జామ్స్ కు హాజరుకానున్నట్లు వారు పేర్కొన్నారు.అడ్మిట్ కార్డ్ సూచనలు -ముఖ్య సమాచారంపరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా అడ్మిట్ కార్డ్‌కు సంబంధించిన మార్గదర్శకాలను పాటించాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఎ) సూచించింది.పరీక్ష కేంద్రానికి హాజరయ్యే సమయంలో అభ్యర్థులు


ACTIVITY TIMELINE ON THE DAY OF EXAMINATION

DATE OF EXAMINATION: 03 MAY, 2026 (SUNDAY)

| S. No. | Activity | 03.05.2026 |
|---|---|---|
| 1. | Reporting of Candidates into the Examination Centre (as per timing indicated on Admit Card) | 11:00 AM to 01:30 PM (Indian Standard Time) |
| 2. | Last Entry of Candidate into the Examination Centre | 01:30 PM (Indian Standard Time) |
| 3. | Gate Closing time of Centre | 01:30 PM (Indian Standard Time) |
| 4. | Frisking/Biometric at the centre of the examination centre | 11:00 AM to 01:30 PM (Indian Standard Time) |

అడ్మిట్ కార్డ్ ప్రింట్ కాపీ తప్పనిసరిగా తీసుకురావాలి.అడ్మిట్ కార్డ్ లేకుండా ఎలాంటి పరిస్థితుల్లోనూ పరీక్షకు అనుమతి ఇవ్వబడదు. పరీక్ష హాల్‌లో ఇన్విజిలేటర్ అడ్మిట్ కార్డ్‌ను సేకరిస్తారు.అయితే అభ్యర్థులు తమ అవసరార్థం ఒక అదనపు కాపీ ఉంచుకోవచ్చు.అభ్యర్థులు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకురావాలి. అందులో ఒకటి అడ్మిట్ కార్డ్‌పై, మరొకటి హాజరు పత్రంపై అతికించాలి.పరీక్ష సమయంలో అవసరమైన వివరాలు నమోదు చేయడానికి బ్లాక్ బాల్ పాయింట్ పెన్ ను ఎన్ టి ఎ



అందిస్తుంది.పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు క్రింది పత్రాలను తప్పనిసరిగా తీసుకురావాలి.అడ్మిట్ కార్డ్ ప్రింట్ కాపీ(ఫోటోతో)చెల్లుబాటు అయ్యే అసలు గుర్తింపు కార్డు (ఆధార్, పాన్,పాస్‌పోర్ట్ మొదలైనవి).2 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలుపారదర్శక నీటి సీసా (ఐచ్ఛికం)పరీక్ష హాల్‌లో మొబైల్ ఫోన్, కాలిక్యులేటర్,స్మార్ట్ వాచ్, బ్లూటూత్ పరికరాలు, ఇయర్‌ఫోన్స్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలు పూర్తిగా నిషేధించబడ్డాయి.అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డ్‌లో పేర్కొన్న సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి. గేట్ క్లోజింగ్ టైమ్ తరువాత ఎవరికి కూడా ప్రవేశం ఇవ్వబడదు.కేంద్ర మార్పు కోసం అభ్యర్థనలు పరిగణించబడవు.అడ్మిట్ కార్డ్ లేని అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించరు. అవసరమైతే పరీక్ష రోజు వరకు అడ్మిట్ కార్డ్‌ను డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయం అందుబాటులో ఉంటుంది.

# కార్మికుల హక్కులను కాలరాస్తే కఠిన చర్యలు

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి ఐడిఓసి కార్యాలయంలో కార్మిక, ఉపాధి, కర్మాగారాలు మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ...కార్మికుల సంక్షేమం మరియు హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.కార్మికుల హక్కులే ప్రాధాన్యం...డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా కార్మికులకు 8 గంటల పని దినం కచ్చితంగా ఉండాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్మికుల చేత వెట్టి చాకిరి చేయించే వ్యవస్థలను సహించేది లేదని, ఇటువంటి అక్రమాలపై ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా ఉంటుందని హెచ్చరించారు. ముఖ్యంగా మెగా ఏజెన్సీ 140 మంది కార్మికులు చేయాల్సి న పనిని కేవలం 70 మందితో చేయిస్తుండటంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై వెంటనే విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే, కార్మికులకు అధిక పని భారం మోపుతూ నిరక్ష ్యంగా వ్యవహరించే అవుట్‌సోర్సి ంగ్ ఏజెన్సీలను బ్లాక్‌లిస్ట్‌లో చేర్చాలని సూచించారు.కార్మికుల త్యాగాలే సమాజ అభివృద్ధికి పునాది...జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ...కార్మికుల కృషి మరియు త్యాగాల వల్లే సమాజం నేడు ఈ స్థాయిలో అభివృద్ధి చెందిందని కొనియాడారు. సింగరేణి, జెన్కో వంటి కీలక పరిశ్రమల్లో పని చేస్తూ దేశ ప్రగతికి బాటలు వేస్తున్న కార్మికుల పట్ల జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. డిగ్నిటీ ఆఫ్ లేబర్ ఈజ్ యువర్ రైట్ అని పేర్కొంటూ, ఏ చిన్న సమస్య ఉన్నా నేరుగా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని కార్మికులకు సూచించారు. ఉత్తమ ఉద్యోగులకు సన్మానం...కార్యక్రమంలో భాగంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారిని అధికారులు సత్కరించారు.ఏటీసీలో షార్ట్ టర్మ్ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.సింగరేణి ఏజీఎం ఎర్రన్నను ఉత్తమ ఉద్యోగిగా, ఏటీసీ ఏటిఓ అభినవ్‌ను సత్కరించారు.ఉత్తమ యాజమాన్య విభాగంలో చిట్యాల రైస్ మిల్లు (లక్షి ్మ నరసింహ ఆగ్రో ఇండస్ట్రీస్) యజమాని వినయ్ కుమార్‌కు ప్రశంసా పత్రం మరియు శాలువాతో సన్మానం చేశారు.పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్షి ్మ, ఆర్డీఓ హరికృష్ణ, కార్మిక శాఖ అధికారి వినోద, మున్సి పల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, వివిధ కార్మిక సంఘాల నాయకులు (ఏఐటీయూసీ, ఐఎన్టీయుసి), కౌన్సి లర్లు మరియు అధికారులు పాల్గొన్నారు.

# ఆదర్శ విద్యార్థిని సన్మానించిన మంత్రి శ్రీధర్ బాబు

## ఎస్సెస్సీలో జిల్లా టాపర్ గా నిలవడం పట్ల అభినందన

కాటారం, మే 1, ప్రభాతవార్త



ఎస్సెస్సీ ఫలితాల్లో 590 మార్కులతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టాపర్ గా నిలిచిన మండల కేంద్రంలోని ఆదర్శ హై స్కూల్ విద్యార్థిని మనోజ్ఞను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం ధన్వాడలో శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. గ్రామీణ ప్రాంతం నుండి రాష్ట్రస్థాయి మార్కులు సాధించడం పట్ల అభినందించి, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు. విద్యార్థినికి ఉత్తమ విద్యను అందించిన ఆదర్శ హైస్కూల్ చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, ఉపాధ్యాయులను, విద్యార్థిని తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. అంతకుముందు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆదర్శ విద్యార్థిని మనోజ్ఞను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, తదితరులు అభినందించి షీల్డ్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, కాటారం ఏఎంసీ చైర్ పర్సన్ పంతకాని తిరుమలసమ్మయ్య, డిసిసి అధ్యక్షుడు బట్టు కరుణాకర్, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, తదితరులు ఉన్నారు.

# నెక్కొండలో గన్నీ సంచుల మాయం

-మార్క్‌ఫెడ్ కొనుగోళ్లపై చైర్మన్ పెత్తనం రైతుల ఆగ్రహ జ్వాలలు-3000 గన్నీ సంచులు గల్లంతు నెక్కొండలో కొనుగోలు కలకలం
-పాక్స్ పక్కన పెట్టి మార్కెట్ టోకెన్లు? రైతుల్లో గందరగోళం -చైర్మన్ జోక్యం వల్ల కొనుగోలు కేంద్రాలు స్తంభనం
-రైతుల కష్టానికి తాళం గేట్లు మూసిన కొనుగోలు కేంద్రం-నియమాలు గాలికి చైర్మన్ రాజ్యం?
-గన్నీ సంచుల కొరతతో రైతుల కష్టాలు రెట్టింపు-మక్కజొన్న కొనుగోళ్లలో అవినీతి వాసన విచారణకు డిమాండ్
-ఎమ్మెల్యే కృషి ఒక వైపు చైర్మన్ వివాదం మరోవైపు-కొనుగోలు వ్యవస్థ కుదేలైందా? నెక్కొండలో రైతుల ఆవేదన
-గన్నీ సంచుల మాయం వెనుక ఎవరు? రైతుల ప్రశ్నలు ముదురుతున్నాయి-టోకెన్ల గందరగోళం పీఏసీఎస్ వ్యవస్థ ప్రశ్నార్థకం
-మార్కెట్ చైర్మన్ అత్యుత్సాహం రైతులకు నష్టం? -(పిఎసిఎస్)పాక్స్, మార్క్‌ఫెడ్ వ్యవస్థలపై నీడ వేసిన వివాదం
-నియమాలు గాలికి చైర్మన్ హస్తక్షేపంతో వ్యవస్థ దెబ్బతిన్నదా?

నెక్కొండ, మే 1, ప్రభాతవార్త

నెక్కొండ మండలంలో మక్కజొన్న కొనుగోళ్ల వ్యవస్థ పూర్తిగా గందరగోళానికి గురైంది. పాక్స్ (పీఏసీఎస్) కేంద్రాలు, మార్క్‌ఫెడ్ కొనుగోళ్లలో మార్కెట్ చైర్మన్ జోక్యం అధికమైందని రైతులు మండిపడుతున్నారు. అధికారిక విధానాలను పక్కన పెట్టి చైర్మన్ నిర్ణయాలే అమలవుతున్నాయా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



**-గన్నీ సంచుల మాయం 3000 బస్తాలపై పెద్ద వివాదం.....**

ఏప్రిల్ 28న మార్క్‌ఫెడ్ నుంచి రెండు బొలెరో వాహనాల్లో సుమారు 10,000 గన్నీ సంచులు నెక్కొండకు తరలించగా, మార్కెట్‌కు కేవలం 7,000 సంచులు మాత్రమే చేరినట్లు సమాచారం. మిగతా 3,000 బస్తాలు ఎక్కడికి పోయాయన్నది హాట్‌టాపిక్‌గా మారింది. ఈ సంచులను మండల కేంద్రం ఔట్‌స్కర్ట్స్‌లో చైర్మన్ పరిధిలో దింపారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై వెంటనే విచారణ జరిపించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

**-టోకెన్ల గందరగోళం శితిదిలీ పక్కనబెట్టారా?**

పాక్స్ సొసైటీ ద్వారా జారీ చేయాల్సిన టోకెన్ల స్థానంలో మార్కెట్ టోకెన్లు ఇవ్వడం మరింత వివాదానికి దారితీసింది. అసలు నెక్కొండలో మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రం, పాక్స్ సొసైటీ వ్యవస్థ పనిచేస్తున్నాయా లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. నియమాలు గాలికి వదిలేసి చైర్మన్ హస్తక్షేపం పెరిగిందని రైతులు ఆరోపిస్తున్నారు.

**-కొనుగోలు కేంద్రాల్లో సంక్షోభం రైతుల కష్టాలు రెట్టింపు...**

గన్నీ సంచుల కొరత, తూకాల్లో గందరగోళం, టోకెన్ల అస్పష్టత కారణంగా రైతులు రోజులు తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద వేచి ఉండాల్సిన



పరిస్థితి నెలకొంది. కొంతమంది రైతుల పంట కొనుగోలు ఆపివేయడం, గేట్లకు తాళాలు వేయడం వంటి చర్యలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి.

**-ఎమ్మెల్యే చొరవకు విరుద్ధంగా చైర్మన్ వ్యవహారం....**

మక్కజొన్న కొనుగోళ్లలో సమస్యలు తలెత్తడంతో ఎమ్మెల్యే మాధవ రెడ్డి జిల్లా ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. గన్నీ సంచుల సరఫరా, కొనుగోళ్ల వేగవంతంపై ప్రభుత్వం, అధికారులతో సమన్వయం చేస్తూ రైతులకు న్యాయం చేయాలని కృషి చేస్తున్నారని



సమాచారం. అయితే ఇదే సమయంలో మార్కెట్ చైర్మన్ అత్యుత్సాహం ప్రదర్శిస్తూ వ్యవస్థలో జోక్యం పెంచుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. కొందరు కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులకు గన్నీ సంచులు మళ్లించారనే ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

**-విచారణకు డిమాండ్ బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ రైతులు....**

3000 గన్నీ సంచుల గల్లంతు, టోకెన్ వ్యవస్థలో గందరగోళం, కొనుగోళ్లలో జోక్యం వంటి అంశాలపై జిల్లా మార్క్‌ఫెడ్ అధికారులు, ఉన్నతాధికారులు వెంటనే విచారణ చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మక్కజొన్న కొనుగోళ్ల బాధ్యతను పూర్తిగా మార్క్‌ఫెడ్, పాక్స్ సొసైటీకి అప్పగించాలని, మార్కెట్ చైర్మన్ పాత్రను పరిమితం చేయాలని కోరుతున్నారు. నెక్కొండలో రైతుల కష్టానికి అడ్డుకట్ట వేస్తున్న ఈ కొనుగోలు సంక్షోభం తక్షణమే పరిష్కారం కాని పక్షంలో పరిస్థితి మరింత ఉద్రిక్తం అయ్యే అవకాశముంది. పారదర్శకతతో వ్యవస్థను నడిపించి రైతులకు న్యాయం చేయాలని గ్రామీణ వర్గాలు, రైతు



సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి.

**-నెక్కొండ పాక్స్ సీఈఓ జనార్ధన్ వివరణ కోరగా...**

**-2000 గన్నీ సంచులపై అనుమానాలు...**

నెక్కొండ పాక్స్ సీఈఓ జనార్ధన్ గన్నీ సంచుల వ్యవహారంపై కీలక వివరాలు వెల్లడించారు. ఏప్రిల్ 28వ తేదీన మార్క్ ఫేడ్ ద్వారా తమకు సుమారు 10,000 గన్నీ సంచులు వచ్చినట్లు తెలిపారు. అయితే వాటిలో నుంచి 2,000 సంచులను మార్కెట్ చైర్మన్ తీసుకున్నారని స్పష్టం చేశారు. ఇప్పటివరకు ఆ 2,000 గన్నీ సంచులు ఎవరికి ఇవ్వబడ్డాయో తమకు ఎలాంటి సమాచారం లేదని సీఈఓ పేర్కొన్నారు. ఈ విషయంపై ఇప్పటికే జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం అందజేసినట్లు తెలిపారు. అనంతరం డీసీఓ ను వివరణ కోరడానికి ప్రయత్నించగా చరవాణి లో అందుబాటులోకి రాలేదు ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి గన్నీ సంచుల మాయాజాలం పై విచారణ చేపట్టి మక్కా జొన్న కొనుగోలులో సజావుగా జరిగేలా పూర్తి బాధ్యత పాక్స్ సొసైటీ లకు అప్పాజెప్పాలని రైతులు కోరుచున్నారు.




## వందల ఎకరాల మొక్కజొన్న పంట దగ్ధం

నర్సంపేట, మే 1, ప్రభాతవార్త

మండలంలోని రాజపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు వ్యవసాయ బావుల వద్ద మంటలు చెలరేగడంతో ఆ మంటలు వందల ఎకరాల్లో మొక్కజొన్న పంట దగ్ధమై రైతులు తీవ్రంగా నష్టపోయారు. గ్రామ శివారులో వ్యవసాయ బావుల వద్ద అకస్మాత్తుగా ఎగిసిపడిన మంటలు పక్క పక్కనే ఉన్న వ్యవసాయ బావుల వద్ద ఉన్న మొక్కజొన్న చేళ్లకు అంటుకోవడంతో మంటలు భారీగా విస్తరించాయి. ఒక్కో రైతు వ్యవసాయ పంట నుంచి మరో రైతు పంటకు అంటుకొని మంటలు చెలరేగడంతో మొక్కజొన్న పంటతో పాటు బావుల దగ్గర ఉన్న కరెంట్



మోటర్లు డ్రిప్పు పైపులు ఇతర సామాగ్రి మంటల్లో కాలి బూడిదయ్యాయి. మంటలు తమ పంట చేలకు వ్యాపించకుండా రైతులు వ్యవసాయ బావుల వద్ద నుంచి నీళ్ల చల్లినప్పటికి ఎండ తీవ్రత వడగాలులు వీయడంతో మంటలు భారీగా చెలరేగాయి. గంటల తరబడి రైతులు ఎన్ని తిప్పలు పడ్డా కూడా ఫలితం లేకుండా పోయింది.



మంటలు ఆర్పడం కోసం స్థానిక అగ్ని మాపక అధికారులకు సమాచారం అందించినప్పటికి రాకపోవడంతో సుమారు 200 ఎకరాలలో మొక్కజొన్న చొప్ప కాలిపోయింది. గ్రామానికి చెందిన గుర్ల రాంబాబు అనే రైతుకు చెందిన రెండు ఎకరాల మొక్కజొన్న కాలి బూడిదైనట్లు బాధితుడు తెలిపాడు. వేసవి కాలం అయినందున ఎక్కడో ఒక్క దగ్గర మంటలు చెలరేగడంతో అవి భారీగా విస్తరించడంతో మొక్కజొన్న పంటలు దగ్ధం అవుతున్న సంఘటనలు డివిజన్‌లో అక్కడక్కడ జరుగుతున్నాయి.




### నూతన వధువువరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

నెక్కొండ, మే 1, ప్రభాతవార్త



నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామ వాస్తవ్యులు నాళం వెంకటేశ్వర్లు భాగ్యలక్ష్మి గార్ల కుమారుడు రాజులక్ష్మీల వివాహ వేడుకకు హాజరై నూతన వధువరులను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, మండల నాయకులు బొల్లెబోయిన విరస్వామి, కారింగుల సురేష్ గౌడ్, వాగ్య నాయక్, ఈదునూరి వెంకన్న, దేవానబోయిన విరభద్రం, గుండ్రపల్లి మాజీ సర్పంచ్ బొంపల్లి రాజేశ్వర్ రావు, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



నర్సంపేట, మే 1, ప్రభాతవార్త

పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సీడీపీఓ మధురిమ అన్నారు. శుక్రవారం నర్సంపేట సివిల్ హాస్పిటల్‌లో బాల భరోసా కార్యక్రమం నిర్వహించారు. పీడియాట్రిక్ బీవీడీ ప్రతాప్ లోప పోషణ, వివిధ రకాల ఆరోగ్య సమస్యలు ఉన్న 25 మంది పిల్లలకు వైద్య పరీక్షలు చేశారు. తల్లులకు సూచనలతోపాటు మందులు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్‌బీఎస్‌కే వారు పిల్లలకు హెల్త్ చెకప్ చేసి ఎంజీఎంకు రెఫర్ చేస్తున్నారని, అయినా తల్లిదండ్రులు అక్కడికి పిల్లలను తీసుకువెళ్లడం లేదని నర్సంపేట జిల్లా ఆస్పత్రిలో ఒక ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి పిల్లలకు వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ మధురిమ, ఆర్ఎంఓ డా. కళ్యాణి, పీపీ యూనిట్ నర్సింగ్ ఆఫీసర్ శోభారాణి, ఏఎన్ఎం కవిత, శోభ, ఐసీడీఎస్ సూపర్వైజర్స్, అంగన్వాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఇంచార్జి ఏడీఏగా శ్రీనివాస్

నర్సంపేట, మే 1, ప్రభాతవార్త



నర్సంపేట వ్యవసాయ శాఖ ఇంచార్జి ఏడీఏగా బొమ్మన శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకాలం ఏడీఏగా పనిచేసిన రామ్‌రెడ్డి పదవివిరమణ చేయడంతో హన్మకొండలోని ఎరువుల ప్రయోగ శాలలో సహాయ వ్యవసాయ సంచాలకులుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న శ్రీనివాస్ విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట డివిజన్‌లోని రైతులందరికి అందుబాటులో ఉండి వ్యవసాయ పరంగా సేవలందిస్తానని తెలిపారు.

### మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

దుగ్గొండి, మే 1, ప్రభాతవార్త



నాచినపల్లి గ్రామానికి చెందిన దార ఐలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని సర్పంచ్ పెండ్యాల రాజు పరామర్శించి ఎలా మృతిచెందారో తెలుసుకున్నారు. మృతుడి కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ పరామర్శలో ఉపసర్పంచ్ నగరబోయిన కట్టయ్య, నాయకులు నర్ర రమణారెడ్డి, జంగ రంగారెడ్డి, ఒరుగంటి అశోక్, నర్సయ్య, గోవిందు కల్పన రాజు, నల్ల రాజిరెడ్డి, కొండబత్తుల రవీందర్, సప్పెట లక్ష్మీనారాయణ, గోవిందు రమేష్, మామిడాల వేణు ు పాల్గొన్నారు.




# మహాదేవపూర్‌లో ఘనంగా మేడే వేడుకలు

**జెండా విష్కరించిన ఎస్ కె తాజ్ హుస్సేన్**

**4 లేబర్ కోడ్ లను రద్దుచేయాలని డిమాండ్**

మహాదేవపూర్, మే 1, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండల కేంద్రంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు కార్మికులకు వ్యతిరేక విధానాలను నిరంతరం అమలు చేస్తోందన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం వంద సంవత్సరాలుగా కార్మికులు సాధించిన అనేక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లను అమలు చేస్తుందని, ప్రపంచ కార్మిక వర్గంతో పాటు భారత కార్మిక వర్గం ఎన్నో త్యాగాలు చేసి సాధించిన 8 గంటల పని దినం, సమ్మె హక్కు, జీత భత్యాలు, సంక్షేమ పథకాలు వంటి హక్కులు ప్రమాదంలో ఉన్నాయన్నారు. కార్మిక చట్టాల స్థానంలో లేబర్ కోడ్‌లు వచ్చాయని, చికాగో కార్మికుల పోరాటం స్ఫూర్తితో మే డేను పోరాట దినంగా



జరుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా సిఐటియు మహాదేవపూర్ మండల కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ.. చికాగోలో 8 గంటల పని దినం కోసం కార్మికులు చేసిన పోరాటంలో పలువురు నాయకులు ప్రాణత్యాగం చేశారని అన్నారు. ఆ పోరాట ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా కార్మిక హక్కులు స్థాపించబడ్డాయని తెలియజేశారు. భారతదేశంలో 1948 ఫ్యాక్టరీ చట్టం ద్వారా 8 గంటల పని దినం అమలులోకి వచ్చిందన్నారు. 1991 తర్వాత కొత్త ఆర్థిక విధానాల కారణంగా కార్మిక హక్కులు తగ్గించబడ్డాయన్నారు. సంపద కొంతమంది చేతుల్లో కేంద్రీకృతమవుతుండగా, కార్మికులు పేదరికంలోకి నెట్టబడుతున్నారు అని వారు అన్నారు.

**4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి**

భారతదేశంలో కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ ప్రయోజనాల కోసం లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని ఈ కోడ్‌ల ద్వారా పని గంటలను 12 గంటల వరకు పెంచే అవకాశంఉద్యోగ భద్రత తగ్గింపుఫిక్స్‌డ్ టర్మ్ ఉద్యోగాలు పెంపుకార్మిక సంఘాల బలహీనసంక్షేమ పథకాల తగ్గింపుతెలంగాణలో పని గంటలను పెంచే చర్యలు తీసుకుంటున్నారని, తక్షణమే ఈ నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కొన్ని ప్రాంతాల్లో కార్మికులు కనీస వేతనం, 8 గంటల పని కోసం సమ్మెలు చేస్తున్నారన్నారు. వారికి మద్దతుగ సిఐటియు నిలుస్తోందని వారు తెలిపారు, ఆటో కార్మికులు, ఆశా వర్కర్లు అంగన్వాడిలు హమాలీలు బిల్డింగ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మహదేవపూర్‌లో ఘనంగా శ్రీపతి రాజాబాపు కుమార్తె వివాహం

**వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

మహదేవపూర్, మే 1, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలో శ్రీపతి రాజాబాపు కుమార్తె సురక్ష (రవళి) నవనీత్ ల వివాహ వేడుక వైభవంగా జరిగింది. ఈ వేడుకకు మంథని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నేత పుట్ట మధూకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పెళ్లి వేడుకకు చేరుకున్న పుట్ట మధూకర్ కి శ్రీపతి రాజాబాపు కుటుంబ సభ్యులు మరియు స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన నూతన వధూవరులు సురక్షనవనీత్ లను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన వధూవరుల కుటుంబ సభ్యులతో కొద్దిసేపు ముచ్చటించి, వివాహ వేడుక విశేషాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఎల్కేశ్వరం గ్రామంలో ఎర్రని దుర్గయ్య కుమార్తె ఆకాంక్ష వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదింపజేశారు. కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ మంథని నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలు కేదారి గీత, మహాదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాటారం పంచాయతీలో బోర్ మోటార్ల సమస్యకు వెంటనే పరిష్కారం

**సర్పంచ్ పంతకాని సడవలి త్వరిత చర్యలు**

కాటారం, మే 1, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం గ్రామ పంచాయతీలో 1వ వార్డు మరియు 2వ వార్డు అంగడిబజారు ప్రాంతాల్లో డ్రింకింగ్ వాటర్ సరఫరాకు సంబంధించి బోర్‌మోటార్లు చెడిపోవడంతో గ్రామస్తులు కలతరపడ్డారు. అయితే గ్రామ సర్పంచ్ పంతకాని సడవలి వెంటనే స్పందనకు గ్రామస్తులు సంతోశించారు. 1వ వార్డులో అన్వర్ పాషా ఇంటి ముందు ఉన్న బోర్‌మోటార్ చెడిపోవడంతో స్థానికులకు తాగునీరు సమస్య అయింది. గ్రామస్తులు సర్పంచ్‌కు ఫిర్యాదు చేయగానే వారి ఆదేశాల మేరకు కొత్త మోటార్‌ను వెంటనే ఇప్పించారు. 1వ వార్డు సభ్యులు కొండపర్తి జ్యోతి రవి ఫిటింగ్ పనులను వేగంగా పూర్తి చేశారు. ఇప్పుడు అక్కడ నీటి సరఫరా సజావుగా సాగుతోంది. 2వ వార్డు అంగడిబజారు ప్రాంతంలోని బోర్‌మోటార్ కూడా చెడిపోయింది. సర్పంచ్ పంతకాని సడవలి త్వరిత ఆదేశాలతో కొత్త మోటార్‌ను ఏర్పాటు చేశారు. ఈ చర్యలతో గ్రామస్తులు ఆరోగ్యకరమైన తాగునీరు పొందుతున్నారు. సర్పంచ్ స్పందనకు కృతజ్ఞులం అని అన్వర్ పాషా తెలిపారు. పంతకాని సడవలి గ్రామంలో డ్రింకింగ్ వాటర్, రోడ్లు, ఆరోగ్యం వంటి అంశాలపై శ్రద్ధ పెడుతున్నారు. ఇలాంటి త్వరిత చర్యలు గ్రామ పంచాయతీ అభివృద్ధికి ముఖ్యమైనవని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సమస్యలకు వెంటనే పరిష్కారం కల్పిస్తామని సర్పంచ్ స్పష్టం చేశారు.



## బుద్ధుని బోధనలు ప్రపంచ మానవాళికి ఆదర్శం

**టీపీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్**

కాటారం, మే 1, ప్రభాతవార్త



గౌతమ బుద్ధుడు చూపిన శాంతి, సత్యం, అహింసా మార్గాలు ప్రపంచ మానవాళికి దిక్సూచి అని తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ అన్నారు. బుద్ధ జయంతిని పురస్కరించుకుని గారేపల్లిలో బుద్ధుని చిత్రపటానికి పూలమాల వేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీక కిరణ్ మాట్లాడుతూ... సిద్ధార్థుడు రాజరికపు సుఖభోగాలను, రాజ్యాన్ని త్యజించి, లోక కల్యాణం కోసం పరివ్రాజకుడిగా మారాడని కొనియాడారు. సత్యం, ధర్మం, న్యాయం మరియు ప్రేమను తన బోధనల ద్వారా ప్రపంచానికి చాటిచెప్పడమే కాకుండా, వాటిని ఆచరించి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ బుద్ధుని బోధనల నుంచి స్ఫూర్తి పొంది, శాంతియుత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన సమితి జిల్లా అధ్యక్షుడు సంపత్ మహారాజు, యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్, నాయకులు కొండన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ప్రయాణికుల దాహం తీర్చిన చలివేంద్రం

**ప్రయాణికుల దాహాన్ని తీర్చిన సర్పంచ్ బీసుల లావణ్య రాజేష్**

**కృతజ్ఞతలు తెలిపిన ప్రయాణికులు గ్రామస్తులు**

మహాదేవపూర్, మే 1, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎండలు నిప్పుల కొలిమిలా మండుతున్నాయి. ఈ కాలంలో ప్రయాణికులకు దాహం, అలసటలతో ఇబ్బంది కలిగిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో మహాదేవపూర్ నుండి ఏటూరునాగారం వెళ్తున్న ఆర్టీసీ బస్సు ప్రయాణికుల దాహాన్ని పెద్దంపేట సర్పంచ్ బీసుల లావణ్య రాజేష్‌లు తీర్చి ఆనందాన్ని కలిగించారు. పెద్దంపేటలో ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద బస్సు నిలిపి, డ్రైవర్, కండక్టర్‌తో పాటు ప్రయాణికులకు నీరు, పానీయాలు అందించారు. ఎండ తీవ్రత తట్టుకోలేక ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు ఈ సహాయంతో ఊరట కలిగారు. దాహం తీర్చుకున్న ప్రయాణికులు గ్రామపంచాయితీ పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ లావణ్య రాజేష్ మాట్లాడుతూ...ఎండల సీజన్‌లో ప్రయాణికుల సౌకర్యం కోసం ఇలాంటి చలివేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. గ్రామస్థులు, ప్రయాణికులందరికి ఉపయోగపడాలని భావిస్తున్నాము అని తెలిపారు.

## మహాముత్తారం మండలంలో కొత్త కేంద్రాలు

మహాముత్తారం, మే 1, ప్రభాతవార్త



మహాముత్తారం మండలంలో శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. కోనంపేట, మీనాజీపేట, ములుగుపల్లి, పీపీ స్తంభంపల్లి, పోలారం, వజినేపల్లి, మహాముత్తారం సెంటర్లలో ఈ కార్యక్రమం నిర్వహించారు. డీసీఓ వాల్యా నాయక్, ఎమ్మార్వో దండు శ్రీనివాస్, పిక్ చైర్మన్ పగడాల రాజులు కలిసి కేంద్రాలను ప్రారంభించారు. పాక్స్ సీఈఓ మార్క శ్రీధర్ గౌడ్, సర్పంచులు కొండగొర్ల బాపు, గంట్ల ఉమాదేవేందర్ రెడ్డి, పురుషోత్తం, సునీత, జంగిడి కీర్తనశ్రీనివాస్, అంబాల రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

**అధికారులు, స్థానికుల సందర్శన...**

ఆర్ఐ భాస్కర్, ఏఎంసీ డైరెక్టర్ పాగే రాజయ్య, ఏఈఓలు శివకృష్ణ, ప్రవళిక, ఉపసర్పంచ్ రామినేని పూజిత, మాజీ ఎంపీటీసీ తాటి లచ్చయ్య గౌడ్, సెంటర్ ఇన్‌చార్జీలు, రైతులు, హమాలీలు కూడా ఈ కార్యక్రమంలో భాగమయ్యారు. ఈ కేంద్రాల ద్వారా రైతులు మద్దతు ధర పొంది దళారుల చేతిలో మోసపోకుండా ఉండాలని ప్రోత్సహించారు.

## ఘనంగా మేడే వేడుకలు

మొగుళ్లపల్లి, ప్రభాతవార్త, మే 01:

మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం మేడే వేడుకలను హమాలీలు, విద్యుత్ కార్మికులు, సిపిఐ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో హమీలు జెండా ఆవిష్కరించారు. సబ్ స్టేషన్లో విద్యుత్ ఉద్యోగులు జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వం ఇచ్చిన హామి మేరకు వెంటనే రెగ్యూలర్ చేయాలి. అంతవరకు కనీస వేతనం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శనిగరపు ఎర్రభద్రయ్య, చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి. రఫీ, గుడిమల్ల రమేష్, స్థాంబయ్య, విద్యుత్ ఉద్యోగులు, సిసిఐ నాయకులు పాల్గొన్నారు.



# క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు

**దుగ్గొండి, మే 1, ప్రభాతవార్త**

క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భార్గవి, స్థానిక సర్పంచ్ బూర రాధిక హేమ్‌చంద్‌గౌడ్ అన్నారు. మండలంలోని మల్లంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జనగాం కావ్యశ్రీ జిల్లా టాపర్‌గా నిలిచిన విద్యార్థినిని బోకేలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కష్టపడి ఇష్టంతో చదివితే అనుకున్న గమ్యం నెరవేరుతుందన్నారు. వరంగల్ జిల్లా మల్లంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విభాగంలో 98 పాఠశాలకు గాని విద్యార్థిని జనగాం కావ్య పదో తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా టాపర్‌గా నిలచిందన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రతిభను గుర్తిస్తూ పలువురు దాతలు, సంస్థలు బహుమతులు ప్రకటించారు. కపిల్ చిట్‌ఫండ్ సంస్థ కావ్యశ్రీకి జిల్లా టాపర్‌కు ఒక లక్ష రూపాయలు, మండల టాపర్‌కు రూ.5వేల నగదును ప్రకటించింది. నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి రూ.5వేలు అందించారు. ముఖాంభిక ఫౌండేషన్ రూ. 5వేల నగదు బహుమతి అందించారు. పాఠశాల ఉపాధ్యాయులు కావటి శ్రీనివాస్, విశ్వరాజ్ గోపాల బృందం రూ.10వేలు ప్రోత్సహకాన్ని



ప్రకటించారు. మరో ఉపాధ్యాయుడు రఘునాథం మరో విద్యార్థిని శిరీషకు డిగ్రీ పూర్తయ్యే వరకు యేటా ఐదు వేల రూ.చొప్పున అందిస్తానన్నారు. పాఠశాల రెండో టాపర్ వెండి మేఘనకు కూడా రూ.5వేల నగదును అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు చుక్క రమేష్, గుడ్డెల్గుల సర్పంచ్ రాజు, మల్లంపల్లి ఉపసర్పంచ్ దూడయ్య, రిటైర్డ్ ఏఎస్ఐ ముత్యాల కుమారస్వామి, తుడుక కొమురెల్లి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న ధాన్యాన్ని పరిశీలించిన పెద్ది



**నర్సంపేట, మే 1, ప్రభాతవార్త**

పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న ధాన్యాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే మక్కజొన్న రైతులను ఇబ్బంది పెడుతుందనివ్యవసాయ శాఖ, మార్క్ఫెడ్, ఎస్‌డబ్ల్యూసీ, సివిల్ సప్లై శాఖ, రెవెన్యూ, మార్కెట్, పోలీస్ శాఖలను సమన్వయం చేయడంలో ఎమ్మెల్యే విఫలం అయ్యారని, మక్కల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద ఎలాంటి ప్రణాళిక లేదన్నారు. మార్కెట్ యార్డులో ఉన్న మొక్కజొన్న పంటను కొనుగోలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. మక్కా జొన్న రైతుల కష్టాలు కనిపిస్తలేవ. 2 రోజులలో నియోజక వర్గ వ్యాప్తంగా పంటను మొత్తం ప్రభుత్వం కొంటది అని చెప్పిన ఎమ్మెల్యే అడ్రస్ లేడన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెంటనే నర్సంపేటకి వచ్చి నర్సంపేట మార్కెట్‌ను సందర్శించి పంట కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ కో ఆర్డినేటర్, పట్టణ పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, మహిళా నాయకులు, యూత్ నాయకులు, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# సేంద్రీయ వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు



**దుగ్గొండి, మే 1, ప్రభాతవార్త**

రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రీయ వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డా.శేషు అన్నారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో శుక్రవారం రైతుముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు యూరియాను మోతాదుకు మంచి వాడకూడదన్నారు. రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి ప్రకృతిలో లభించే ఆకు కశాయాలతో పంటలపై పిచికారి చేయాలన్నారు. రైతులు భూమిలో పచ్చిరొట్టె వేసుకోవాలన్నారు. అనంతరం రైతులకు పంటలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పొగాకు శోభారాణి వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయధికారి శ్యామ్, ఏఈవో భారతి, సాగర్, శివాణి, శ్రావణి రైతులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా మేడే వేడుకలు



**రఘునాథపల్లి, మే 1 ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులకు వ్యతిరేకంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను మే డే సందర్భంగా భే షరతుగా ఎత్తివేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు, పార్టీ మండల కార్య దర్శి కావటి యాదగిరి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మే డే సందర్భంగా రఘునాథపల్లి మండలకేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మండల కార్యదర్శి కావటి యాదగిరి ముఖ్య అతిథిగా హాజరై పార్టీజెండాను ఆవిష్కరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి కందుకూరి మల్లేశం, పార్టీ నాయకులు పసుల దానియల్, ముప్పిడి ఎల్లయ్య, దామెర అబ్బయ్య, మడికంటి సోమయ్య, బిర్రు నాగేష్, సురుగు రమేష్‌గౌడ్, గుండె సుధాకర్, గుండ్ల మురళి, పండుగ మల్లేశం, తూడి రేణుబాబు, తూడి బుచ్చయ్య, జనిగల అంజయ్య, శ్రీకాంత్, సాధం అశోక్, విజయ్, ప్రవీణ్, ఆటోయూనియన్ నాయకుడు రాజు, విజయ్, కావటి కీర్తిక తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మే డే సంబరాలు




**బచ్చన్నపేట, మే 1 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలంలో ఘనంగా కార్మికులు సిపిఎం పార్టీ సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మే డే సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎంపార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, సిఐటియు మండలకార్యదర్శి అన్నెబోయిన రాజు మాట్లాడుతూ 1886 సంవత్సరంలో అమెరికాలోని చికాక నగరంలో కార్మికులు 18గంటల పని దినాలకు వ్యతిరేకంగా ఎనిమిదిగంటల పనిదినాల కొరకు వీరోచితమైనటువంటి పోరాటంలో అసువులు బాసిన వీరులను స్మరించుకునే దినమే మేడే అన్నారు. దేశంలో రైతాంగాన్ని హక్కులను హరించే విధంగా రైతు నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతుల హక్కులను కాలరేస్తున్నారని రానున్న రోజుల్లో మే డే స్ఫూర్తితో కార్మికులు కర్షకులు తమ హక్కులను కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎంపార్టీ మండలనాయకులు మిన్నలాపురం ఎల్లయ్య, పర్వతం నరసింహులు, రావుల రవీందర్‌రెడ్డి, బైరగొని బలరాములు, తాడెం రాములు, రామగల అశోక్, గోల్కొండ ఈదమ్మ, బోదాసు సుధాకర్, రామగళ్ళ లాజర్, గుండ రవి, కంత్రి ఐలయ్య, గజ్వేల్ రమేష్, ఉప్పల గాలయ్య, గంగరబోయిన బుచ్చమ్మ, హరిస్వర్ణ, సుంచు కవిత, మాధవి, లక్ష్మీ, కనకయ్య, పికిలి భాగ్య, కొడుకుల సిద్దయ్య, కడప లక్ష్మీ, సరోజన సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మే డే వేడుకలు

**నర్మెట, మే 1 ప్రభాతవార్త :**



నర్మెట మండలకేంద్రంతోపాటు ఆయా గ్రామాలలో మేడేను పురస్కరించుకొని శుక్రవారం సిపిఎం, సిపిఐ వాటి అనుబంధ సంఘాలనాయకులు జండాలని ఎగరవేసి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా కచ్చేరువద్ద చౌరస్తాలో సిపిఐ, సిపిఎం బాధ్యుల ఆధ్వర్యంలో జెండాలు ఎగరవేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నర్మెట సర్పంచ్ గోపగోని శ్రీధర్ గౌడ్, ఉప సర్పంచ్ కోలేపాక స్వామి, బండి నాగరాజు పులి రామచంద్రం కొలెపాక మల్లేశం గోల్కొండ రవి సిపి ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు పాతూరి సుగుణమ్మ, మండల కార్యదర్శి పాతూరి ప్రశాంత్‌రెడ్డి, సహాయ కార్యదర్శి సీతారాంనాయక్, మారపాక సంజీవులు, ఏర్పుల అబ్రహం, దేవరకొండ పద్మ, పులి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికశక్తికి శ్రమకు తగిన వేతనం అందించాలి



**కొడకండ్ల, మే 1 ప్రభాతవార్త :**

కార్మికులకు శ్రమకు తగ్గట్టుగా వేతనం అందించడమే కార్మికులకు మనం ఇచ్చే గౌరవమని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్‌గౌడ్ అన్నారు. కొడకండ్ల మండలకేంద్రంలో కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కార్మికసంఘాల ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ సమాజంలో కార్మికులు లేకుండా ఏ పని జరగదన్నారు. వివిధరంగాల్లో సేవలు అందిస్తున్న కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న భీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, బీమాతోనే ధీమాఅని అందువల్ల ప్రతీ కుటుంబానికి భీమా ఉండాలన్నారు. పవర్లూమ్, హమాలీ, ఏఐటీయూసీ, తదితర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడేను ఘనంగా నిర్వహించారు.

# దళితరత్న అవార్డు అందుకున్న కత్తుల సుధాకర్

**దేవరుప్పుల, మే 1 ప్రభాతవార్త :**



దేవరుప్పుల మండలంలోని కడవెండికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు కత్తుల సుధాకర్ ప్రతిష్టాత్మక దళితరత్న అవార్డును మహనీయుల ఉత్సవాల కమిటీ వైస్ చైర్మన్ రోజా రమణి చేతులమీదుగా శుక్రవారం రవీంద్రభారతిలో అందుకున్నారు. దళితుల అభ్యున్నతికి, సామాజిక చైతన్యానికి కృషిచేసిన వ్యక్తులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి అవార్డులకు ఎంపిక చేయగా సుధాకర్‌కు అవార్డు దక్కింది.

# ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

**మునుగోడు, మే1, ప్రభాతవార్త:**

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడ్తే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి. ఎమ్మెల్సీ. నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. శుక్రవారం మునుగోడు మండల కేంద్రంలో పలు ప్రాంతాల్లో నిర్వహించిన మేడే వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా సీపీఐ కార్యాలయం వద్ద పార్టీ పతాకాన్ని. ఎగురవేయగా, ఏఐటీయూసీ. మిల్లు అమాలి కార్మికులు భవన నిర్మాణ కార్మికులు బజారు హమాలీ కార్మికులు మార్కెట్ హామాలి కార్మికులు చిరు వ్యాపారుల సెంట్రింగ్ వర్కర్స్యూనియన్, ఆధ్వర్యంలో ఏఐటియుసి పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన పలు కార్యక్రమాల్లో మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.

# ప్రజల మనసు దోచిన కలెక్టర్ సాబ్

- ములుగు జిల్లా అభివృద్ధికి దివాకర టి.ఎస్.మార్గదర్శి
- ప్రజల సమస్యలతో మమేకమైన కలెక్టర్‌గా దివాకర్ టి.ఎస్. కి పేరు.
- మొక్కజొన్న విత్తనోత్పత్తి రైతును గెలిపించిన కలెక్టర్
- అడవి బిడ్డల అఆ ల ఓనమాలికి కంటైనర్ పాఠశాల నిర్మాణంలో విశేష కృషి.









**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, ములుగు జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహించి ఖమ్మం జిల్లా కలెక్టర్గా బదిలీపై వెళ్లిన దివాకర టిఎస్ కి "ఆత్మీయ వీడుకోలు సభ"ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అత్యంత ఘనంగా జరిగింది. ములుగు జిల్లాలో కలెక్టర్‌గా విధులు నిర్వహించిన దివాకర్ టి.ఎస్ తన పరిపాలనతో ప్రజల మన్ననలు పొందిన అధికారిగా జిల్లాలో సఫలీకృతు డయ్యాడు. జిల్లా కలెక్టర్ గానే కాకుండా ప్రజల సమస్యలను తనవిగా భావించి పరిష్కరించే నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు. రైతులు, విద్యార్థులు, ఆదివాసీలు ప్రతి వర్గానికీ ఆయన సేవలు అందించ డంతో ములుగు జిల్లాలో అభివృద్ధికి కొత్త దిశను చూపించారు.**

### మొక్కజొన్న విత్తనోత్పత్తి రైతును గెలిపించిన కలెక్టర్.

రైతుల సంక్షేమం కోసం దివాకర్ టి.ఎస్ తీసుకున్న చర్యలు విశేషంగా నిలిచాయి. బహుళ జాతి విత్తనోత్పత్తి కంపెనీల మోసాలను వెలికితీసి, మొక్కజొన్న సాగులో నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా కృషి చేశారు. ఈ ప్రక్రియలో రైతు సంక్షేమ, వ్యవసాయ శాఖ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, మంత్రి సీతక్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అవినాష్ రెడ్డి వారి మార్గదర్శకాలను సమన్వయ పరుచుకుంటూ నష్టపరిహారం అందించడంలో ముందుండి రైతు పక్షపాతిగా నిలిచారు. ఈ చర్య ఆయనకు రాష్ట్రవ్యాప్తంగా మంచి గుర్తింపును తీసుకొచ్చింది.

### అడవి బిడ్డల అఆ ల ఓనమాలికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ విశేష కృషి.

అడవుల్లో నివసించే గిరిజన పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మారుమూల గొత్తికోయ గూడాల్లో కంటైనర్ పాఠశాలలు ఏర్పాటు చేయడం ఆయన దూరదృష్టికి నిదర్శనం. విద్యకు దూరంగా ఉన్న పిల్లలను పాఠశాలల వైపు మళ్లించి, వారి జీవితాల్లో వెలుగు నింపారు. అంతేకాకుండా స్వయంగా పాఠశాలలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించి, విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా కార్యాచరణ అమలు చేశారు. జిల్లా విద్యాశాఖతో సమన్వయం చేస్తూ ములుగు జిల్లాను పదవ తరగతి విద్యా ఫలితాల్లో రాష్ట్రంలో ముందంజలో నిలిపారు. ఆయన కృషిని మంత్రి సీతక్క సైతం విశేషంగా పొగిడారు. మేడారం శాశ్వత అభివృద్ధి ప్రణాళికలలో చిరస్థాయిగా దివాకర టి.ఎస్ సేవలు.

### మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర అభివృద్ధి విషయంలో కూడా ఆయన చేసిన కృషి చిరస్మరణీయం.

గద్దెల విస్తీర్ణ పెంపు, శాశ్వత సదుపాయాల ఏర్పాటు, ఆదివాసీ సంప్రదాయాలకు ప్రాధాన్యం ఇవ్వడం వంటి అంశాలలో సమగ్ర ప్రణాళికలు అమలు చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలను సమర్థంగా అమలు చేస్తూ తక్కువ సమయంలోనే భారీ మార్పులకు శ్రీకారం చుట్టి జాతరను విజయవంతంగా నిర్వ హించడంలో కీలక పాత్ర పోషించారు. మేడారం గద్దెల పునర్నిర్మాణ పనులలో నిద్రలేని రాత్రులు గడిపి సుమారు వందరోజుల లోపే రాత్రి నిర్మాణాలు నిలబెట్టిన ఘనత ఆయన సొంతం. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగిలేటి, మంత్రి సీతక్క, మంత్రి కొండా సురేఖ సైతం దివాకర టిఎస్ ను అభినందనలతో ముంచెత్తారు.

### గోదావరి వరదల సమయంలో విశేష కృషి..

ఇదే కాకుండా గోదావరి వరదల సమయంలో దివాకర్ టి.ఎస్ చూపిన నాయకత్వం మరింత ప్రశంస నీయంగా నిలిచింది. వరదలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలను రక్షించేందుకు వివిధ శాఖల అధికారులను సమన్వయపరుస్తూ రాత్రింబవళ్లు కృషి చేశారు. ప్రమాద ప్రాంతాలపై నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ముందస్తు చర్యలు చేపట్టి ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడడంలో ముఖ్య పాత్ర పోషించారు. బాధితులకు తక్షణ సహాయం అందేలా చర్యలు తీసుకుని, పునరావాస కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించారు.

### ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేసి ప్రజల మన్నన పొందిన కలెక్టర్..

ప్రజల సమస్యల పరిష్కారంలో వేగం, పారదర్శకత, బాధ్యతాయుతమైన పరిపాల నఇవి దివాకర్ టి.ఎస్ ప్రత్యేకతలు. ప్రతి అంశంలో ప్రజల ప్రయోజనాన్ని ముందు ఉంచి పనిచేయడం వల్ల ఆయనకు ప్రజల మధ్య విశేష ఆదరణ లభించింది.మొత్తంగా ములుగు జిల్లా చరిత్రలో దివాకర్ టి.ఎస్ పేరు సువర్ణ అక్షరాలతో నిలిచిపోతుంది. ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన ఆయన సేవలు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తాయి. అదే సేవా స్ఫూర్తితో ప్రస్తుత కలెక్టర్ కూడా ప్రజలతో మమేకమవుతే ములుగు జిల్లా అన్ని రంగాలలో అగ్రపదాన నిలుస్తుందని ప్రజలు ఆశిస్తున్నారు

## కలెక్టరేట్లో ఘనంగా మేడే వేడుకలు

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,మే 1:**



అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి.హెచ్. మహేందర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మహేందర్ మాట్లాడుతూ, ఉద్యోగులు- కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను వినియోగించు కోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందన్నారు.ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మే డేను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మే 2 నుంచి 10 వరకు కార్మిక శాఖ ఆధ్వర్యంలో కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడతామని చెప్పారు. బాల కార్మికులపై ఫిర్యాదులకు తక్షణ స్పందన, నైపుణ్యాల అభివృద్ధికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనపై వీడియో కాన్ఫరెన్స్

**.ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,మే 1:**



ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లోని డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ కృష్ణా రావు ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సమావేశంలో రైతు వారం, నీట్ పరీక్ష, జనగణన, రెడ్ క్రాస్ సభ్యత్వం తదితర అంశాలపై శాఖల కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్, సంపత్ రావుతో పాటు సంబంధిత అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

## నేడే ములుగులో ప్రగతి ప్రణాళిక సభ

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,**



రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, ములుగు నియోజకవర్గ స్థాయి సభను ఈ ఉదయం 10:30 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి.హెచ్. మహేందర్ తెలిపారు.ఈ కార్యక్రమం ఏర్పాట్లపై శుక్రవారం అదనపు కలెక్టర్ మహేందర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావుతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు పురోగతిపై సమీక్షతో పాటు ప్రజల అభిప్రాయాలు, సూచనలు స్వీకరించేందుకు ఈ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సంక్షేమ పథకాలు, రైతు సంక్షేమం, గ్రామీణాభి. వృద్ధి, వ్యవసాయ ప్రగతి తదితర అంశాలపై చర్చ జరగ నుందని పేర్కొన్నారు. ప్రజల్లో అవగాహన పెంపు, స్థానిక సమస్యలకు పరిష్కార మార్గాల గుర్తింపు ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, మహిళా సంఘాలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. జిల్లా అధికారులు తదితరులు హాజరయ్యారు.

# మేడే సందర్భంగా భారీ ర్యాలీలు, ఎర్రబాట పట్టిన రహదారులు

**కనీస వేతనం కాగితాలకే పరిమితం.**
**హక్కులను హరిస్తే గుణపాఠం తప్పదు.**
**సిపిఎం రాష్ట్ర నాయకులు సూడి కృష్ణా రెడ్డి**

**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలో మే డే సందర్భంగా పసర, గోవిందరావుపేట, చల్వాయి, మండలంలో ఉన్న వివిధ గ్రామాలలో 163 జాతీయ రహదారి పై భారీగా ర్యాలీలు ఎర్రబాట పట్టిన రహదారుల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సిపిఎం నాయకుడు సూడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ప్రపంచ చరిత్రలో మే 1వ తేదీకి ఒక ప్రత్యేక స్థానం ఉందని,అది కార్మికుల రక్తంతో తడిసిన రోజు. శ్రమదోపిడీకి వ్యతిరేకంగా గొంతెత్తిన రోజు. అందుకే మే డే నాడు ఎగిరే ఎర్రజెండ మరింత ఎరుపెక్కుతుంది. అది కార్మికుల త్యాగానికి, పోరాటానికి, ఐక్యతకు ప్రతీక అన్నారు. కనీస వేతనం కాగితాలకే పరిమితమైందని, హక్కులను హరిస్తే తగ్గిన గుణపాఠం తప్పదని అన్నారు.1886 మే 1వ తేదీన అమెరికాలోని చికాగో నగరంలో లక్షలాది మంది కార్మికులు 8 గంటల పనిదినం కోసం రోడ్లపైకి వచ్చారు. ఖి8 గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల వినోదంఖి అనే నినాదంతో సాగిన ఆ పోరాటంలో పోలీసుల కాల్పులకు కార్మికులు అమరులయ్యారు. వారి రక్తంతో తడిసిన ఎర్రజెండే నేడు ప్రపంచ కార్మికులకు బాట చూపుతోందని, ఎర్రజెండాలోని ఎరుపు రంగు శ్రమజీవుల చెమటకు, త్యాగానికి, విప్లవానికి గుర్తు. కార్మికుడు పారే ప్రతి చెమట చుక్క వెనుక దేశ అభివృద్ధి దాగి ఉంది. రైతు




నాగలి పట్టకపోతే పంట పండదు. కార్మికుడు సుత్తి పట్టకపోతే పరిశ్రమ నడవదు. అందుకే ఖిప్రపంచ కార్మికులారా ఏకంకండిఖి అని కార్ల్ మార్క్స్ ఇచ్చిన పిలుపు నేటికీ సజీవంగా ఉందని అన్నారు. సిఐటియు కార్యదర్శి జిట్టబోయిన రమేష్ మాట్లాడుతూ, సాంకేతికత పెరిగినా కార్మికుల కష్టాలు తీరలేదు. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, పని ప్రదేశాల్లో రక్షణ నేటికీ ప్రశ్నార్థకమే. గిగ్ వర్కర్లు, కాంట్రాక్టు కార్మికుల పరిస్థితి మరింత దయనీయం. ఈ నేపథ్యంలో మే డే స్ఫూర్తి మరింత అవసరమని అన్నారు. సిపిఎం మండల ప్రధాన కార్యదర్శిసోమ మల్లారెడ్డి మాట్లాడుతూ, మే డే అంటే సెలవు దినం కాదు.. అది స్ఫూర్తి దినం. హక్కుల కోసం పోరాడిన అమరవీరులను స్మరించుకునే రోజు. కులం, మతం, ప్రాంతం అనే తేడా లేకుండా శ్రామికులంతా ఒక్కటే అని చాటే రోజు. ఖిశ్రమేవ జయతేఖి అనే నినాదాన్ని గుండెల్లో నింపు కోవాల్సిన రోజు. దేశానికి వెన్నెముక కార్మికుడు. అతని శ్రమను గౌరవించడం, హక్కులను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత. ఎర్రజెండా రెపరెపలాడుతున్నంత కాలం కార్మికుల ఆశలు సజీవంగానే ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం సిఐటియు అంగనవాడీ పంచాయతి భవన కార్మికులు పెద్ద ఎత్తున హాజరై కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి..మే డే వర్ధిల్లాలి అని నినాదాలు చేసారు. ఈ కార్య క్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొదిళ్ల చిట్టిబాబు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు దుస్స సతీష్,ఐలయ్య , మండల ప్రధాన కార్యదర్శి జిట్టబోయిన రమేష్,మండల కమిటీ నాయకులు అంబాల మురళి,కోటే కృష్ణారావు గుండు రామస్వామి కన్నోజు సదానందం, చలసాని వెంకటేశ్వరరావు ,తీగల ఆగిరెడ్డి, గొంది రాజేష్, కడారి నాగరాజు, ఖ్యాతం సూర్యనారాయణ, సప్పిడి ఆదిరెడ్డి , కళ్లెం నారాయణ ,మేటేం సాంబయ్య, అనిల్, పద్మారాణి,ఆది లక్ష్మి, సప్పిడి నరసమ్మ, విజయ కుమారి , రాజు, సీతయ్య ,లెనిన్, కోటిలింగం, పురుషోత్తం రెడ్డి చంద్రారెడ్డి,సువర్ణ, రాజేశ్వరి, కవిత , వరలక్ష్మి ,స్రవంతి, కమల,ఎస్ రాజేశ్వరి ,బ్రహ్మాచారి, వల్లపు రాజు, జీవన్, గొర్ల శీను, బుర్ర శీను, పంజాల శ్రీనివాస్ ఐలయ్య, కోటేశ్వరరావు నాగేష్, రమేష్, సత్యనారాయణ, సీతా రాముడు, బ్రహ్మం,గౌస్, సాంబయ్య, మహేందర్, కృష్ణ, అంజి, రాము , వెంకన్న ,సర్వర్, తదితరులు పాల్గొన్నారు.

# కమలాపురంలో ఘనంగా మేడే వేడుకలు.

**ముఖ్య అతిథిగా పాల్గొన్న పంచాయతీరాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య**



**మంగపేట మే౹, ప్రభాతవార్త.** మంగపేట మండలం లోని కమలాపురం గ్రామంలో ఐ,ఎన్,టీ,యు,సీ కార్యాలయంలో శుక్రవారం ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య పాల్గొన్నారు. ఐ,ఎన్,టీ,యు,సీ జిల్లా ప్రధాన కార్యదర్శి పడమటింటి శ్రీనివాస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ గుమ్మడి సోమయ్య మాట్లాడుతూ చికాగోలో కార్మిక అమరవీరుల త్యాగఫలమే నేటి ఎనిమిది గంటల పని దినం. వారి స్ఫూర్తితో కార్మిక హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో కార్మిక సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాము. మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క నాయకత్వంలో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రాష్ట్రంలో 28 లక్షల మంది కూలీలకు ఉపాధి కల్పిస్తున్నాం. కూలీ రేటు రూపాయలు 257 నుండి రూపాయలు 300 కి పెంచి, సకాలంలో వేతనాలు చెల్లిస్తున్నారని . గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, భవన నిర్మాణాల్లో పనిచేస్తున్న కార్మికులకు భద్రతా ప్రమాణాలు, తాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడం మా బాధ్యత. కార్మికుడి చెమటకు విలువ ఇవ్వడం ప్రజా ప్రభుత్వ ధ్యేయం. కార్మిక సోదరులారా, మీ ఐక్యతే మీ బలం. మీ సమస్యల పరిష్కారానికి పంచాయతీ రాజ్ శాఖ ఎప్పుడూ ముందుంటుంది.“ అనంతరం సీనియర్ కార్మిక నాయకులను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య గారు శాలువాలతో సన్మానించారు. కార్మికులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్ది నరసింహారావు, ఐఎన్టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పడమటింటి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మల రాంబాబు, గ్రామ కమిటీ అధ్యక్షులు బెవర సత్యనారాయణ, మండల మహిళ ప్రధాన కార్యదర్శి చింత చంద్రావతి, సీనియర్ నాయకులు బండారి వెంకటేశ్వర్లు, తాలూక సంపత్, జరుపుల నవీన్, సదానందం, చలపతిరావు, చంద్రం, బిల్ట్ కార్మికులు, పంచాయతీ కార్మికులు, ఎమ్ జీ ఎన్ ర్ ఈ జీ ఎస్ కూలీలు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మండలంలో హోరెత్తిన జైశ్రీరామ్ నినాదాలు

**హనుమాన్ భక్తుల బైక్ ర్యాలీ.**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలో 163వ జాతీయ రహదారి పసర, గోవిందరావుపేట,చల్వాయి 163 వ జాతీయ రహదారిపై జైశ్రీరామ్, జై జై శ్రీరామ్ అంటూ నినాదాలు హనుమాన్ భక్తులు శుక్రవారం ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ భక్తులు మాట్లాడుతూ, భారతీయ సంస్కృతిలో హనుమంతుడు శక్తికి, భక్తికి, ధైర్యానికి ప్రతీక. అలాంటి ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహించే హనుమాన్ శోభాయాత్రలు నేడు ఖిజైత్రయాత్రలుఖిగా మారాయి. ఇది కేవలం ఒక మతపరమైన ఊరేగింపు కాదు.. యువతలో చైతన్యం నింపే ఉద్యమం. హనుమాన్ జైత్రయాత్ర అనగానే కాషాయ జెండాలు, ఖిజై శ్రీరామ్ఖి నినాదాలు, డీజే పాటల హోరు గుర్తుకు వస్తుంది. వయోభేదం లేకుండా చిన్నాపెద్దా అంతా కలిసి వీధుల్లో నడిచే దృశ్యం భక్తి పారవశ్యాన్ని కలిగిస్తుంది. ప్రతి ఇంటి ముందు మహిళలు హారతులు ఇవ్వడం, యువకులు గదతో విన్యాసాలు చేయడం చూపరులను ఆకట్టుకుంటుందని, ఈ జైత్రయాత్రలు కేవలం హిందూ సమాజానికే పరిమితం కాదు. గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా నీటి ప్యాకెట్లు, మజ్జిగ పంపిణీ చేస్తుంటారు. హనుమంతుడు చూపిన సేవా భావం, సోదర భావం ఈ యాత్రల్లో ప్రతిబింబిస్తుంది. కులమతాలకు అతీతంగా ప్రజలను ఒక్కతాటిపైకి తెచ్చే శక్తి హనుమాన్ జైత్రయాత్రకు ఉంది.నేటి యువతకు హనుమంతుడు ఒక రోల్ మోడల్. బలం, బుద్ధి, వినయం, సేవా గుణం కలగలిసిన ఆంజనేయుడి వ్యక్తిత్వం యువతకు స్ఫూర్తిదాయకం. జైత్రయాత్రలో పాల్గొనే యువకులు ఖిదేశం కోసం, ధర్మం కోసంఖి అనే నినాదంతో ముందుకు సాగడం గమనార్హం. హనుమాన్ జైత్రయాత్ర కేవలం ఊరేగింపు కాదు.. అదొక సామాజిక చైతన్య వేదిక. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, స్త్రీలను గౌరవించాలని, దేశ రక్షణ కోసం పాటుపడాలని ఈ యాత్రలు సందేశమిస్తున్నాయి. హనుమాన్ జైత్రయాత్ర అంటే గెలుపు బాటలో సాగే ప్రయాణం. అధర్మంపై ధర్మం, చెడుపై మంచి సాధించే విజయానికి అది సంకేతం. ప్రతి ఒక్కరిలో ఉన్న ఖిహనుమాన్ఖిను జాగృతం చేసే పండుగ ఇది అని తెలిపారు.

## ఏటూరునాగారం వార్త

# గ్రామ పంచాయతీకి ఫ్రీజర్ బాక్స్ అందజేత

**ప్రభాత వార్త ఏటూరునాగారం, మే 1:**



ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు, ప్రదీప్ రావు ఆధ్వర్యంలో దివంగత కాకులమర్రి రాఘవరావు జ్ఞాపకార్థం ,తమ సొంత నిధులతో ఫ్రీజర్ బాక్స్ ను ఏటూర్ నాగారం గ్రామ పంచాయతీకి శుక్రవారం అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏటూరునాగారం పరిసర ప్రాంతాల్లో ఎవరైనా మరణించినప్పుడు, మృతదేహాన్ని భద్రపరచుకోవడానికి ఫ్రీజర్ బాక్స్ కోసం మంగపేట వంటి సుదూర ప్రాంతాల నుండి తెచ్చుకోవాల్సి వచ్చేదని వేరే ప్రాంతాల నుండి తెచ్చుకోవడంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను, దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ నిధులపై ఆధారపడకుండా, తమ సొంత నిధులను వెచ్చించి ఈ ఫ్రీజర్ బాక్స్ ను కొనుగోలు చేసి గ్రామపంచాయతీకి అందజేశా మనీ ,దీనివల్ల నిరుపేదలకు మారుమూల గ్రామ ప్రజలకు ఆర్థిక భారం తగ్గడమే కాకుండా, సమయం కూడా ఆదా అవుతుందన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి ఈ చిన్న సహాయం చేయడం తమ కుటుంబానికి ఎంతో తృప్తినిచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వి జనార్ధన్, ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, వార్డ్ సభ్యులు కొండాయి చిన్ని, గంప కిరణ్, ఏంపెల్లి రాజు, బిల్ కలెక్టర్ సర్వ వెంకయ్య , వార్డు సభ్యులు నాగవత్ కిరణ్, కాకులమర్రి అరుణ, రెడ్డి ప్రమీల, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా మేడే సంబరాలు

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::**



సిఐటియు, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వెంకటాపూర్ మండల కేంద్రంతో పాటు ఎల్లారెడ్డి పల్లె, నల్లగుంట, లక్ష్మీదేవి పేట, నర్సింగాపూర్, పట్వారిపల్లి, బూరుగుపేట, చక్రవర్తి పల్లె, నారాయణపూర్ ,కేశవాపూర్, పాలంపేట, రామంజపూర్, నర్సాపూర్,తిమ్మాపూర్, నారాయణగిరి పల్లి, తదితర గ్రామాలలో హమాలీ కార్మికులు గ్రామపంచాయతీ కార్మికులు సిపిఎం పార్టీ కార్యకర్తలు భవన నిర్మాణ కార్మికులు ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున మేడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీం పార్టీ మండల కార్యదర్శి అల్వాల ఐలయ్య మాట్లాడుతూ కార్మికుల హక్కుల దినోత్సవం మే డే మండల వ్యాప్తంగా కార్మికులు ఉత్సాహంగా జరుపుకున్నారని అన్నారు. కార్మికులు 141 ఏళ్ల క్రితం పోరాడి అనేక హక్కులు సాధించుకున్నారని ఈ హక్కులు కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని వాటిని వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగ కార్మికులు హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోటయ్య ,రఘు, బాలరాజు, ఒదెలు, మధుకర్ ,స్వామి, సమ్మయ్య, మొగిలి, అనిల్, నరసయ్య, రాములు, శంకర్, శివన్న, బిక్షపతి, నర్సింగ్ ,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఆర్వోబీ పనులపై కలెక్టర్ సమీక్ష

**మే 01, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

హనుమకొండ లోని కుడా కార్యాలయంలో జాతీయ రహదారులు, రైల్వే, రోడ్లు భవనాల శాఖ, కుడా అధికారులతో జిల్లాలో జాతీయ రహదారులు, ఆర్ఓబీల నిర్మాణ అభివృద్ధి పనులపై హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి శుక్రవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరుణాపురం వద్ద ఉన్న ఆర్వోబీ పాటు బావుపేట, కోమటిపల్లి ఆర్వోబీల సంబంధించిన పెండింగ్ అనుమతులపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షి ంచారు. కరుణపురం వద్ద ఉన్న ఆర్వోబీ అలైన్ మెంట్ కు సంబంధించిన ప్రాజెక్ట్ రిపోర్టు ను అందజేయాలని కలెక్టర్ అన్నారు. కరుణపురం, బావుపేట, కోమటిపల్లి ఆర్వోబీ సంబంధించి చేపట్టనున్న పనులపై చర్చించారు. ఈ సమావేశంలో



జాతీయ రహదారుల శాఖ అధికారి లింగయ్య, సికింద్రాబాద్ డివిజన్ రైల్వే డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ కౌశల్ పాండే, అధికారి దేవరాజ్, ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు, కుడా సీపీవో అజిత్ రెడ్డి, భూసేకరణ విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు

## మే డే సందర్భంగా కార్మికులకు ఘన సన్మానం

**కాజిపేట్ మండల్ మే1(ప్రభాతవార్త)**

62వ డివిజన్ పరిధిలో ఎం.వి, సమతా,రాజు ఆధ్వర్యంలో డివిజన్ కు సంబంధించిన కార్మికులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎం.వి,సమతా రాజు,మాట్లాడుతూ కార్మికులు లేనిదే నాగరికత, సమాజ అభివృద్ధి సాధ్యం కాదు.వారి చెమట చుక్కే దేశాభివృద్ధికి మూలం. దేశం ప్రతి వర్గంలో ముందు ఉండాలంటే కార్మికుల కృషి ఎంతో విశిష్టమైనదని వారి కష్టానికి తగిన ప్రతిఫలం మన కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని మొన్నటికి మొన్న ఆర్టీసీ కార్మికులు చేసిన సమ్మెను దృష్టిలో పెట్టుకొనిముఖ్యమంత్రి.రేవంత్ రెడ్డి, 11!! పి.ఆర్.సి కి పెంచిన విషయం ఈ సందర్భంగా గుర్తుంచుకోవాలని ప్రతి ప్రభుత్వ ప్రైవేటు కార్మిక విభాగాలకు



తగిన ఫలితం ఏ ప్రభుత్వం సమ కురుస్తుందని మాట్లాడారు.ఈ సందర్భంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవం(మే డే)శుభాకాంక్షలు ప్రతి కార్మిక సంఘానికి శుభాకాంక్షలు తెలియజేశారు

## కమలాపూర్‌లో మద్యం దుకాణాల అక్రమ దందా



**కమలాపూర్: ప్రభాతవార్త**

.కమలాపూర్ మండలంలో మద్యం దుకాణాల నిర్వహణ, ఎక్సైజ్ శాఖ పనితీరుపై భారతీయ జనతా పార్టీ సర్పంచులు, నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్కాజిగిరి ఎంపీ, మాజీ మంత్రి ఈటల రాజేందర్ నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ నేతలు ఎక్సైజ్ అధికారులపై సంచలన ఆరోపణలు గుప్పించారు.కమలాపూర్ గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ మాట్లాడుతూ, "ఎక్సైజ్ శాఖ అధికారులు తమ బాధ్యతలను గాలికొదిలేసి మామూళ్ల మత్తులో జోగుతున్నారు. మద్యం దుకాణాలను నియంత్రించాల్సిన వారే, విచ్చలవిడి విక్రయాలను ప్రోత్సహిస్తున్నారు. ఇది చూస్తుంటే ఖీకంచె చేను మేసినట్టుఖీ ఉంది" అని ధ్వజమెత్తారు. గ్రామపంచాయతీ తీర్మానం చేసి బెల్ట్ షాపులను నిషేధించినా అధికారులు పట్టించుకోవడం లేదని, పైగా కొన్ని గ్రామాల్లో మాత్రమే దాడులు చేసి వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు."మద్యం ఏరులై పారుతోంది. యువత చెడుదారులు పడుతోంది. అసాంఘిక కార్యకలాపాలు, రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఇవన్నీ ఎక్సైజ్ శాఖ నిరక్ష ్యం వల్లే" అని సతీష్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ఎంఆర్పీ ధరలకే మద్యం అమ్మితే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, కానీ అధిక ధరలకు అమ్మి ప్రజలను దోచుకుంటే సహించబోమని హెచ్చరించారు. కమలాపూర్ మండలాన్ని బెల్ట్ షాపుల రహిత మండలంగా మార్చాలని, ఇందుకు అధికారులు సహకరించాలని కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శనిగరం గ్రామ సర్పంచ్ రాజు, ఉప సర్పంచ్ ఐలుకొమూరు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, నాయకులు కనుకుంట్ల అరవింద్, తుమ్మ శోభన్ బాబు, కొండం శ్రీనివాస్, కరుణాకర్ గౌడ్, ప్రసాద్, రాజేందర్, రఘుపతి, ఒదెలు, రఘు, శివ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇక్కడ తోపుడు బండ్లోళ్ళదే రాజ్యం

**( పరకాల ప్రభాత వార్త )**

పరకాలలో తోపుడు బండ్ల రాజ్యం. వారితో ఎవరైనా బేరం ఆడితే ఏనాడైనా కొన్న మొఖమేనా అని ఏకీ పారేయడం వారి రివాజు. నడిరోడ్డు మీద ఇంత తంతు కొనసాగుతున్న పురపాలకులు, పోలీసులు, ఆర్ అండ్ బి శాఖలు చోద్యం చూస్తున్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు. పరకాల బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ నుంచి వెల్లంపల్లి, అంబాల,హన్మకొండ రహదారిలో అడ్డాలుగా పాత్ వే లను కబ్జా చేసి అడ్డాలు ఏర్పాటు చేసి అద్దెలకిచ్చామంటూ లక్షలాది రూపాయలు సంపాదించుకుంటున్నారు. అలాగే పరకాల హుజరాబాద్, పరకాల హన్మకొండ ప్రధాన రహదారుల్లోనూ తోపుడు బండ్ల పండ్ల వ్యాపారులదే రాజ్యం. ప్రభుత్వంతో చేయించుకోవడం ప్రజల హక్కు. అయితే అధికారులు కాలరాస్తున్నారనేది జనం వ్యాఖ్య

**.అడ్డా చూపించిన పెట్టరాయె!**

జనాలకు ఆటంకం ఏర్పడుతోందని పశువుల సంత ప్రదేశం పండ్ల వ్యాపారులు తోపుడు బండ్లు పెట్టుకోవాలని గతంలో అధికారులు అడ్డా చూపించారు. అయినా ససేమేరా అంటూ యధాస్థానాలలోనే వ్యాపారులు కొనసాగిస్తున్నారు. గోమాంస విక్రయదారులను పట్టణంలో విక్రయాలు జరుపవద్దని అంటే వారు పట్టణ శివారులో మహ్మద్ ఖాసీం తోట సమీపంలో భూమి ఖరీదు చేసి విక్రయాలు జరుపుతున్నారని ప్రజలు చెబుతున్నారు. దీనిని బట్టి చూస్తుంటే ప్రధాన కూడళ్ళు రహదారులు



తోపుడుబండ్ల వారి జాగిరేమో? అనిపిస్తోందని ప్రజలు అంటున్నారు.

**జంక్షన్ నిర్మాణం జరిగితే!?**

బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద జంక్షన్ నిర్మాణం జరిగినట్లయితే రహదారి వెడల్పు అవుతుంది. అలాగే పాత్ వేల నిర్మాణం చేసినట్లయితే తోపుడు బండ్ల ఆకృత్యాలకు బ్రేకు పడినట్లవుతుంది. అప్పుడు బస్ స్టేషన్ జంక్షన్ వద్ద రోడ్డు ప్రమాదాలు జరగకుండా నియంత్రించవచ్చు. అలాగే చౌరస్తా సెంటర్ వద్ద అడ్డగోలుగా పెట్టే ఆటోలకు కూడా చెక్ పెట్టినట్లవుతుంది. నియంత్రించే అధికారులు చర్యలు తీసుకోకపోవడం వల్లనే తోపుడు బండ్లోళ్ళు, ఆటోలోళ్ళు బరితెగించి పోతున్నారని స్థానికులు ఈ సడించుకుంటున్నారు.

## రోడ్లపై పంటలు ఆరబెట్టవద్దు -

**ఆత్మకూరు, ప్రభాతవార్త, మే 1**

:ఆత్మకూరు మండలంలోని పలు గ్రామాలలో కొంతమంది రైతులు మొక్కజొన్న, వరి వంటి పంటలను బీటీ, సీసీ రోడ్లపై ఆరబెడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. దీనివల్ల వాహనాలు జారి ప్రమాదాలు జరుగుతున్నాయని, పలువురు గాయపడటంతో పాటు వాహనాలకు నష్టం కలుగుతున్నట్లు తెలిపారు.రోడ్లపై పంటలు ఆరబెట్టడం ప్రజల ప్రాణ భద్రతకు తీవ్ర ముప్పుగా మారిందని పోలీసులు పేర్కొన్నారు. ఈ చర్యను వెంటనే నిలిపివేయాలని రైతులకు సూచించారు. ఇది నిరక్ష ్యపూరిత చర్యగా పరిగణించబడుతుందని హెచ్చరించారు.పోలీస్ శాఖ తరపున ప్రజల భద్రత కోసం అందరూ సూచనలు తప్పనిసరిగా పాటించాలని, ప్రతి ప్రాణం విలువైనదని ఆత్మకూరు సీఐ సంతోష్ తెలిపారు.అందువల్ల రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్లపై పంటలు ఆరబెట్టకూడదని, ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు




## ప్రజలకు అందుబాటులో న్యాయస్థానం మంత్రి పొన్నం కి ధన్యవాదాలు



**భీమదేవరపల్లి: మే 1(ప్రభాత వార్త)**

హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రం హుస్నాబాద్ లో న్యాయస్థానం ఉన్నప్పటికీ నియోజకవర్గ ప్రజలకు సత్వర న్యాయం అందడం కోసం ఎల్కతుర్తి మండల కేంద్రంలో మరొక న్యాయస్థానాన్ని మంజూరు చేయించడం ప్రజల పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ కి ధన్యవాదాలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అందుబాటులో ఉండడానికి దూర దృష్టికి నిదర్శనంగా భావిస్తూ మంత్రి కోర్టును మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు .న్యాయస్థానం రావడం వల్ల నియోజకవర్గంలోని న్యాయవాదులకు ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండల స్టాంపు వెండర్స్ లాంటి సామాన్య ప్రజలకు ఉపాధి మంత్రి కల్పించినారు. ఒక న్యాయమూర్తి 10 నుండి 15 మంది సిబ్బందికి ఉద్యోగ అవకాశం కల్పించడం నిరుద్యోగ యువతకు ఒక వరంగా న్యాయస్థానం మంజూరు చేయించినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బొజ్జ పూరి అశోక్ ముఖర్జీ, కవ్వ లక్ష్మారెడ్డి, జాలి ప్రమోద్ రెడ్డి ముల్కనూర్ సర్పంచ్ ,మంగ రామచంద్రం, మాడుగుల కొమురయ్య, కొలుగూరి రాజు ,ఊసకోయిల ప్రకాష్ ,డాక్టర్ ఎదలాపురం తిరుపతి, డ్యాగాల సారయ్య, చెప్యాల ప్రకాష్ ,రేణిగుంట్ల బిక్షపతి తదితరులు పాల్గొనడం జరిగింది

## దళారి వ్యవస్థ నిర్మూలన కోసమే కొనుగోలు కేంద్రాలు

**మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి**

**పరకాల మే 1( ప్రభాత వార్త**

)దళారి వ్యవస్థను నిర్మూలించి, నేరుగా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి తెలిపారు. శుక్రవారం పరకాల మండలంలోని నాగారం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతును రాజు చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు వడ్లు రాకముందే కేంద్రాలను ప్రారంభించామని, రైతులు కష్టపడి పండించిన ధాన్యమును దళారుల పాలు కాకుండా నేరుగా పరిధాన్యం కొనుగోలు కేంద్రంలోనే విక్రయించాలని కోరారు. రైతులకు ఎలాంటి నష్టం కాకుండా ప్రతి గింజను కొనుగోలు చేస్తామని తెలిపారు.రైతులు పండించిన ప్రతి గింజ ధాన్యాన్ని ప్రభుత్వం ద్వారాప ూర్తిగాకొనుగోలు చేపిస్తామనిఅన్నారు.ధాన్యం విక్రయించిన వెంటనే రైతుల ఖాతాల్లో 48 గంటలలోపే నేరుగా నగదు జమ అయ్యేలా స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సహకారంతో రైతుల అకౌంట్లో డబ్బులు పడేటట్లు ఏర్పాటు చేశామన్నారు .రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రధానలక్ష ్యమనిఆయనపేర్కొన్నారుఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఏరుకొండ రమాదేవి, పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు దాసరి బిక్షపతి, నల్లెల్ల కుమారస్వామి, బొమ్మకంటి రుద్రమదేవి చంద్రమోళి ఏపిఎం గాజుల కేదారి, రైతులు, మండల సమైక్య వివోలు,మహిళలు పాల్గొన్నారు



# కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### మే డే సందర్భంగా జెండా ఆవిష్కరించిన మంత్రి కొండా సురేఖ

వరంగల్ సిటి మే1 ప్రభాతవార్త



కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం మే డే సందర్భంగా లక్ష్మీ పురం కూరగాయల మార్కెట్ లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కార్మికులకు అండగాఎల్లప్పుడూ ప్రభుత్వం నిలుస్తుందని, వారికి భీమా ప్రయోజనాలు, సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. అలాగే జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.( ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహన పెంపొందించుకుని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో డిఎంఇ సురేఖ, సంబంధి అధికారులు, 27వ డివిజన్ కార్పొరేటర్ అనిల్, కార్మిక సంఘాల ప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ వార్త

## మూమెంట్ 21 వరంగల్ అధ్వర్యంలో మే డే వేడుకలు

వరంగల్ సిటి మే1 ప్రభాతవార్త




ఖిలా వరంగల్ మండలం శంభునిపేట లో మూమెంట్ 21 జిల్లా ఇంఛార్జి మైదం సంజీవ ఆధ్వర్యం లో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మైదం సంజీవ140వ మే డే వేడుకలను స్కూల్ డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షుడు పి హరి ప్రసాద్ తో కలిసి జెండా ఎగుర వేయడం జరిగింది. కార్మిక లోకానికి మే డే జరుపుకోవడం ఒక గర్వ కారణం అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో కార్మికులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వలన కార్మిక లోకం కష్టాల్లోకి నెట్టబడుతున్నారని అన్నారు. ప్రైవేట్ కంపెనీ లకు దోచి పెట్టేందుకు 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందన్నారు. దానితో పాటు వలస కూలీల తో పని దొరకని పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. కుటుంబ పోషణ భారంగా మారినా కార్మిక కుటుంబాలకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వాలను వారు కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల కోసం అమలు అవుతున్న సంక్షేమ పథకాలు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. డిఆర్సి సభ్యులు కలకోట్ల కుమారు స్వామి, ఎండి సలీం, ఏ కొమురయ్య, ఎన్ కుమార్, జను రమేష్, ఎర్ర శ్రీనివాసు, ఆకులపల్లి రవి, గద్దల ప్రతాపు, హనుమాను సాగర్, కోటగిరి వీరయ్య, కుమార్ స్వామి, ఉసిల్ల మల్లయ్య డీలర్, మైదం అశోకుడు, శ్రీలత, పోగుల రమాదేవి, వరకాల రామ తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేటలో ఘనంగా మేడే వేడుకలు

### ఎర్రజెండాను ఎగురవేసిన ట్రాక్టర్ యూనియన్ నాయకులు

వర్ధన్నపేట/మే 01 ప్రభాత వార్త



అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా మండలంలోని ఇల్లంద బస్టాండ్ సమీపంలో ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఇల్లంద బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన కార్మికుల జెండాను ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు మల్లెపాక కృష్ణ (కిట్టు) ఎగురవేసి తోటి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీఎం జిల్లా నాయకుడు ఆరెల్లి రవి తన విప్లవ గీతాలతో కార్మికుల్లో ఉత్సాహాన్ని నింపారు. కార్మికుల శ్రమ దోపిడీకి వ్యతిరేక పోరాటాలను పాటల రూపంలో వివరించారు. ఈ వేడుకల్లో యూనియన్ నాయకులు సాతుపెల్లి ఐలయ్య, జోగుల పరుశురాములు, దుప్పెల్లి బాబు, మల్లెపాక రాజు రాఖీ, అరూరి రత్నాకర్, తాండ్ర రాజేందర్, అందే కృష్ణమూర్తి, తుల్లా అనిల్, తాండ్ర సంపత్ మల్లెపాక సారంగపాణి, మల్లెపాక రమేష్, తాండ్ర ప్రభాకర్ వేల్పుల కుమారస్వామి, మల్లెపాక కుమారస్వామి, మైదం భాస్కర్, సిద్దూ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్‌లో మిన్నంటిన మేడే వేడుకలు

### ఎర్రజెండాను ఎగురవేసిన హమాలీలు

వర్ధన్నపేట/ మే01 ప్రభాత వార్త



ప్రపంచ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భం గా వర్ధన్నపేట మండలం ఇల్లంద వ్యవసాయ మార్కెట్ ఆవరణలో కార్మిక సంబరాలు ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా హమాలీల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సుత్తికొడవలి గుర్తు గల ఎర్రజెండాను సంఘం అధ్యక్షుడు మంద భాస్కర్ ఎగురవేశారు. కార్మికుల హక్కుల కోసం పోరాడాలిమార్కెట్ ఛైర్మన్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మార్కెట్ ఛైర్మన్ నరుకుడు వెంకటయ్య మాట్లాడుతూ కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర వెలకట్టలేనిదని, ప్రతి కార్మికుడు తమ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. కార్మికులంతా విభేదాలు పక్కన పెట్టి, ఒక్కతాటిపై నిలిచి తమ హక్కులను సాధించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సూపర్వైజర్ వెంకన్న, హమాలీలు వరకాల బాబు, చీకటి సురేష్, సదానందం, మానుక రాజు, కుమారస్వామి, తాండ్ర పెద్ద రాములు, బాషబోయిన శివ, బొమ్మెర ఉప్పలయ్య, తాటికాయల రాములు, నాగరాజు, గణేష్, విక్రమ్, అబర్ల కుమారస్వామి, ఎండీ మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపనకు లక్ష రూపాయలు మొదటి విరాళం

### అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి

గీసుగొండ ప్రభాతవార్త



గీసుగొండ మండలంలోని రాంపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల "అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన" కార్యక్రమం సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త, సమాజ సేవకులుశ్రీ అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి శ్రీ తమ ఔదార్యాన్ని మరోసారి చాటుకున్నారు...అభయ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణం, విగ్రహ ప్రతిష్టాపనకు తొలి దశ గా రూ.1,00,000 విరాళాన్ని జిల్లా నాయకులు అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా రాంపూర్ గ్రామ సర్పంచ్ రడం భరత్, గుడి చైర్మన్ తాటిబేటి వెంకటేశ్వర్లుకు అందజేశారు...ఈ సందర్భంగా సర్పంచ్ రడం భరత్, గుడి చైర్మన్ తాటిబేటి వెంకటేశ్వర్లు గ్రామ ప్రజల తరఫున అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుగ్గొంపూడి రాయపురెడ్డి, మారం రెడ్డి, జార్జి రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ దర్శనాల కుమారస్వామి, దర్శనాల రాజేష్ లు పాల్గొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా మేడే దినోత్సవం

గీసుగొండ ప్రభాతవార్త.



గీసుగొండ సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో మే డె జెండా ఆవిష్కరణ జరిగింది. మండలంలోని కొమ్మాల, నంద నాయక్ తాండ, అనంతారం, మచ్చాపురం, ఉకల్, మణికొండ, ధర్మారం, గొర్రెకుంట, మొగిలిచర్ల గ్రామాలలో కార్మికులు జెండా ఆవిష్కరణలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు సిఐటియు వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు" తొగిటి బ్రహ్మచారి" మాట్లాడుతూ 1886 సం:లో చికాగో నగరంలో పెట్టుబడిదారులపై వ్యతిరేకంగాచేసిన పోరాటంలో ఎందరో కార్మికులు మరణించారని అన్నారు. ఈ పోరాట ఫలితంగానే ప్రపంచవ్యాప్తంగా కార్మికులకు పని గంటలలో వెసులుబాటు కలిగిందని దాని ఫలితమే శ్రీమేడే శ్రీ దినోత్సవం అని అన్నారు. అప్పటినుండి రోజుకు 8 గంటల పని విధానాన్ని అమలు చేశారని, కార్మికులు వెట్టిచాకిరి నుండి విముక్తి పొందడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం పాలిస్తున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 46 కార్మిక చట్టాలను ర ద్దుచేసి, పెట్టుబడిదారులకు, పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్స్ ను కార్మికులకు వ్యతిరేకంగా రోజుకు పది నుంచి 12 గంటలు పని చేయాలని చట్టం తీసుకురావడం జరిగింది. ఈ నాలుగు లేబర్ కోడ్స్ రద్దు అయ్యే వరకు కార్మికులు పోరాటం చేస్తూనే ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు వల్ల మల్లయ్య, గోనే సంపత్ లింగమూర్తి, బండి కొమ్మాలు, జక్కుల వెంకన్న, సిఐటియు జిల్లా, మండల నాయకులు నిర్మల దేవి, చిన్నగారి రాణి ఎ లుగొండ రాజమౌళి , బస్సుకి ఎల్ల స్వామి మండలంలోని సిఐటియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మికులు ఐకమత్యంగా పోరాడాలి

### రాష్ట్ర ప్రచార కార్యదర్శి, వరంగల్ జిల్లా ఇంఛార్జి వేములకొండ సంపత్

వరంగల్ సిటి మే1 ప్రభాతవార్త

మే డే ను పురస్కరించుకుని బిఎన్ఆర్ కెఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చిలువేరు రాజేందర్ అధ్వర్యంలో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రచార కార్యదర్శి, వరంగల్ జిల్లా ఇంఛార్జి వేములకొండ సంపత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ కార్మికులు ఐకమత్యంగా ఏర్పడి హక్కుల కోసం పోరాటం చేయాలన్నారు. కార్మిక లోకాన్ని నమ్మించి నట్టేట ముంచుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కు కార్మికులు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్ కంపెనీలకు దోచి పెట్టేందుకు కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని అన్నారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు కొత్త చట్టాలను తీసుకువచ్చి తీవ్ర అన్యాయం చేసిందని మండిపడ్డారు. కార్మికులు ఏకం కాకుంటే మనలను నమ్ముకున్న కుటుంబాలు రోడ్డున పడుతాయని అన్నారు. ఇప్పటికైన కార్మిక లోకం ఏకమై హక్కులతో పాటు సంక్షేమ పథకాల సాధన కు పోరాటం చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు రాజేందర్ మాట్లాడుతూ కార్మికులకు సంక్షేమ పథకాలు అందడం లేదని అన్నారు. కార్మికులకు ఈ మే డే సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే నీడ లేని కుటుంబాలకు పక్కా ఇల్లు నిర్మించాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి అజముద్దిన్, గ్రామ సర్పంచ్ పుట్ట రేణుక, ఉప సర్పంచ్ వల్లపు రెడ్డి సంధ్య, జెరిపోతుల బిక్షపతి, శివ కుమార్, కరుణాకర్, మొహ్మద్ గౌస్, ఫియాజ్, సత్యం, బద్రి పాల్గొన్నారు.



# కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధానలక్ష్యం

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**






**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలశాఖ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా అందరికీ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల సంక్షేమమే సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. కర్మాగారాల్లో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కార్మిక సంఘాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికులకు సరైన సబ్సిడీలు, బీమా సదుపాయాల సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణలో కార్మిక సంఘాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని, అన్ని సంఘాలు కలిసికట్టుగా పనిచేస్తే సమస్యలకు సమగ్ర పరిష్కారం సాధ్యమవుతుందని తెలిపారు. అలాగే ప్రతీకార్మికుడికి అవసరమైన సహాయం అందిస్తామని హామీఇచ్చారు. అంతకుముందు కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్మికుల సంక్షేమం, కర్మాగారాల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, కార్మిక సంఘాల పాత్రపై ప్రత్యేకశిక్షణ ఇచ్చి, అవగాహన కల్పించారు. అనంతరం కార్మికుల సాధనాలు, కార్యక్రమాల నివేదిక పుస్తకాన్ని వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎల్ఓ కుమారస్వామి, బీసీ సంక్షేమశాఖ అధికారి నరసింహారావు, ఏబీసీడీఓ రవీందర్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి విక్రమ్, వివిధ కార్మికసంఘాల ప్రతినిధులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీకెమెరాల ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం



**రఘునాథపల్లి, మే 1 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలంలోని మండలగూడెం గ్రామపంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని రఘునాథపల్లి ఎస్ఐ దూదిమెట్ల నరేష్ అన్నారు. శుక్రవారం గ్రామసర్పంచ్ డ్యాగల రాజశేఖర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమలకు ఎస్ఐ నరేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వేసవి సెలవుల సమయంలో ప్రజలు తమ స్వగ్రామాలకు లేదా ఇతర ప్రాంతాలకు వెళ్లే సందర్భంలో ఇంటి భద్రత ఏ ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఇళ్లను ఖాళీగా వదిలి వెళ్లే ముందు తలుపులను బాగా లాక్‌చేయడం, పక్కింటి వారికి లేదా బంధువులకు సమాచారం ఇవ్వడం అవసరమన్నారు. విలువైన నగదు, బంగారం వంటి వస్తువులను బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలని సూచించారు. సీసీటీవీ కెమెరాలు, ఆలారం వ్యవస్థలు ఏర్పాటు చేయడం ద్వారా దొంగతనాలను నిరోధించవచ్చని, ఇంటి బయట సరిపడ లైటింగ్ ఉండేలా చూసుకోవాలని తెలిపారు. అలాగే మాదకద్రవ్యాల వినియోగంపై అప్రమత్తంగా ఉండాలని, ఇవి వ్యక్తిగత, సామాజిక, జీవితాన్ని దెబ్బతీస్తాయని హెచ్చరించారు. అవసరమైతే డీఅడిక్షన్ కేంద్రాలు, కౌన్సెలింగ్ ద్వారా వ్యసనం నుంచి బయటపడవచ్చని పేర్కొన్నారు. వేసవి కాలంలో చెరువులు, కుంటలు, కాలువల వద్ద చిన్నారులు ఈతకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండతీవ్రత దృష్ట్యా అవసరం లేని ప్రయాణాలు తగ్గించుకోవాలని, బయటకు వెళ్లేటప్పుడు తగినంత నీరువెంట తీసుకెళ్లాలని తెలిపారు. హీట్ స్ట్రోక్ నుంచి రక్షణకు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని గ్రామ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, గ్రామపంచాయతీ సెక్రటరీ, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామపెద్దలు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు





**దేవరుప్పుల, మే 1 ప్రభాతవార్త :**

దేవరుప్పుల మండలకేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాలలో కార్మిక దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. సీతారాంపురంలో సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బస్వ రామచందర్ కార్మిక జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు అన్నపూర్ణ, సువర్ణ, యాక లక్ష్మి, జిపి సిబ్బంది పోరండ్ల వెంకన్న, భాషిపాక కరుణ, పద్మ, మాటూరి జయమ్మ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ట్రాక్టర్స్ యూనియన్ ఆధ్వర్యంలో దూడల రవి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎలకొండ ఆంజనేయులు, బస్వ వెంకన్న, బస్వ నరసయ్య, లడే నరేందర్, బస్సు యాకన్న, మహేందర్, వనకాల శివ, ఎండి. యాకుబ్‌పాషా, గరిడే శ్రీధర్, పైండ్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

**- మండల ఏఐటియుసి ఆధ్వర్యంలో..:**

హమాలి, భవననిర్మాణ సంఘం కార్మికులు కడవెండి, కామారెడ్డిగూడెం, దేవరుప్పుల, కోలుకొండ, పెద్దమదూర్, నీర్మాల, సీతారాంపురం, చౌడూరు గ్రామాలలో మే డే వేడుకలు జరుపుకోగా ముఖ్య అతిథులుగా రైతుసంఘం జిల్లా నాయకులు బి. తిరుపతిరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి జిడి ఎల్లయ్య కార్మిక జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మైనాల అశోక్, భాషిపాక నవీన్‌కుమార్, ఎడ్ల సోమనారాయణ, ఎండి. యాకూబ్ పాషా, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

**-మండల సిపిఎం ఆధ్వర్యంలో..:**

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



**జనగామ టౌన్, మే 1 ప్రభాతవార్త :**

విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదువుతూ ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని ముందుకు సాగాలని కౌన్సిలర్ సువార్త సూచించారు. ధర్మకంచలోని పీఎంశ్రీ జడ్పీహైస్కూల్‌లో పదవ తరగతి ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల అభినందన సమావేశం శుక్రవారం ప్రధానోపాధ్యాయులు కనకయ్య అధ్యక్షతన నిర్వహించారు. పదవ తరగతి ఫలితాలలో 557మార్కులు సాధించిన సంయుక్తతో పాటు 500మార్కులకు పైగా ఆరుగురు విద్యా ర్థులు సాధించడం గొప్ప విషయమని, ఇప్పు డే అసలైన పరీక్ష మొదలౌతుందన్నారు. విద్యార్థులు ఒక ప్రణాళిక ప్రకారం చదువుతూ , చదువును నిర్లక్ష్యం చేయకుండా ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. హెచ్‌ఎం కనకయ్య మాట్లాడుతూ ఈ ఫలితాలు మరింత భాధ్యతను పెంచుతాయని, ప్రతి పదవ తరగతి విద్యార్థి పాఠశాలకు ప్రచార కర్తలుగా వ్యవహరించి పాఠశాల నమోదును పెంచాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులను, వారి తల్లిదండ్రులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాస్మిన్ బీ, అనిత, శ్రీనివాసులు, చంద్రశేఖర్ రావు, చంద్రకళ, లింగం, రత్నాకర్, నిర్మల, ఆంజనేయులు, ఉమాదేవి, సృజన పాల్గొన్నారు.

## జనగామ వార్త



## గిరిజన ఆశ్రమ ఉన్నతపాఠశాలలో అభినందనసభ




**జనగామ టౌన్, మే 1 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నతపాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా శుక్రవారం ప్రత్యేక అభినందన సభ నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.లచ్చిరాం తెలిపారు. శుక్రవారం నిర్వహించిన అభినందన సభలో అత్యధిక మార్కులు సాధించిన వి.రాజశేఖర్ -511, డి.దేవేందర్-506, బి.సందీప్-504, ఎల్.చరణ్-491, డి.బాబ్జీ-485, జె.తరుణ్-470, ఎస్.మనోజ్-452 మార్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరిం చారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి.సారయ్య, బి.శత్రు, బి.స్వరూప, డి.కవిత, హెచ్‌డబ్ల్యుఓ బి.హరిచంద్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి మండల టాపర్లకు సన్మానం



**బచ్చన్నపేట, మే 1 ప్రభాతవార్త :**

పదవ తరగతిలో మండలస్థాయిలో ప్రతిభ కనబరిచి టాపర్లుగా నిలిచిన విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులను బచ్చన్నపేట గ్రామసర్పంచ్ అల్వాల నర్సింగరావు ఘనంగా సన్మానించారు. విద్యార్థుల కృషి, పట్టుదలవల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని కొనియాడారు. భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. గ్రామానికి మంచిపేరు తీసుకొచ్చిన విద్యార్థులు ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చింతకింది సాయికుమార్, పాఠశాలల ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు, గ్రామపెద్దలు, తల్లిదండ్రులు, యువకులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి



**బచ్చన్నపేట, మే 1 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట గ్రామాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న పథకాలతోపాటు దాతలుకూడా తోడ్పాటు అందించి గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని గ్రామసర్పంచి అల్వాల నర్సింగరావు అన్నారు. బచ్చన్నపేట గ్రామపంచాయతీకి 15వేల విలువైన వాటర్ ప్యూరిఫైయర్‌ను గ్రామానికి చెందిన శేషత్వం అనసూయ జ్ఞాపకార్థం దాత విశ్రాంత ఉపాధ్యాయులు శేషత్వం ఆంజనేయులు వితరణగా అందించారు. వాటర్ ప్యూరిఫైయర్‌ను దాత ఆంజనేయులుతో కలిసి సర్పంచ్ నర్సింగరావు శుక్రవారం ప్రారంభించి మాట్లాడుతూ బచ్చన్నపేట గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడానికి గ్రామానికి చెందిన ఉన్నత స్థానాల్లో స్థిరపడిన వారంతా తోడ్పాటునందించాలని కోరారు. గ్రామపంచాయతీలో సిబ్బందితోపాటు పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు కూడా ఇకనుంచి శుద్ధమైన తాగునీరు అందనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయికుమార్, పలువురు వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నర్సంపేటలో ఘనంగా మేడే ఉత్సవాలు

**నర్సంపేట, మే 1, ప్రభాతవార్త**

కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సంపేటలో శుక్రవారం పలు కార్మిక సంఘాలతో పాటు పార్టీల అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో 141వ మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అనుభంద సంఘం(ఐఎన్‌టియుసి) కార్మిక సమాఖ్య ఆధ్వర్యంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ అంబేద్కర్ సెంటర్ నుండి పెద్ద ఎత్తున కార్మిక నాయకులతో ర్యాలీలో పాల్గొని వరంగల్ రోడ్డు అమరవీరుల స్థూపం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గందం నరేందర్ గుప్తా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పంబి వంశీ కృష్ణ, మాజీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, ఓబీసీ సెల్ అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, ఎర్ర యాకుబ్‌రెడ్డి, ఐఎన్‌టియుసి పట్టణ అద్యక్షుడు కంచ రవి, డివిజన్ ఇంచార్జి ఆకుతోట ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు. బిఆర్‌టియు పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్‌లో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి జెండాఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కళపల్లి రవీందర్‌రావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు. సిపిఎం పార్టీ అనుబంధ సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం రమేష్, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు ఈసంపెల్లి బాబు, పదో వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్, కోరబోయిన కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పంజాల రమేష్, మియాపురం గోవర్ధన్, దిడ్డి ప్రార్ధసారథిలు పాల్గొన్నారు. ఏఐఎఫ్‌టియు (న్యూ) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర అద్యక్షుడు మోడెం మల్లేషం తదితర నాయకులు పాల్గొన్నారు. ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్, ఎలకంటి రాజేందర్, జక్కుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు. ఎంసిపిఐ అనుబంధ సంఘం, ఏఐసిటియు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పెద్దారపు రమేష్, నాయకులు బండారి మల్లేష్, కొత్తకొండ రాజమౌళి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

**–ఖానాపురంలో...**

మండలంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు మేడే దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా



సుభాష్ ట్రాక్టర్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు వీరమల్ల శ్రీనివాస్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాకం దయాకర్, కోశాధికారి వీరమల్ల శ్రీను, సహాయ కోశాధికారి కలకోట రమేష్, కార్యవర్గం అజ్మీర రాజు, సభ్యులు పెంతల వెంకటేష్, కడు దూరి రంజిత్, గాదె ఆనంద్, బుద్ధ వీరన్న, కలకోట రాజశేఖర్ సభ్యులందరూ పాల్గొన్నారు.

**–దుగ్గొండిలో...**

కార్మికుల హక్కుల సాధన కోసం చేయి చేయి కలిపి నిరంతరం శ్రమించాలని నర్సంపేట బిఆర్ఎస్ యూత్ కన్వీనర్ తాడు రాష్ట్ర అడ్వయిజర్ బోర్డు మెంబర్ శానబోయిన రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో శుక్రవారం తాడు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మేడే కార్మిక దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టడంతో ఆటో డ్రైవర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, చిరంజీవి, సాంబమూర్తి, పాలడుగుల శివ, బాబు, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని గిర్నిబావి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మేడే కార్మిక దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చల్లా నర్సింహారెడ్డి జెండావిష్కరించారు. ఈ కార్యక్రమంలో అక్కపెల్లి సుధాకర్, పుచ్చకాయల కృష్ణారెడ్డి, రమేష్, భాస్కర్, నర్సింహస్వామి తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో మేడే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు కుసుంబ బాబురావు, డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజాసాహెబ్ ఏఐసిటియు బాద్యులు సిరిబొమ్మల భాస్కర్, కొమురయ్య, ఐలోని, బాబురావు తదితరులు పాల్గొన్నారు. నాచినపల్లి గ్రామంలో ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో మేడే దినోత్సవాన్ని నిర్వహించారు. నాయకులు బత్తిని కుమారస్వామి, పేరబోయిన ఐలోని తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో హమాలీ సంఘం ఆధ్వర్యంలో మేడే దినోత్సవం నిర్వహించారు. హమాలీ సంఘం అధ్యక్షుడు గైని మురళి జెండాను ఆవిష్కరించారు. ఈ




కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మనుబోతుల కుమార్, కోశాధికారి సుమన్, కార్యదర్శి బిక్షపతి, సభ్యులు ఆరెల్లి నాగరాజు, నల్లబెల్లి స్వామి, రమేష్, పులుచేరు రాజు, యాదగిరి, రవి, తొగర్రాయి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో, రైతు సంఘం సిఐటియు ఆధ్వర్యంలో మేడే దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెల్పూరి మొగిళి, యార కుమారస్వామి, యార నాగరాజు, నారాయణ, మహ్మదాపురం గ్రామంలో భవన నిర్మాణ కార్మికులు మేడే దినోత్సవాన్ని నిర్వహించారు. సిఐటియు కన్వీనర్ బోల్ల కొమురయ్య జెండా ఆవిష్కరించారు.

**నల్లబెల్లిలో....**

నల్లబెల్లి మండల కేంద్రంలో మేడే వేడుకలను ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి దామ సాంబయ్య, సహాయ కార్యదర్శి మారనత నాగరాజులు జెండా ఆవిష్కరించి కార్మిక దినోత్సవాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి వరంగల్ జిల్లా కమిటీ సభ్యురాలు కా. మార్త సుధ, త్రీ కోపల శ్రీకాంత్, ఆటో యూనియన్, అమలి యూనియన్ కార్మికులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ తరుపున నల్లబెల్లి సెంటర్‌లో రుద్రగూడెం సెంటర్లో కార్మిక వేడుకలను జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తాపీ మేస్త్రి సంగం అధ్యక్షులు కేత మొగిలి నల్లవెల్లి గ్రామ అధ్యక్షులు సామల లక్ష్మీనారాయణ ఉపాధ్యక్షులు వెంకన్న క్యాషియర్ ఉడుత స్వామి శ్రావణ్, రుద్రగూడెం నుండి తాపీ మేస్త్రి సంఘం అధ్యక్షులు బయ్య కుమార్, వీర్ల భరత్ భువనగిరి రాజు, కొత్తగట్టు రాములు, భాస్కర్, ఎలకపల్లి చింటూ, గద్దల నరేష్, బయ్య రమేష్, బోనగిరి రాజు తదితరులు పాల్గొన్నారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మేడే వేడుకలను పురస్కరించుకొని ఆ పార్టీ నాయకులు చింతకింది కుమారస్వామి జెండావిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్ మండల సిపిఐ కార్యదర్శి బట్ట సాంబయ్య మండల నాయకులు మామిండ్ల పెద్ద అయిలయ్య పరికి కోర్నేలు కందిక రమేష్ కడియాల క్రాంతి కుమార్ రజక సంఘం డివిజన్ కార్యదర్శి వైనాల వీరస్వామి పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన శిక్షణ శిబిరం

**నర్సంపేట, మే 1, ప్రభాతవార్త**

విశ్వహిందూ పరిషత్ భాగ్యనగర్ క్షేత్ర ఆధ్వర్యంలో తెలంగాణ, దక్షిణాంధ్ర, ఉత్తరాంధ్ర ప్రాంతాల కార్యకర్తల కోసం నిర్వహిస్తున్న పది రోజుల క్షేత్ర వర్గ శిక్షణ శిబిరం శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ శిబిరం బాలాజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ ప్రాంగణంలో జరుగుతోంది అని తెలియజేశారు. క్షేత్ర కార్యదర్శి మాననీయ తనికెళ్ల సత్య రవి శిబిర ప్రారంభాన్ని ప్రకటిస్తూ, ఈ శిక్షణ శిబిరం ప్రధాన ఉద్దేశ్యం దేశభక్తి, ధార్మిక చైతన్యం, సాంస్కృతిక విలువలు మరియు సేవా భావాన్ని కార్యకర్తలలో పెంపొందించడం అని తెలిపారు. పది రోజుల పాటు నిర్వహించబడే ఈ శిక్షణలో వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, సమాజ సేవా దృక్పథం, సంస్కృతి ఆధారిత జీవన విధానాలపై సమగ్ర మార్గదర్శకత్వం ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాలాజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ చైర్మన్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, శ్రీమతి వనజా హాజరయ్యారు. తన ప్రసంగంలో రాజేంద్ర ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ యువతలో సనాతన ధర్మంపై అవగాహన పెంపొందించడానికి ఇలాంటి శిక్షణ శిబిరాలు అత్యంత అవసరమని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా శిక్షార్థులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని, సమాజంలో బాధ్యతగల పౌరులుగా, ఆదర్శ కార్యకర్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ క్షేత్ర సంఘటన మంత్రి శ్రీ సత్య, తెలంగాణ ప్రాంత కార్యదర్శి శ్రీ పరాయితం లక్ష్మీనారాయణ, ఉత్తరాంధ్ర-దక్షిణాంధ్ర సంఘటన మంత్రి శ్రీనివాస్ రెడ్డి,



వర్గాధికారి చింతల వెంకన్న గారు, వర్గ వ్యవస్థాపన ప్రముఖ నందాల చందర్ బాబు, ప్రబంధ ప్రముఖ శివరాములు, జిల్లా అధ్యక్షులు కేశిరెడ్డి జయపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ శిబిరంలో సుమారు 200 మంది శిక్షార్థులు పాల్గొంటున్నారు. శిబిరంలో ప్రతిరోజు ప్రాతఃకాల వ్యాయామాలు, యోగా, బౌద్ధికాలు, గోష్ఠులు, సాంస్కృతిక కార్యక్రమాలు సమాజ సేవా కార్యక్రమాలకు సంబంధించిన ప్రాయోగిక శిక్షణలు నిర్వహించబడనున్నాయి. కార్యకర్తలసమాజంలో సానుకూల మార్పుకు దోహదపడే నాయకులుగా తీర్చిదిద్దబడతారని విశ్వాసం వ్యక్తం చేశారు. దేశ నిర్మాణంలో యువతకీలక పాత్ర పోషించాల్సిన అవసరాన్ని మళ్ళీ గుర్తు చేస్తుందని పేర్కొన్నారు.




## శివ లింగ ప్రాణ ప్రతిష్టనలో పాల్గొన్న ఎమ్మెల్యే

**నర్సంపేట, మే 1, ప్రభాతవార్త**



శివ లింగ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొన్నారు. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోనీ వల్లబ్ నగర్ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం నందు వల్లబ్ నగర్ గ్రామ కమిటీ అభివృద్ధి ఆధ్వర్యంలో గత 5 రోజులుగా జరుగుతున్న శ్రీశ్రీశ్రీ మహాదేవ ప్రాణ ప్రతిష్ట మహోత్సవము పరిహార దేవత, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం వల్లబ్ నగర్ గ్రామ అభివృద్ధి కమిటీ ఆహ్వానం మేరకు శివలింగ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో నర్సంపేట శాసనసభ్యులు గౌరవ శ్రీ దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారికి వేద పండితులు, వల్లబ్ నగర్ గ్రామ కమిటీ సభ్యులు, శ్రీ భక్తాంజనేయస్వామి దేవాలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు అర్చకులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు శివలింగానికి అభిషేకాలు నిర్వహించి నర్సంపేట నియోజకవర్గం ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. పూజా కార్యక్రమం అనంతరం వేద పండితులు ఎమ్మెల్యేకి తీర్థ ప్రసాదాలు అందించి, వేదాశీర్వచనం చేసారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు మజ్జిగ పంపిణి

**నర్సంపేట, మే 1, ప్రభాతవార్త**



ఆర్టీసీ ఉద్యోగులకు మజ్జిగను డిపో మేనేజర్ పంపిణి చేశారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో యందు వేసవి కాలంలో ఉద్యోగులకు వడ దెబ్బ తగలకుండా కొంత ఉప శమనం కొరకు డిపో ఉద్యోగులకు మజ్జిగను డిపో మేనేజర్ మల్లేశయ్య పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో డిపో సీనియర్ ట్రాఫిక్ సూపర్ వైజర్ ఏపిపి కుమార్, డిపో సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ వీర రెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐని కలిసిన బిజెపి నాయకులు



**నల్లబెల్లి, మే 1, ప్రభాతవార్త**

నల్లబెల్లి నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సాయి ప్రసన్న కుమార్‌ని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరం కలిసి పనిచేద్దామని అన్నారు. పార్టీలకతీతంగా న్యాయబద్ధంగా పనిచేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి ఈర్ల నాగరాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి, సింగిరెడ్డి యాదగిరి, మండల కార్యదర్శి ఓదెల అశోక్, మండలనాయకులు పెరుమాండ్ల శ్రీనివాస్, బచ్చు వెంకటేశ్వర్ రావు, వల్లే పర్వాతలు, మురికి మనోహర్, కక్కెర్ల సమ్మయ్య, ఈర్ల రవి, జన్ను మధు, బానోతు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# కేటిపిపి(టీఈఈ 1104) యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా 137 వ మేడే వేడుకలు

గణపురం, మే 1, ప్రభాతవార్త

గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో టీఈఈ 1104 యూనియన్ రీజినల్ అధ్యక్షులు ఊరుగొండ సమ్మయ్య ఆధ్వర్యంలో 137 మేడే వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. సమ్మయ్య మాట్లాడుతూ... చికాగో నగరంలో చిందిన ఎందరో కార్మికుల రక్తం సాక్షి గా ఎగిరిన ఎర్రజెండకు నిదర్శనమే ఈ మేడే అని, ఎందరో కార్మికుల ఆత్మ బలిదానాలు, ఎదురు కాల్పులకు వెనకడుగు వేయకుండా ఎదురెళ్లిన మహా వీరుల త్యాగపలమే ఈ మేడే అని, కార్మికుల సమస్యలను కార్మికుల వెట్టి చాకిరి



పనికి తగ్గ వేతనం ఇవ్వాలని ఆరోజే పోరాటం జరిగాయని వారి ఆశయాలతో కార్మికుల అందరూ ఐకమత్యంతో ట్రేడ్ యూనియన్ కార్మికులందరూ ఒకరి కొకరు సహకరించుకుంటూ సమస్య ఎవరిదైనా అందరిదిగా భావించి కార్మికులకు న్యాయం చేయాలని కార్మికునికి సమస్య వచ్చినప్పుడు కార్మికులందరూ ఏకం కావాలని సమ్మయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ప్రధాన కార్యదర్శి బిళీ కనకరాజు, జెన్కో యూనిట్ ఉపాధ్యక్షులు వంగ కుమారస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ తుల శ్రీనివాస్, కోశాధికారి అల్లం సంపత్, దొడ్డ అనంత్, పాతూరి తిరుపతి, దవర్ల సురేష్, జెలేందర్, రవీందర్ చారి, ముక్తీశ్వర్, నరేందర్, చంద్రమోళి, సురేష్, అరుణ్ రెడ్డి, శిరీష్ కుమార్, కూన్ సింగ్, సరస్వతి, నిహారిక, కోటేశ్వర రావు, వెల్లండి శ్రీహరి, రవికుమార్, తదితరులు కార్మికులు కార్మిక కార్మికురాళ్ళు పాల్గొన్నారు.

# విద్యుత్ మోటార్లు దొంగతనానికి యత్నం

## ఇద్దరు యువ దొంగలను పట్టుకున్న గ్రామస్తులు



భూపాలపల్లి టౌన్, మే 1, ప్రభాతవార్త :

భూపాలపల్లి మండలం నేరేడుపల్లి గ్రామంలో మోటార్లు దొంగతనం చేసేందుకు వచ్చిన ఇద్దరు దొంగలను గ్రామస్తులు పట్టుకున్నారు. ఇటీవల మోరంచ వాగు పరిసర ప్రాంతంలో కరెంట్ వైర్లు, మోటార్లు దొంగతనాలు జరగడంతో అప్రమత్తమైన రైతులు గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి మరోసారి దొంగలు గ్రామంలోకి చొరబడగా, సీసీ కెమెరాల ద్వారా సమాచారం అందుకున్న గ్రామస్తులు వెంటనే అప్రమత్తమయ్యారు. స్థానిక సర్పంచ్ తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో రైతులు పంట పొలాల్లోకి వెళ్లి దొంగలను చుట్టుముట్టి అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారు పరకాల మండలం వరికోల్ గ్రామానికి చెందిన ఇద్దరని సమాచారం. గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వగా, ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ ప్రారంభించారు..

# కోతుల దాడిలో చిరు వ్యాపారి మృతి

భూపాలపల్లి టౌన్, మే 1, ప్రభాతవార్త:



భూపాలపల్లి పట్టణంలోని జవహర్ కాలనీలో నివసించే కొసనగొట్టు హరికృష్ణ (50 ) చిరు వ్యాపారం చేసుకునే వ్యక్తి ఇంటి బయటకు వచ్చిన సమయంలో సమీపంలో ఉన్న కోతులగుంపు ను తరిమే క్రమములో అట్టి కోతుల గుంపు అకస్మాత్తుగా దాడి చేసినవి. ఈ దాడి నుంచి తనను తాను రక్షి ంచుకునేందుకు హరికృష్ణ పరుగెత్తుతూ ఉండగా, ప్రమాదవశాత్తు కాలుజారి పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే ఆయనను చికిత్స నిమిత్తం 100 పడకల ఆసుపత్రి భూపాలపల్లికి తరలించగా, అనంతరం మెరుగైన చికిత్స కోసం వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి మార్చారు. అయితే, చికిత్స పొందుతూ గురువారం రాత్రి సమయంలో ఆయన మృతి చెందారు. ఈ ఘటనపై మృతుడి కుమార్తె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు భూపాలపల్లి పట్టణ సిఐ.డి. నరేష్ కుమార్ తెలిపారు.

# రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

చిట్యాల మే 1 ప్రభాతవార్త :

రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష ్యమని ఎమ్మెల్యే ఈ సత్యనారాయణ రావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని దూతపల్లి, ఒడితల, గోపాలపురం, చల్లగరిగ, నవాబుపేట, జడలపేట, అందుకుతండ, నైన్ పాక గ్రామాలలో పి.ఎ.సి.ఎస్ , ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రైతులు పండించిన సన్న ధాన్యానికి మద్దతు ధర రూ 2389 పాటుగా బోనస్ క్వింటాల్ కు రూ 500 చెల్లిస్తుందని తెలిపారు, వ్యవసాయ శాఖ అధికారులు కోత మిషన్ల యొక్క ఆర్పిఎం 18 నుండి 20 వరకు బ్లోయర్ ఆన్ లో ఉంచే విధంగా కోత మిషన్ యజమానులకు తెలియజేయాలని ,ఇలా చేయడం వల్ల ధాన్యంలో తాలు ఉండదని పేర్కొన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. ప్రభుత్వం రైతు సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డి.ఎం సివిల్ సప్లై అధికారులు, డి.సి.ఓ , ఎమ్మార్వో సుందర్ కుమార్, ఎంపీడీఓ జయశ్రీ, మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, యూత్ అధ్యక్షులు కుమార్ , బీసీ సెల్ మండల అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, టౌన్ అధ్యక్షుడు గంగాధరి రవీందర్, యూత్ నాయకులు అల్లం రాజు, మండల నాయకుడు గుండా రవీందర్, సర్పంచులు నక్క భాస్కర్, నాగమల్లేశ్వరరావు, జంపయ్య, నాయకులు, కార్యకర్తలు, రైతులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# మేడే స్ఫూర్తితో నాలుగు కార్మిక కోడ్‌ల రద్దుకై ఉద్యమించాలి

## ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్..

## భూపాలపల్లి లో ఘనంగా మేడే వేడుకలు, భారీ ర్యాలీ ప్రదర్శన

భూపాలపల్లి టౌన్, మే 1, ప్రభాతవార్త

కార్మికులకు నష్టం కలిగించే నాలుగు కార్మిక కోడ్ లకు వ్యతిరేకంగా మే డే స్ఫూర్తితో ఉద్యమించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని 141 వ మేడే వేడుకలు బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన కార్యదర్శి ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక



ఏఐటీయూసీ కొమురయ్య భవన్లో అరుణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఏఐటీయూసీ జెండాను జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజ్ సతీష్, ఎస్ఎఫ్ఐ ,ఏఐ వై ఎఫ్ జెండాలను సోతుకు ప్రవీణ్ కుమార్ అరుణ పతాకాలను ఎగురవేసి ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు. అనంతరం కొమరయ్య భవన్ నుండి అంబేద్కర్ సెంటర్ గణేష్ చౌక్ నుండి బస్టాండ్ వరకు భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ లో అమరవీరుల స్తూపం వద్ద ఏర్పాటుచేసిన అరుణ పథకాన్ని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గురిజేపల్లి సుధాకర్ రెడ్డి పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు దేశ సంపదను కట్టబెట్టడానికి కోసం ఎన్నో సంవత్సరాలు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి కార్మిక హక్కులను కాలరాసిందని మండిపడ్డారు. ఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వం కార్మిక కోడ్లను రద్దు చేయాలని, రద్దు చేసేంతవరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ 24 వ వార్డు కౌన్సిలర్ వేముల జ్యోతి, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామ్ చందర్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు సుధాకర్ రెడ్డి, ఆసిఫ్ పాషా, జి శ్రీనివాస్, బ్రాంచ్ కమిటీ నాయకులు నూకల చంద్రమోళి, తాళ్ల పోశం, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వేముల శ్రీకాంత్, పొన్నగంటి లావణ్య, గోలి లావణ్య స్థానిక నాయకులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో ఘనంగా పౌర్ణమి పూజలు

## హనుమాన్ మాలాధారణ భక్తుల భజనలు

## సత్యనారాయణ స్వామి వ్రతం మహా అన్నదానం

గణపురం, మే 1, ప్రభాతవార్త



గణపురం మండల కేంద్రంలోని శ్రీ దక్షి ణముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో వ్యాస, మాస, వైశాఖ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం మహా అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు ఆలయ అర్చకులు శ్రీమాన్ గోవర్ధన వేణుగోపాలచార్యులు పూజా కార్యక్రమాలను నిర్వహించగా పౌర్ణమి పూజలను దుగ్యాల ఆగమరావు, అమృతమ్మ, నారాయణరావు, స్వరూప రంగు సత్యనారాయణ, స్వరూప రంగు విశ్వేశ్వర్ శైలజ, దంపతులు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో హనుమాన్ మాలాధారణ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భజనలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మహా అన్న ప్రసాద వితరణ మాలాధారణ భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారు.

# ఉపాధి కూలీలకు అరటిపండ్లు, ఓఆర్ఎస్ పంపిణీ చేసిన సర్పంచ్

గణపురం, మే 1, ప్రభాతవార్త



గణపురం మండల కేంద్రంలోని ఉపాధి హామీ కూలీలకు కార్మికుల దినోత్సవ సందర్భంగా సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ శుక్రవారం అరటి పండ్లు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఉపాధి పనులకు వచ్చే కూలీలు ఉదయం 5 గంటలలోపు వచ్చి రెండో ఫోటో దిగి త్వరగా ఇంటికి వెళ్లాలని సూచించారు. ఎండ తీవ్రత తీవ్రంగా ఉందని తెలిపారు. అనంతరం వార్డ్ మెంబర్ పసునూటి సౌమ్య శంకర్ కూతురు అక్షయ పుట్టినరోజు సందర్భంగా ఉపాధి కూలీలకు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వరంగల్టి కృష్ణ ఒరంగంటి. కృష్ణ. వార్డు మెంబర్ అనిల్. కాంగ్రెస్ పార్టీ నాయకులు సైదులు పాల్గొన్నారు.

# లారీ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు

## అధ్యక్షుడిగా రేణికుంట్ల రవి ఎన్నిక



భూపాలపల్లి టౌన్, మే 1, ప్రభాతవార్త:

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ది కాకతీయ లారీ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మే డే కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా జరిపారు..ది కాకతీయ లారీ డ్రైవర్ అసోసియేషన్ ఎలక్షన్ జరగగా గత 30 సంవత్సరాలుగా డ్రైవర్ మరియు క్లీనర్ కార్మికులకు అండగా ఉంటూ వారికి సంబంధించిన ఎన్నో కష్టనష్టాలలో వారికి అందుబాటులో ఉన్నందున ఈరోజు అధ్యక్షులుగా రేణికుంట్ల రవి ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికకు సహకరించిన క్లీనర్లకు డ్రైవర్లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ డ్రైవర్ మరియు క్లీనర్ కార్మికుల కష్టసుఖాలలో పాలు పంచుకొంటూ వారికి ఏ సమస్యలు ఉన్న వారికి నిత్యం అందుబాటులో ఉంటానని మనస్ఫూర్తిగా తెలియజేస్తూ అసోసియేషన్ అభివృద్ధిలో పాటుపడతానని మరియు నాకు అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం

**చిన్నగూడూరు,మే1,ప్రభాతవార్త:** ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని చిన్నగూడూరులో శుక్రవారం సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసి, భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో అరుణ పతాకాలను ఎగురవేసి మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో కార్మికవర్గం ఇతర పేద ప్రజల హక్కులను కాలరాస్తూ గత 80సంవత్సరాల నుండి సాదించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను



ప్రైవేట్ బహుళజాతి సంస్థలకు మోడీ ప్రభుత్వం కట్టబెట్టి కార్మిక వర్గానికి ఉద్యోగ భద్రత లేకుండా చేస్తుందన్నారు. ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు హెచ్.యాకయ్య మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చి ఉద్యోగ భద్రత లేకుండా చేయడమే కాకుండా ప్రశ్నించేవారి గొంతు నొక్కుతుందని అన్నారు. యర్ల మల్లయ్య మాట్లాడుతూ కార్మికవర్గం, పట్టణ పేద ప్రజలు, గ్రామీణ వ్యవసాయ కూలీలంతా ఎర్రజెండా నీడలో సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, వెంకటనర్సయ్య, జనార్దన్, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు

**గార్ల,మే1,ప్రభాతవార్త:**



మేడే పోరాట స్పూర్తితో కార్మికులు ఐక్యంగా పోరాడి ఎనిమిది గంటల పని విధానాన్ని కాపాడుకుందామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలువాల సత్యవతి, మాజీ ఎంపీటీసీ తెలబోయిన వెంకటరమణలు అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం సిపిఎం, సీఐటియు ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మంగపతిరావు భవన్ నుండి భారీ ప్రదర్శనగా ఆయా ప్రాంతాల్లో జెండాలను ఆవిష్కరిస్తూ సుందరయ్య స్థూపం వద్దకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, వీరాస్వామి, ఈశ్వర్‌లింగం, గోవింద్, నాగమణి, ఎల్లయ్య, మౌనిక, అప్పిరెడ్డి, కొండయ్య, ఉమా మహేశ్వరరావు, వీరభద్రం, నాగరాజు, మౌలానా, అశోక్, వసంత, ప్రవీణ్, మల్లయ్య, సర్వన్, సుజాత, విక్టోరియా, అనిత, రమాదేవి, ఉమా, జ్యోతి, నవీన్, నరేష్, భద్రు, సుందర్‌కుమార్, శ్రీనివాస్, ఆయా శాఖల కార్మికులు, కళాకారులు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్‌స్టేషన్‌ల వద్ద మేడే వేడుకలు

**మహబూబాబాద్ టౌన్,మే1,ప్రభాతవార్త:**



ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపాలిటి పరిధిలో శుక్రవారం ఐఎన్‌టియుసి327 టౌన్-1, టౌన్-2 సబ్‌స్టేషన్‌ల ఎదుట జెండాలు ఆవిష్కరించి మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పాము వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విద్యుత్ సంస్థలను ప్రైవేట్ పరం చేయడానికి కేంద్రం కుట్రలు పన్నుతుందని కార్మికులందరు సంఘటితంగా ఉండి అడ్డుకోకపోతే వినియోగదారులకు, కార్మికులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ప్రైవేట్ సంస్థలు లాభాలపై దృష్టి పెట్టడం ద్వారా కార్మికుల సంక్షేమం తగ్గిపోవచ్చని, పనిఒత్తిడి పెరిగి వేతనాలు తగ్గే పరిస్థితి ఏర్పడవచ్చన్నారు. ఈ నేపథ్యంలో కార్మికులందరు ఐక్యంగా ఉండి ప్రమాదాన్ని అడ్డుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అవుల శ్రీనివాస్, కార్యదర్శి స్వామి, రత్నం, రాజు, సలీం, అక్తర్, రాజేష్, సాగర్, గంగరాజు, ఆదిల్, దిలీప్, చిరంజీవి, నరేష్, బషీర్, సురేష్, సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే హరిప్రియ జన్మదిన వేడుకలు

**బయ్యారం,మే1,ప్రభాతవార్త:** ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్ జన్మదిన వేడుకలను బయ్యారం మండల కేంద్రంలో బిఆర్‌ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు తాత గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హరిప్రియ ప్రజల మనిషి అని నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల పక్షాన పోరాడుతూ రాబోయే రోజుల్లో ఇల్లందు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపడమే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. అనంతరం టేకులపల్లిలో హరిప్రియ ఇంటికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగుల సత్యనారాయణ, బానోత్ మురళీకృష్ణ, లక్ష్మణ్ నాయక్, రేపాకుల వెంకన్న, సర్పంచ్ అజ్మీర దేవోజి, సునిల్‌నాయక్, శ్రీను, రాము, గంట రాము, రాజేష్, యాకన్న, అనిల్, వీరబాబు, మహేష్, శోభన్‌నాయక్, శ్రీకాంత్, లక్‌పతి, యాకయ్య, కిరణ్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## అమరవీరుల స్ఫూర్తితో కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడుదాం

**-నందగిరి వెంకటేశ్వర్లు పిలుపు**

**బయ్యారం,మే1,ప్రభావార్త:** చికాగో అమరవీరుల రక్తంతో ప్రజ్వరిల్లిన పోరాటం నేడు ప్రపంచ వ్యాప్తంగా ప్రతిఘటన పోరాటం రూపం తీసుకుందని ఆ వీరుల వెలుగులో ఉద్యమాన్ని నిర్మించాలని సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసి మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. మేడే దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని వెంకట్రాంపురం దొరన్న స్మారకభవన్‌పై, ఇర్సులాపురం గ్రామాల్లో ఎర్రజెండాలను ఎగురవేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న 44చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్‌కోడ్‌లను తీసుకొచ్చారని ఇవి కార్మిక వర్గానికి మరణశాసనం అన్నారు. పని గంటలు తగ్గించాలని, వేతనాలు పెంచాలని కార్మికుల జీవితాలకు భరోసా ఇవ్వాలని మేడే స్ఫూర్తిగా కార్మికవర్గం రైతాంగం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామచంద్రుల మురళి, సత్యం, సోమక్క, ప్రభాకర్, సతీష్, లింగయ్య, సాయమ్మ, లక్ష్మి, రత్న, బిక్షం, తేజ, సేవ్య, కృష్ణ, వేణు, రాముడు, పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు జమాయిల్ తోట దగ్ధం

**చిన్నగూడూరు,మే1,ప్రభాతవార్త:**



మండలంలోని జయ్యారం గ్రామ చెవుల సతీష్‌కు చెందిన నాలుగు ఎకరాల జమాయిల్ తోట గురువారం సాయంకాలం సమయంలో ప్రమాదవశాత్తు అగ్నికి దగ్ధమైనట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశారు. జమాయిల్ తోట ప్రక్కనే ఉన్న వ్యవసాయ రైతు వ్యర్థ పదార్థాలను కాల్చుతుండగా మంటలు చుట్టూ విస్తరించి జమాయిల్ తోట అంటుకుందని దీంతో జమాయిల్ చెట్లు మొత్తం కాలిపోయాయని తెలిపారు. ఇట్టి విషయంపై శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు రైతు తెలిపారు.

## సూరం సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు

**బయ్యారం,ప్రభాత వార్త,మే 1**



బయ్యా రం మండల కేంద్రంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సూరం సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బయ్యారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సంకపల్లి సుమన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి కేక్ కట్ చేసి సుమన్ రెడ్డికి,ఇంద్రారెడ్డికి తినిపించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ మేడే రోజు పుట్టినరోజు జరుపుకోవడం చాలా సంతోషమని,సుధాకర్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటి హెల్త్‌సెంటర్లో మేడే ఉత్సవాలు

**గార్ల,మే1,ప్రభాతవార్త:**



ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మేడే ఉత్సవాలను స్థానిక కమ్యూనిటి సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) అనుబంధం జిల్లా కార్యదర్శి, వైద్యవిధాన పరిషత్ ఐక్యవేధిక కార్యవర్గ సభ్యుడు బైరపాక శ్రీనివాస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్‌కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ శానిటేషన్‌లో పనిచేస్తున్న సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని పెండింగ్ లేకుండా మొదటివారంలోనే వేతనాలు చెల్లించాలని కోరారు. జిల్లా కార్యవర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి సత్యవతి, ఈశ్వర్‌లింగం, అశోక్, దేవరాజ్, మాధవి, షహీన్, ఎల్లయ్య, సింధు, జాన్‌బి, విజయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్య పరిష్కారానికై బావి తవ్వడానికి స్థల పరిశీలన

**-సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్**

**బయ్యారం,మే1,ప్రభాతవార్త:**



బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీ పరిధిలోని గ్రామ ప్రజల నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని మరో నూతన బావి తవ్వించడానికి సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్ ఆధ్వర్యంలో స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రావి వీరభద్రరావు, వార్డు సభ్యులు బొమ్మకంటి రాంబాబు, గ్రామపార్టీ అధ్యక్షుడు రామ్మూర్తి, టీడీపి మండల అధ్యక్షుడు కోటేశ్వరరావు, సిపిఎం గ్రామ కార్యదర్శి ఆనందరావు, పంచాయతీ కార్యదర్శి రఘువీర్, సర్వయ్య, నర్సయ్య, శ్రీను, రఘుపతి, రాజు, వెంకటేశ్వరావు, దుర్గారావు, మల్లేష్, రాంబాబు పాల్గొన్నారు.

# ఉచిత సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

### గ్రామ విద్యాభివృద్ధి కమిటీ చైర్మన్ దార్ల రాంమూర్తి....

### ఇనుగుర్తి జెడ్పీ హైస్కూల్‌లో వేసవి శిక్షణా తరగతుల ప్రారంభం

**ఇనుగుర్తి, మే 1, ప్రభాతవార్త:**

వేసవి సెలవుల్లో విద్యార్థులు సెల్‌ఫోన్లకు, వృధా కాలక్షేపాలకు దూరంగా ఉంటూ తమలోని నైపుణ్యాలను, విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు ఏర్పాటు చేసిన ఉచిత వేసవి శిక్షణా శిబిరాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని విద్యాభివృద్ధి కమిటీ చైర్మన్ దార్ల రాంమూర్తి పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు ఇనుగుర్తి జెడ్పీ హైస్కూల్‌లో వీఈడీసీ, వందేమాతరం ఫౌండేషన్ మరియు ఎన్‌ఎఫ్ హెచ్ సీ ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమ్మర్ కోచింగ్ సెంటర్‌ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును, వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసే



సదుద్దేశ్యంతోనే ఈ క్యాంపును ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న బాలబాలికల కోసం మే 1వ తేదీ నుండి మే 31వ తేదీ వరకు నెల రోజుల పాటు ఈ క్యాంపు నిరంతరాయంగా కొనసాగుతుందని ఆయన తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు నిష్ణాతులైన ఉపాధ్యాయులతో చదువుతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లీష్, గణితంలో సులువైన మెళకువలు, నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసం వంటి కీలక అంశాలపై విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. వందేమాతరం ఫౌండేషన్, ఎన్‌ఎఫ్ హెచ్ సీ సంస్థలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విద్యార్థుల కోసం ఇలాంటి ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని ఆయన కొనియాడారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వదులుకోకుండా తమ పిల్లలను ప్రతిరోజూ క్రమం తప్పకుండా క్యాంపునకు పంపించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. ఈ ఉచిత సమ్మర్ క్యాంప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఇతర స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, వీఈడీసీ బాధ్యులు కన్న సాంబయ్య, గుజ్జునూరి బాబురావు, గంజి రాజేందర్ రెడ్డి, కొట్టం రాము, సొప్పరి రవి, మాంకాలి సలీమ్, నద్దునూరి ప్రశాంత్, వాలంటీర్లు కొణతం స్వప్న, కుంచాల నిర్మల, పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇనుగుర్తిలో 'సూర్యచంద్ర' బర్త్‌డే వేడుకలు

### అంబేద్కర్ సెంటర్ లో సంబరాల హోరు!

**ఇనుగుర్తి, మే 1, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో గుగులోత్ రవి నాయక్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ తనయుడు సూర్యచంద్ర పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి అభిమానులకు, ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. సూర్యచంద్ర సామాజిక సేవలను గుర్తు చేసుకుంటూ.. ప్రజా సేవలో తాను చేసిన కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బేతమల్ల చంద్రయ్య, రాయిలి శేఖర్, కారుపోతుల సుమన్ గౌడ్, ఆది చందు, వీరన్న, వీరారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ రాము నాయక్, వార్డ్ మెంబర్ వేముల శ్రీను, దార్ల భాస్కర్, యూత్ నాయకులు పెండ్లి మహేందర్ రెడ్డి, నాగెల్లి సంపత్, మరియు పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సూర్యచంద్రకు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు.



## రెపరెపలాడిన కార్మిక జెండా

**నర్సింహులపేట మే 1 ప్రభాతవార్త**

ప్రపంచ కార్మికుల దినోత్సవ సందర్భంగా మండలంలో మేడే ఉత్సవాలను ఊరు రా శుక్రవారం కార్మిక జెండాను ఘనంగా ఎగరవేశారు



ఈ సందర్భంగా మండల కేంద్రంలో హమాలి భవన కార్మికుల ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జెండాను ఎగరవేసి అనంతరం స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి చౌరస్తా వరకు కార్మికులు అందరూ ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాలని నినాదాలతో కార్మికులు ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గునిగంటి మోహన్ కెవిపిఎస్ నాయకులు మందుల యాకూబ్ సిఐటియు మండల అధ్యక్షుడు ఎండి ఉస్మాన్ అలీ హమాలి ఆటో యూనియన్ నాయకులు మల్లేశం వీరన్న యాకయ్య రమేష్ భాష సుధాకర్ శ్రీనివాస్ రామకృష్ణ సురేష్ అంగనవాడి సిబ్బంది లలిత శ్రావణి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ లైట్ ప్రారంభోత్సవం చేసిన గ్రామ సర్పంచ్

**నెల్లికుదురు మే1 ప్రభాతవార్త :**

రాత్రి వేళలో రైతులకు ఇబ్బంది కలగకుండా ఉండే విధంగా ఐమాక్స్ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి సర్పంచ్ చిర్రా యాకాంతం గౌడ్ తెలిపారు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులు మార్కెట్లో ధాన్యం పోసుకునే విధంగా అడ్డుగా ఉన్న కంపచెట్లు, పెద్ద పెద్ద రాళ్లు తొలగించి చదును చేయడం



జరిగిందన్నారు అదేవిధంగా ఇక్కడ యువతకి క్రీడా మైదానం తయారు చేపించి ప్రోత్సాహం అందిస్థానని అన్నారు. ఈ 5 సంవత్సరాల కాలంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకుంటానని అన్నారు.. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బొల్లు మురళి, జెల్ల పరుశరాములు, పిడుగు అనంత రైతులు యాకయ్య, లింగమూర్తి, యాదగిరి, వెంకన్న, సర్వన్, సమ్మిరెడ్డి, నరేందర్, పరశురాములు, అశోక్, రవి యువత అజీమ్, ఉమేష్, ప్రశాంత్, నాగమురళి, సతీష్, రాజేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే ఉత్సవాలు

**నెల్లికుదురు మే1 ప్రభాతవార్త :**

ప్రపంచ కార్మిక దినోత్సవం మండల వ్యాప్తంగా నెల్లికుదురు, బంజార, బ్రాహ్మణకొత్తపల్లి, మేచరాజు పల్లి, తో పాటు వివిధ గ్రామాలలో ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా హమాలీ కార్మికులు, తాపీ కార్మికులు, వివిధ అసంఘటిత కార్మికులు శుక్రవారం ఎర్రజెండాలు ఎగరవేసి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం ప్రభుత్వ ప్రైవేటు రంగాలు అమలు చేయాలని పనికి తగ్గ వేతనం అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలు ప్రజాసంఘాల నాయకులు కార్మిక సంఘాల నాయకులు అభిప్రాయపడ్డారు కార్మికుల హక్కుల కోసం అసంఘటిత రంగ కార్మికులు సంఘటితమై సాధించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కార్మికులు ప్రజా సంఘాల నాయకులు ఇసంపల్లి సైదులు, బాబు గౌడ్, ఇరుగు అనిల్ జెల్ల వెంకటయ్య, జల్ల సోమయ్య, ఎడెల్లి శ్రీనివాస్, రాములు, యాకయ్య, వీరస్వామి, మల్లయ్య ఐలయ్య ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు



# తొర్రూరు వార్త

## విద్యుత్ సమస్య ఉంటే సిబ్బందికి వెంటనే సమాచారం అందించాలి

### విద్యుత్ శాఖ ఏఈ పాండు నాయక్

**నర్సింహులపేట మే 1 ప్రభాతవార్త**

నర్సింహులపేట మండలం గోపతండ గ్రామపంచాయతీ పరిధిలో విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో విద్యుత్ భద్రత మరియు ప్రమాదాల నివారణకై శుక్రవారం సర్పంచ్ రాజేందర్ నాయక్ అధ్యక్షతన అవగాహన



సదస్సును ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మండల అధికారి పాండు నాయక్ మాట్లాడుతూ విద్యుత్ వినియోగంలో గృహ వినియోగదారులు రైతులు విద్యుత్తు పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని ముఖ్యంగా ఇంటి అవసరాల కోసం విద్యుత్ వినియోగించుకునేటప్పుడు తప్పనిసరిగా నాణ్యమైన విద్యుత్ వైర్లను ఉపయోగించుకోవాలని వ్యవసాయ బావులు దగ్గర స్టార్టర్ డబ్బాలు వంటి పరికరాలను ఉపయోగించేటప్పుడు తప్పనిసరిగా మంచి నాణ్యత మైన వాటిని ఉపయోగించుకోవాలని గృహ వ్యవసాయం వద్ద ఎలాంటి విద్యుత్ సమస్య తలెత్తిన వెంటనే సిబ్బందికి సమాచారం అందించాలి ప్రజలకు సూచించారు. ఈ అవగాహన సదస్సు కార్యక్రమంలో లైన్మెన్ లింగయ్య ప్రశాంత్ రఫీ గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వానికి పట్టింపు లేదు

### కొనుగోలు కేంద్రంలో గోనెసంచు కరువు మాజీమంత్రి సత్యవతి రాథోడ్

**నరసింహుల పేట మే 1 ప్రభాతవార్త**

రైతుల సంక్షేమ తమ ప్రభుత్వ లక్ష్యం అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ నాయకులకు రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద పడుతున్న బాధలు గుర్తు రావడం లేదా అని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మండిపడ్డారు. శుక్రవారం నర్సింహులపేట మండల కేంద్రంలోని మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి అనంతరం ఆమె మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతులకు అవసరమైన కనీస వసతులు ఏర్పాటు చేయకుండా నిరక్ష్యం వహిస్తూ ప్రభుత్వం కొనుగోలు చేసే మొక్కలకు కొనుగోలు కేంద్రాల్లో గన్ని సంచులు కూడా లేవని సెంటర్లో 50వేల బస్తాల గాను కేవలం 20వేల బస్తాలు మాత్రమే రావడం జరిగిందని రైతులు తమ మొక్కలు కాంట నిర్వహించాలంటే రైతులకు కావలసిన గన్ని సంచులు రైతులే అధిక ధరలు కొనుగోలు చేసుకుంటున్నారని కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేసి నెల రోజులు కావస్తున్నప్పటికీ నేటి వరకు కూడా సగం కూడా మొక్కలు కొనుగోలు చేయలేదని ఈ విధంగా నిరక్ష్యంగా ఉంటే పకృతి అనుకూలించగా వర్షాలు పడి రైతులు పండించిన పంటలకు నష్టం వాటిలితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆమె పేర్కొన్నారు ఇప్పటికైనా రైతుల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాల వద్ద ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని అన్ని వసతులు ఏర్పాటు చేసి మ్యాచర్ వచ్చిన వెంటనే మొక్కజొన్న వరి పంటలను కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని ఆమె నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎబి పార్టీ జిల్లా నాయకులు బండ బిక్షం రెడ్డి కౌశల్యదేవపల్లి సర్పంచ్ ఎడ్ల శ్రీనివాసరెడ్డి బిఆర్ఎస్ దేవేందర్ నాయకులు లక్ష్మణ్ రామన్న సోమన్న హరీష్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# మక్క రైతుకు ఏం జరిగినా ప్రభుత్వానిదే భాధ్యత

## నష్టం జరిగితే నడి రోడ్డున నిలదీస్తాం

### కొనుగోలు కేంద్రాల నిర్వహణపై కవిత ఆగ్రహం

*గూడూరు, మే 1, ప్రభాతవార్త*

జిల్లా వ్యాప్తంగా రోజుల తరబడిగా కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు పడుతున్న మొక్కజొన్న రైతులకు ఎలాంటి నష్టం జరిగినా పూర్తి భాధ్యత ఈ ప్రభుత్వానిదేనని, రైతులను పట్టించుకోకుంటే రోడ్డెక్కి ఆందోళన చేస్తామని, భాధ్యులను నిలదీస్తామని మహబూబాబాద్ జిల్లా బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎంపి మాలోతు కవిత అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేసారు. గూడూరులోని మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలను కవిత శుక్రవారం స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి సందర్శించారు. అక్కడ కాంటాల కోసం పోసి ఉన్న మొక్కజొన్నలను పరిశీలించారు. సంబంధిత రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. తేమశాతం పేరుతో కొన్ని రోజులు, గన్నీ బ్యాగులు అందక కొన్ని రోజులు, కాంటాలు వేయక కొన్ని రోజులు ఇలా మొక్కజొన్నలు కొనుగోలు కేంద్రానికి తరలించిన నాటి నుండి రోజుల తరబడిగా రాత్రి పగలు ఇక్కడే పడి ఉంటున్నామని రైతులు కవిత ముందు వాపోయారు. మక్కలు తెచ్చిన రైతులందరికీ గోనె సంచులు అందక బయట కొనుగోలు చేసుకొని నింపుకుంటున్నామని అన్నారు. కొనుగోలు కేంద్రం నుండే కవిత మార్క్‌ఫెడ్ ఎండితో మాట్లాడి రైతులు పడుతున్న ఇబ్బందులపై ప్రశ్నించారు. అకాల వర్షం పడితే రైతులు నష్టపోయే పరిస్థితులు ఉన్నా పట్టించుకోకుండా ఎందుకు వ్యవహరిస్తున్నారని, ఫోన్లు చేసినా ఎందుకు ఎత్తడం లేదని, ఎందుకు సమాధానం చెప్పడం లేదని నిలదీసారు. రైతులు స్వయంగా గన్నీ బ్యాగులు ఖరీదు చేసుకొని కాంటాలు వేయించి సిద్ధంగా ఉంచిన మక్కలను ఎందుకు లారీలకు ఎత్తడం లేదని ప్రశ్నించారు. తూతూ మంత్రపు సమాధానాలు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేయవద్దని, మీ వల్ల కాకపోతే మీ పై అధికారులతో మాట్లాడి మక్క రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అనంతరం కవిత విలేకరులతో మాట్లాడుతూ ఎర్రటెండలో పడిగాపులు పడుతున్న మక్క రైతుల గురించి అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని, మార్క్‌ఫెడ్ అధికారులు భాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ తీవ్రమైన ఎండల్లో అకాల వర్షాలు, వడగళ్ల వానలు వస్తే మాత్రం మక్క రైతులు భారీగా నష్టపోయే ప్రమాదముందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మక్క రైతులకు ఎలాంటి నష్టం జరిగినా ప్రభుత్వమే పూర్తి భాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు. రైతుల ఇబ్బందులపై కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నదని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడుతున్న ఇబ్బందులపై ఈ ప్రాంత ఎమ్మెల్యే వెంటనే దృష్టి సారించి ప్రభుత్వంతో, సిఎంతో మాట్లాడాలని, వెంటనే కొనుగోలు కేంద్రాల నుండి మక్కలను లారీలకు ఎత్తించాలని కవిత డిమాండ్ చేసారు. లేకుంటే రైతుల పక్షాన జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ రోడ్డెక్కి ఆందోళనకు దిగుతుందని, భాధ్యులను రోడ్డుకీడుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జలగం సంపత్‌రావు, నూకల సురేందర్, ఆరె వీరన్న, బోడ కిషన్, రవి, రహీంపాషా పాల్గొన్నారు.



## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

*గంగారం, మే1, ప్రభాతవార్త*

మండలంలోని కోమట్లగూడెం గ్రామంలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ బాలకిషన్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి



సువర్ణపాక సరోజన జగ్గారావు, మాజీ జడ్పీటీసీ ఈసం రమ, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈర్ప సూరయ్యలు శుక్రవారం ప్రారంభించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏఈఓ సంతోష్, సర్పంచ్ లు గుంట రామారావు, ముడిగ విరభద్ర పోతయ్య, ఇరుప స్వరూప రఘుపతి, మాలోత్ తార శీను, సురేష్, ఉపసర్పంచ్ లు సువర్ణపాక దీపక్, రాధారపు కొమురయ్య, మాజీ సర్పంచ్ గొగ్గెల సుగుణ లక్ష్మయ్య,కోమట్లగూడెం ఉపసర్పంచ్ రాధారపు కొమురయ్య, రైతులు పాల్గొన్నారు.

## కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి

*కొత్తగూడ మే 01 ప్రభాతవార్త :*

కొత్తగూడ మండల కేంద్రంలో వివిధ శాఖల కార్మికులతో పాటు భావన నిర్మాణ కార్మికుల సంఘం మండల అధ్యక్షులు తమ్మిశెట్టి ప్రసాద్, ఉపాధ్యక్షులు పొదగంటి యాకయ్య, దేవండ్ల నరేందర్, బత్తుల గణేష్, చిన్న మాలకొండయ్య ఆధ్వర్యంలో మే డే జెండాను ఎగురవేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని అన్నారు. శుక్రవారం ప్రపంచ కార్మికుల140 మేడే దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖ కార్మికులు పాల్గొన్నారు.



## గూడూరు సిడిపిఓగా సువర్ణ

*గూడూరు, మే 1, ప్రభాతవార్త*

గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణిగా వి సువర్ణ శుక్రవారం భాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ సిడిపిఓగా విధులు నిర్వహించిన నిలోఫర్‌అజ్మీకి ఎక్స్రైజ్ అసిస్టెంట్ సూపరిండెంట్ ఉద్యోగం రావడంతో ఆ స్థానం ఖాళీ అయ్యింది. ఆ తర్వాత ఎసిడిపిఓ నీలిమ సిడిపిఓగా భాధ్యతలు నిర్వహించారు. కాగా వర్ధన్నపేట ప్రాజెక్టు నుండి పదోన్నతిపై గూడూరు సిడిపిఓగా నియామకమై బదిలిపై వచ్చిన వి సువర్ణ శుక్రవారం ఐసిడిఎస్ కార్యాలయంలో భాధ్యతలు చేపట్టారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

*నరసింహుల పేట మే 1 ప్రభాతవార్త*

నరసింహుల పేట మండలం కొమ్ములవంచ గ్రామానికి జంపన్న యాకమ్మ గార్ల కుమార్తె కోరివి మండలం మోదులగూడెం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు గండి వెంకట మల్లు కుమారుడు శ్రావణి రవితేజల వివాహానికి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో శుక్రవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు బండ బిక్షం రెడ్డి దేవేందర్ నాయక్ సలుగు వెంకన్న దాస రోజు వెంకటేశ్వర్లు లక్ష్మణ్ నాయక్ సోమన్న తదితరులు పాల్గొన్నారు.



# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## వైభవంగా లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణం

*గూడూరు, మే 1, ప్రభాతవార్త*

గూడూరులోని శ్రీ లక్ష్మీ నారాయణస్వామి ఆలయంలో స్వామివారి కళ్యాణోత్సవ వేడుక శుక్రవారం రాత్రి వైభవోపేతంగా నిర్వహించారు. గత నెల 27 నుండి నిర్వహిస్తున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా ప్రధాన ఘట్టమైన కల్యాణోత్సవాన్ని శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఆరోజు ఉదయం నుండి నిత్య పూజా కార్యక్రమాలతోపాటు మధ్యాహ్నం అతి పవిత్రమైన సుదర్శన యాగాన్ని ఆలయ ప్రాంగణంలోని యాగశాలలో నిర్వహించారు. కాగా కళ్యాణోత్సవ సంబరాలలో భాగంగా శుక్రవారం సాయంత్రం స్వామివారిని అశ్వ వాహనం పై, అమ్మవారిని పల్లకిలో పట్టణంలో ఊరేగించి ఆలయ ప్రాంగణానికి తరలించిన అనంతరం ఎదురుకోళ్ల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంపై లక్ష్మీ నారాయణ స్వామి కళ్యాణోత్సవాన్ని అర్చకులు కనుల విందుగా నిర్వహించారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తజనం గోవింద నామస్మరణ మధ్య కల్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు. ఆలయ స్థానాచార్యులు వేదాంతం వరదరాజాచార్యులు, అర్చకులు వేణుగోపాలాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక అర్చక బృందం కళ్యాణోత్సవాన్ని వేదమంత్రాల మధ్య నిర్వహించింది. ఈ వేడుకలో ఆలయ చైర్మన్ ఏపూరి శ్యాంసుందర్ రెడ్డి, ఏపూరి రవీందర్ రెడ్డి, సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్, ఉపసర్పంచ్ చంటి స్వామి, ఆలయ కమిటీ ప్రతినిధులు కాల్వాని వేణుమాధవరెడ్డి, మెరుగు నరేష్, పొన్నం వెంకన్న, సురేందర్, లక్ష్మీ నారాయణ స్వామి సేవా సమితి సభ్యులు, హనుమాన్ దీక్ష స్వాములు పాల్గొన్నారు.







## గూడూరులో కదం తొక్కిన కార్మికులు

*గూడూరు, మే 1, ప్రభాతవార్త*

గూడూరులో వివిధ రంగాలకు చెందిన కార్మికుల ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పలు చోట్ల అరుణ పతాకాలు ఎగురవేసి మేడే నినాదాలు చేసారు. సిఐటియు ఆధ్వర్యంలో తాపీ వర్కర్ల సంఘం, అంగన్వాడీ ఉద్యోగుల సంఘం, పంచాయతి ఉద్యోగుల ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించి జెండాలను ఎగురవేసారు. సిపిఎం, సిఐటియు నాయకులు సైదులు, శ్రీశైలం, మొహినొద్దీన్, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు. ఏఐసిటియు జిల్లా నాయకుడు ఈరెల్లి రాంచందర్ ఆధ్వర్యంలో గూడూరు, భూపతిపేట ప్రాంతాల్లో హమాలీ కార్మికులు మేడే వేడుకలు జరుపుకున్నారు. జెండాలు ఎగురవేసి నినాదాలు చేసారు. ఎంసిపిఐయు ఆధ్వర్యంలో పట్టణంలోని బస్టాండ్ సెంటర్, శివాల యం వీధి, చంద్రుగూడెం, ఏపూరు, మచ్చర్ల గ్రామా లలో పార్టీ జెండాలను ఎగురవేసి మేడే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు పానుగంటి నర్సయ్య, జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ పాల్గొ న్నారు. ఇదిలా ఉండగా పొనుగోడు గ్రామంలో నిర్వహించిన మేడే వేడుకల్లో మానుకోట మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పాల్గొన్నారు.



# బాలలకు భరోసా ఎంతో అవసరం : మంత్రి కొండా సురేఖ

**వరంగల్ సిటీ మే1 ప్రభాతవార్త**

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 5వ థీమ్‌గా చైల్డ్ సేఫ్టీ అండ్ ప్రొటెక్షన్ – డ్రగ్స్‌కు నో అనే అంశంపై ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు రాష్ట్రవ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖల సమన్వయంతో శుక్రవారం ఓ సిటీ స్టేడియం లో బాల భరోసా' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తో పాటు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో బాలలకు బరోసా ఎంతో అవసరం అన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించాలని సూచించారు. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చి పోషకాహారం తీసుకోవాలని పేర్కొన్నారు. సరైన పోషణ ఉన్నప్పుడే పిల్లలు శారీరక, మానసికంగా



ఆరోగ్యంగా ఎదుగుతారని తెలిపారు. పిల్లల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ చిన్నారులకు ముందస్తుగా హెల్త్ స్క్రీనింగ్ చేయించడం ద్వారా అభివృద్ధి లోపాలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స అందించవచ్చని అన్నారు. అందువల్ల పిల్లలకు నిరంతర ఆరోగ్య పరీక్షలు చేయించడం అత్యంత అవసరమని సూచించారు.

**సమ్మర్ స్పోర్ట్స్ క్యాంపు ఏర్పాటు**

సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్ వలన పిల్లలు తమ ప్రతిభ ను నిరూపించుకునే మంచి అవకాశంగా వేసవి క్రీడా శిబిరాలు ఉపయోగపడుతాయని మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం వరంగల్ ఓ సిటీ లో సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్ ను మంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలిసి క్రికెట్, నెట్ బాల్, ఫెన్సింగ్, జూడో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వేసవి సెలవుల్లో పిల్లలు, విద్యార్థులు సమయం వృధా చేయకుండా క్రీడా శిబిరం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దాని వలన మానసిక, శారీరక వికాసం పొందుతారని అన్నారు. పిల్లలు తమకు నచ్చిన క్రీడల్లో రాణిచ్చి భవిష్యత్తు లో మంచి గుర్తింపు తెచ్చుకోవచ్చు అన్నారు. స్టేట్ లెవెల్ లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఈ సమ్మర్ క్యాంప్ లో ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు పాల్గొనేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. సంధ్యారాణి, ఆర్డీవో వరంగల్ సుమ, జిల్లా స్పోర్ట్స్ అధికారి అనిల్, జిల్లా ఒలంపిక్ సెక్రెటరీ కైలాసం యాదవ్, స్పోర్ట్స్ అధికారులు, కోచ్ లు క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భీమాతో కార్మికులకు ధీమా

**-కార్మిక గుర్తింపు కార్డు అందజేస్తున్న జడ్జి**

**మహబూబాబాద్ టౌన్, మే1, ప్రభాతవార్త:**



ప్రపంచ కార్మికదినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణంలో భవననిర్మాణ కార్మికులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫి గుర్తింపుకార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి కార్మికుడు కార్మికశాఖ ఆధ్వర్యంలో భీమా చేయించుకొని ధీమాగా జీవించాలన్నారు. కార్మికులకు ఐదు సంవత్సరాలకు గాను 110 రూపాయలతో భీమా పొందవచ్చన్నారు. దేశాభివృద్ధిలో కార్మికుల పాత్ర వెలకట్టలేనిదని, కార్మికులు తమ హక్కులను తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సీనియర్ సివిల్ జడ్జి పాలిని షాకెల్లి మాట్లాడుతూ కార్మికరంగ గుర్తింపు కార్డుల ద్వారా కార్మికులకు ప్రమాదభీమా, ఆరోగ్య సహాయం, పిల్లల చదువుల కోసం ఆర్థికసహాయం వంటి ప్రయోజనాలు అందుతాయని పేర్కొన్నారు. కార్మికులకు అవగాహన కల్పించిన పారా లీగల్ వాలంటీర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మామిడాల సత్యనారాయణ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాజ్‌కృష్ణ, పారా లీగల్ వాలంటీర్లు, కార్మికులు పాల్గొన్నారు.

## పిల్లలను పోషించలేనివారు ప్రభుత్వ ఊయలలో వేయాలి

**-జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్**

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:**



పిల్లలను పెంచి పోషించలేని వారు, వద్దనుకునేవారు చెత్తకుప్పల్లో, చెట్ల పొదల్లో వేయకూడదని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఊయలలో వేయాలని తద్వారా చిన్నారులను చట్టబద్ధంగా ఇతరులకు దత్తత ఇస్తామని జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్ అన్నారు. శుక్రవారం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 'ఊయల' జిల్లా కలెక్టరేట్‌లో దత్తత సహాయ కేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలకు హెల్ప్‌డెస్క్ ద్వారా దత్తతకు సంబంధించిన పూర్తి సమాచారం, అవసరమైన పత్రాలను అందుబాటులో ఉంచి దత్తత సహాయ కేంద్రం ఉపయోగపడుతుందన్నారు. వాత్సల్యపోర్టల్ ద్వారా పిల్లల అడాప్షన్ ప్రక్రియను ఆన్‌లైన్ నమోదు చేసుకోవాలన్నారు. అక్రమంగా దత్తత తీసుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయన్నారు. అనంతరం దత్తత పోస్టర్లను ఆవిష్కరించారు. చైల్డ్ సేఫ్టీ వారోత్సవాల్లో భాగంగా 42ప్రశ్నలతో కూడిన వివరాలు సేకరించి ఏడుగురి పిల్లలకు వివిధ అంశాలలో స్క్రీనింగ్ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవిరాథోడ్, జిల్లా ఇంచార్జ్ సంక్షేమ అధికారి శిరీష, చైల్డ్ వెల్ఫేర్ చైర్‌పర్సన్ నాగవాణి, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఆర్.ఎంఓ జగదీష్, రాజ్యలక్ష్మి, కమలాకర్, నరేష్, వీరన్న, వెంకటేష్, రమేష్, వెంకన్న, సరోజ, ఆమని, కళ్యాణి, అనిల్, సాయి, ఉపేందర్‌లు పాల్గొన్నారు.

## కార్మికుల సేవలు మరువలేనివి

**మహబూబాబాద్ టౌన్, మే1, ప్రభాతవార్త:**



ప్రపంచ 149వ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మున్సిపల్ కార్మికులను 19వ వార్డు కౌన్సిలర్ చిదిరాల అరుణజ్ఞానేశ్వర్ తన స్వగృహంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులను గౌరవించడం మన బాధ్యత అని, పట్టణ ప్రజలు ఆరోగ్యంగా ఉండేలా నిత్యం చెత్తను తొలగిస్తూ శానిటేషన్ చేస్తూ పట్టణ అభివృద్ధికి అండగా ఉంటున్న కార్మికుల సేవలు మరువలేనివని కొనియాడారు. కార్మికులు బాగుంటేనే మనం బాగుంటామని వారిని ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వార్డు కౌన్సిలర్ మున్సిపల్ కార్మికులను ఘనంగా సన్మానించి సొంత ఖర్చులతో దుస్తులు పంపిణీ చేయడాన్ని పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా పట్టణ కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రయత్నం నిరంతరం కొనసాగాలి

**-కేయూ వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి**

**ఎడ్యుకేషన్ కేయూ, మే 1 ప్రభాతవార్త :**

"ప్రయత్నం నిరంతరం కొనసాగాలి" అని కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.భిక్షాలు అధ్యక్షతన సెనెట్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ కంపెనీలలో ప్రాంగణ నియామకాలు సాధించిన తుదిసంవత్సరం విద్యార్థులను అభినందిస్తూ ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో నైపుణ్యాలు



కీలకపాత్ర పోషిస్తాయని, విద్యార్థులు పెద్ద లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. అలాగే, పూర్వ విద్యార్థులుగా విశ్వవిద్యాలయంతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ, ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.భిక్షాలు మాట్లాడుతూ తుది సంవత్సరం వివిధ శాఖలకు చెందిన మొత్తం 350 మంది విద్యార్థుల్లో 254 మంది విద్యార్థులు వివిధ ప్రముఖ కంపెనీలలో ప్రాంగణ నియామకాలు పొందినట్లు తెలిపారు. వీరు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నగరాల్లో ఉద్యోగాలలో చేరనున్నారని వెల్లడించారు. ఎంపికైన విద్యార్థులకు వార్షిక వేతనం కనిష్ఠంగా రూ. 2.50లక్షల నుండి గరిష్ఠంగా రూ. 5.50లక్షల వరకు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి, యూనివర్సిటీ ప్లేస్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ చిర్రా రాజు, కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ బొల్లం కిరణ్ తదితర బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు కాలువల నిర్మాణం

**భూసేకరణలో రైతుల ఆందోళన**

**భూసేకరణపై అవగాహన కల్పించడం విఫలం**

**మహాముత్తారం, మే 1, ప్రభాతవార్త**

మహాముత్తారం మండలంలో జరుగుతున్న చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు కాలువల నిర్మాణం కోసం చేపట్టిన భూసేకరణ పనులలో అధికారులు రైతులకు సరైన అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. రైతుల సందేహాలు, సమస్యలు పరిష్కరించడం కంటే భూసేకరణ ప్రక్రియను మాత్రమే ముందుకు తీసుకుపోయే విధంగా అధికారుల వైఖరి ఉందని వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**ప్రణాళిక లేకుండానే సర్వే, పేర్లు నమోదు కాకపోవడం...**

చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు కాలువల నిర్మాణంలో భాగంగా మహాముత్తారం మండలంలోని పోలారం, ముత్తారం, వజీన పెల్లి శివార్లలో భూసేకరణ పనులు ప్రారంభించిన క్రమంలో రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే సర్వే నిర్వహించారని రైతులు అభియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో రైతుల పేర్లు పూర్తిగా నమోదు కాలేదని, కాలువ నిర్మాణానికి సేకరించే భూమి విస్తీర్ణం పూర్తిగా లిస్టులో నమోదు చేయలేదని వారు ఆరోపిస్తున్నారు.



**డాక్యుమెంట్లు, ఫోటోల కలెక్షన్ ప్రక్రియపై ఆగ్రహం...**

భూసేకరణ ప్రారంభ దశలో అధికారులు రైతుల భూమి విషయంలో సందేహాలు నివృత్తి చేయకుండానే వారి డాక్యుమెంట్లను అందుకోవడం, తరువాత వారి ఇళ్లకు వెళ్లి ఫోటోలు తీసుకోవడం, విశ్వాసం కలిగించకుండానే ప్రక్రియలు ముందుకు తీసుకు వెళ్లడం పట్ల రైతుల్లో ఆందోళన వ్యాపిస్తోంది. ఇలాంటి పద్ధతుల్లో అధికారులు కేవలం పేపర్ ప్రక్రియలు మాత్రమే పూర్తి చేసి, రైతుల గోడు వినిపించుకోవడంలో మొండి వైఖరి ప్రదర్శిస్తున్నారని వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**తాసిల్దార్‌కు వినతి పత్రం.. రీ సర్వేకు డిమాండ్**

ఈ విషయమై రైతులు శుక్రవారం రోజున మహాముత్తారం మండల తాసిల్దారుకు వినతి పత్రం అందజేశారు. భూసేకరణ విషయంలో అవకతవకలు జరుగుతున్నాయని వారు ఆరోపిస్తూ భూ సర్వేను రైతులకు పూర్తి సమాచారం ఇచ్చి, మొక్కుతో పిలిచి వారి ముందే మళ్లీ సర్వే చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పేరుతో ఎంత భూమి తీసుకుంటున్నారో, ఆ మొత్తం విస్తీర్ణం భూసేకరణ లిస్టులో స్పష్టంగా నమోదు చేయాలని వారు అధికారులను కోరుతున్నారు.

**కాలువ నీటి వినియోగం, నష్టపరిహారంపై స్పష్టత...**

రైతులు మాట్లాడుతూ కాలువ ద్వారా వచ్చే నీరు ఎక్కడి వరకు వెళుతుంది, ఎలాంటి ప్రయోజనం కలుగుతుంది అనే విషయాలను వివరించాలని అధికారులను డిమాండ్ చేస్తున్నారు. రైతుల భూమి ఎంత విస్తీర్ణం తీసుకుంటున్నారో, దానికి ఎంత నష్టపరిహారం చెల్లిస్తున్నారో ఇప్పటి వరకు స్పష్టంగా చెప్పలేదని వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కాలువ నిర్మాణం కోసం సేకరించే భూమితో పాటు పక్కన నిరుపయోగంగా మిగిలిన భూమిని కూడా పరిష్కరించకుండా వదిలేస్తే రైతులకు నష్టం కలుగుతుందని వారు హెచ్చరించారు.

**2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం, ధర పెంపు డిమాండ్...**

రైతులు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం వారి మధ్య ఇప్పటికే జరుగుతున్న క్రయవిక్రయాల ధరలను దృష్టిలో పెట్టుకుని (ప్రస్తుతం ఎకరానికి 12 నుంచి 16 లక్షల వరకు ధర వస్తున్న పరిస్థితి) ప్రభుత్వం కనీసం నాలుగు రెట్లు ధర, అంటే ఎకరానికి 46 లక్షల వరకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

# కొనుగోలు కేంద్రాల్లో రైతుల కష్టాలు వర్ణనాతీతం

## -ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు

**మహబూబాబాద్ రూరల్,మే1,ప్రభాతవార్త:**

దాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి కష్టాలు వర్ణణాతీతమని ఎమ్మెల్సీ తక్కెళ్లి పల్లి రవీందర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని ముడుపుగల్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో సరిపడా గన్ని బస్తాలు అందుబాటులో లేవని, కనీసం త్రాగునీటి వసతి కూడా కల్పించకపోవడం



సిగ్గుచేటన్నారు. గత పదిహేను రోజుల నుండి కొనుగోలు కేంద్రాల్లో దాన్యం కొనే దిక్కులేదని ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. రైతులకు అన్ని రకాల దాన్యం కొనుగోలు చేస్తామని చెప్పి ఇప్పుడు సన్నరకం మాత్రమే కొనుగోలు చేస్తామనడం సరైంది కాదని దొడ్డురకం దాన్యం పరిస్థితి ఎంటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతు పండించిన పంటకు బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు సన్నరకం దాన్యంకు ఇస్తామంటున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని రైతు పండించిన చివరి గింజవరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, మాజీ మార్కెట్ వైస్‌చైర్మన్ జెర్రిపోతుల వెంకన్నగౌడ్, బిఆర్ఎస్ నాయకులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడలో విద్యుత్ భద్రతా వారోత్సవాల కరపత్రం ఆవిష్కరణ

**మరిపెడ, మే 1, 2026:(ప్రభాత వార్త);**



మరిపెడ పట్టణంలో శుక్రవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో వేసవి కాలంలో విద్యుత్ ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న విద్యుత్ భద్రతా వారోత్సవాల కరపత్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వేసవి కాలంలో విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వైస్ చైర్ పర్సన్ కాలం సునీత రవీందర్ రెడ్డి, విద్యుత్ శాఖ తిదీని శ్రీనివాస రావు, తిని మహమూద్, కౌన్సిలర్లు జాటోతు సురేష్, తిరుపతి, జియో రమేష్, గంట్ల గౌతమ్ రెడ్డి, గంట్ల సుజాత మహిపాల్ రెడ్డి, బోడ భాస్కర్ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ తాజోద్దీన్, లచ్చిరాం, మహేందర్ పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం

**మహబూబాబాద్ టౌన్,మే1,ప్రభాతవార్త:**



అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశమందిరంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్ పాల్గొని ఉత్తమ బోధకుడు శ్రీకాంత్, ఉత్తమ కర్మాగారంగా ఎన్‌కే ఆగ్రో ఎక్స్‌పర్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, బాల కార్మికునిగా ఉండి కాపాడబడి తిరిగి చదువు కొనసాగించిన బాలునికి ఉత్తమ పురస్కారం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలుపుతూ కార్మికుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని కార్మికవర్గాన్ని కోరారు. ఉద్యోగ కార్మికుల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జిల్లాలోని అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మే 2 నుండి 10వ తేదీ వరకు మే డే వార్షికోత్సవంలో భాగంగా కార్మికశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని కార్మికుల సమస్యల పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా బాలకార్మికులకు సంబందించిన పిర్యాదులపై తక్షణమే స్పందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక కమిషనర్ రమేష్, లేబర్ అధికారి క్రాంతి, జిల్లా ఉపాధి అధికారి రజిత, సిడూబ్ల్యుసి చైర్మన్ నాగవాణి, పంచాయతీ అధికారి హరిప్రసాద్, బాబు, ఆయా శాఖల అధికారులు, కార్మిక సంఘ నాయకులు, కళాకారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

**మహబూబాబాద్ రూరల్,మే1,ప్రభాతవార్త:**




విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని శ్రీచైతన్య విద్యా సంస్థల డైరెక్టర్ శ్రీవిద్య అన్నారు. ఇటీవల విడుదలైన పది ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన అభినందన సభలో శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీవిద్య ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ శ్రీచైతన్య పాఠశాల నుండి మొత్తం 133మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 100శాతం ఉత్తీర్ణత సాదించారన్నారు. 589మార్కులు సాదించి జిల్లా టాపర్లుగా నిలిచిన ఉమ్మగాని రిషిత, బొల్లం అక్షయలను ఘనంగా సత్కరించారు. అలాగే 570 మార్కులు సాదించిన 51మంది విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో 597మార్కులతో రాష్ట్రంలో మొదటిస్థానం ఖమ్మం ఒలంపియాడ్ బ్రాంచ్ విద్యార్థికి రావడం గమనార్హం. అదే స్పూర్తితో మహబూబాబాద్ బ్రాంచ్ విద్యార్థులు కూడా అద్భుత ఫలితాలు సాదించారన్నారు. బ్రాంచ్ యావరేజ్ 554రావడం శ్రీ చైతన్య పాఠశాల నాణ్యతకు నమ్మకానికి నిదర్శనం అన్నారు. చదువు అనేది కేవలం మార్కుల కోసం కాదని, అది మన ఆలోచన విధానాన్ని మారుస్తుందని, జీవితాన్ని తీర్చిదిద్దుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిజిఎం చేతన్ మాధుర్, జోనల్ కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపల్ షేక్ మదార్, భార్గవిరెడ్డి, డీన్ వర్మ, లెక్చరర్లు రాజీవ్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక లోకానికి అండ ఎర్రజెండా

### -ఘనంగా మే డే ఉత్సవాలు

**మహబూబాబాద్ టౌన్,మే1,ప్రభాతవార్త:**




అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించు కొని శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పార్టీ కార్యాలయంలో అరుణపతాకాన్ని ఎగురవేశారు. పార్టీ కార్యాలయం నుండి తహశీల్దారు కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వం ప్రపంచంలోని భూస్వాములు పారిశ్రామికవేత్తలుగా మారి కార్మికవర్గంతో రోజుకు 18గంటలు పనిచేయించుకున్నారని కనీసం కార్మిక మహిళలు తమ పిల్లలకు పాలు పట్టించేంత సమయం కూడా ఇచ్చేవారు కారని నాటి పారిశ్రామిక వేత్తలు కార్మికుల శ్రమను దోచుకున్నారని అన్నారు. పనిగంటలు తగ్గించాని కార్మికలోకం చేసిన పోరాటాలపై తుపాకులు గర్జించాయమన్నారు. రక్తంతో తడిచిన వీరులు పిడికిలి పైకెత్తి తడిచిన చొక్కాలను ఎర్రజెండాలుగా చూపుతూ మీకు అండదండు అంటూ చూపించారన్నారు. కార్మికులకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని సుప్రింకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. సమ్మెట రాజమౌలి మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని హక్కులు సాదించుకోవాలని ఐక్య పోరాటాలతోనే హక్కులు సాద్యమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య, ఆకుల రాజు, కుమ్మరికుంట్ల నాగన్న, రావుల రాజు, హేమనాయక్, వెంకన్న, భాగ్యమ్మ, శ్రీనివాస్, వెంకన్న, భాగ్యమ్మ, మహేందర్, రజాక్, ఉపేంద్ర, సులోచన, తోట శ్రీనివాస్, మల్లయ్య, దుర్గారావు, తీగల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రయ్యపల్లె లో ఘనంగా "మే డె" దినోత్సవం

**గీసుగొండ మే 1 ప్రభాతవార్త.**



గీసుగొండ మండల కాంగ్రెస్ నాయకులు ఆకుల రుద్ర ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రపంచ కార్మిక వర్గం తమ హక్కుల కోసం చేసిన చారిత్రాత్మక పోరాటాల ఫలితంగానే ఈరోజు 8 గంటల పని విధానం, శ్రమకు తగిన వేతనం, కార్మిక హక్కులు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. కార్మికులపై పెరుగుతున్న భారాన్ని తగ్గించకుండా, న్యాయమైన వేతనాలు కల్పించకుండా ప్రభుత్వాలు, యాజమాన్యాలు వ్యవహరిస్తే కాంగ్రెస్ పార్టీ కార్మికుల పక్షాన నిలబడి పోరాటాలకు సిద్ధమవుతుందని స్పష్టం చేశారు. కార్మిక వర్గం ఏకత్వశక్తిని చాటుకుంటూ తమ హక్కులను కాపాడుకోవాలని, దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుక్కముడి కమలాకర్, గోనెల మల్లేష్, గణేష్, మహేందర్, కట్టయ్య, ఐలయ్య, దయాకర్, నవీన్, రవి కుమార్, రమేష్, సారయ్య తదితర కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజ్ఞ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**మరిపెడ, మే 1(ప్రభాత వార్త);**



మరిపెడ మండలంలోని ప్రజ్ఞ ఉన్నత పాఠశాలలో 2005 06 విద్యాసంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 20 సంవత్సరాల అనంతరం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం విశేషంగా నిలిచింది. ఎంతో కాలం తర్వాత ఒకేచోట కలుసుకున్న స్నేహితులు ఆనాటి పాఠశాల రోజుల్ని, గురువుల బోధనలను, చిన్న చిన్న సంఘటనలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు, ప్రధానోపాధ్యాయులు మల్లు ఉపేందర్ రెడ్డి గారు, కరస్పాండెంట్ రమాదేవి గారు, అలాగే ఉపాధ్యాయులు రవికుమార్, అనంతరాములు, ఉప్పలయ్య, రవి, వెంకటేశ్వర్లు, యాదగిరి, దయానంద్ సార్లను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. గురువులు విద్యార్థుల విజయాలను చూసి హర్షం వ్యక్తం చేస్తూ, సమాజంలో ఉన్నత స్థానాలు సాధించాలని ఆశీర్వదించారు. పూర్వ విద్యార్థులు తమ జీవిత ప్రయాణాలు, ఉద్యోగ అనుభవాలు, కుటుంబ విషయాలను పరస్పరం పంచుకుంటూ స్నేహబంధాలను మరింత బలపరుచుకున్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సమావేశాలు తరచుగా నిర్వహించుకోవాలని నిర్ణయించుకున్నారు. కార్యక్రమం ఆనందోత్సాహాల నడుమ జరిగింది. భరత్, ప్రసాద్, నరేష్, రాజా వీరభద్రం, రాధాకృష్ణ, బాలు, నిర్మల, జరీనా, మోనిక, అమృత తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి

**మొగుళ్లపల్లి, ప్రభాత వార్త, మే 01:**



వడదెబ్బతో వ్యక్తి మృతి చెందిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పోతుగల్లులో గురువారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం పోతుగల్లు గ్రామానికి చెందిన మునిగాల చందర్ (40) అనే వ్యక్తి రోజువారి లాగే ఉదయం కూలీపనికి వెళ్లొచ్చారు. అనంతరం ఆయన సమీప బంధువు సోదరీ అయినా దుబ్యాల గ్రామానికి చెందిన సుజాత గురువారం వడదెబ్బతో మృతి చెందగా ఆమె అంత్యక్రియలకు హాజరై ఇంటికి వచ్చాడు. తీవ్రమైన ఎండలో ప్రయాణించడం వలన వడదెబ్బకు గురై రాత్రి మృతి చెందినట్లు కుటులబ సభ్యులు తెలిపారు. కాగా మృతుడు చందర్ కి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. చందర్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి.. బాధిత కుటుంబాన్ని స్థానికి గ్రామ సర్పంచ్ ఎలిగేటి తిరుపతి పరామర్శించి ఓదార్చి కుటుంబ సభ్యులకు నాలుగు వేలు ఆర్థిక సాయం అందించారు.

# ఈనెల 5న ఉద్యోగుల సామూహిక నిరాహార దీక్ష

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేకు జేఏసీ నేతల వినతి

భూపాలపల్లి టౌన్, మే 1 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ పిలుపులో భాగంగా ఈ నెల 5వ తేదీన జిల్లా కలెక్టరేట్ లో సామూహిక నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ బురుగు రవి తెలిపారు. శుక్రవారం గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కలిసి దీక్షకు సంబంధించిన ముందస్తు నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ బురుగు రవి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి సామూహిక నిరాహార దీక్ష చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఉద్యోగుల 4 కీలక డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్, ఉపాధ్యాయ, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్, పెన్షనర్లు మరియు కార్మిక సంఘాల ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొనాలని జేఏసీ సెక్రటరీ విజయలక్ష్మి ౖ,సంఘం నేతలు సముదాని, సుభాకర్ రెడ్డి, కిరణ్ కుమార్, సేవనాయక్ , తిరుపతి, దశరథ రామారావు, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర.

భూపాలపల్లి టౌన్, మే 1, ప్రభాతవార్త:



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పెద్దకుంటపల్లి లో శుక్రవారం హనుమాన్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని పూజలు చేశారు. అంతకు ముందు హనుమాన్ దేవాలయం నిర్వాహకులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను, భక్తి భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. దేవాలయాలు సమాజానికి శాంతి కేంద్రాలుగా నిలుస్తాయని అన్నారు. అలాగే గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి కృషి చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలోని దేవాలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్ , వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ , కౌన్సిలర్ లు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆంగ్ల భాషపై పట్టుతో అదనపు అవకాశాలు

ఎడ్యుకేషన్ కేయూ, మే 1 ప్రభాతవార్త :



ఆంగ్ల భాషపై పట్టు సాధిస్తే విద్యార్థులకు అదనపు అవకాశాలు లభిస్తాయి" అని కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 40రోజుల శిక్షణ కార్యక్రమం మే1 తో ముగిసిన సందర్భంగా, తన ఛాంబర్‌లో విద్యార్థులను అభినందిస్తూ ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థి ఎల్లప్పుడూ నిరంతర శోధన, సాధనతో ముందుకు సాగాలని సూచించారు. ఈ 40రోజుల శిక్షణలో కేవలం ఆంగ్లభాషపై మాత్రమే కాకుండా, వ్యక్తిత్వ వికాసంపై కూడా అవగాహన తరగతులు నిర్వహించారని తెలిపారు. శిక్షణ కార్యక్రమం తమకు ఎంతో ఉపయోగపడిందని విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.కవిత, కేశవ, రవీందర్, అన్వేషి తదితరులు పాల్గొన్నారు.

# బాల భరోసా కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహణ

## - మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జి. మల్లేశ్వరి

భూపాలపల్లి టౌన్, మే 1, ప్రభాతవార్త:



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని వంద పడకల ఆసుపత్రిలో 0 నుండి 5 సంవత్సరాల వరకు బాల బాలికల పౌష్టికాహారం, శారీరక మరియు మానసిక ఎదుగుదలపై అవగాహన కార్యక్రమాన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జి. మల్లేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా డిఎంహెచ్వో మధుసూదన్ హాజరై వారు మాట్లాడుతూ, నేటి బాలల ఆరోగ్యమే రేపటి వారి భవిష్యత్తుకు పునాది అని పేర్కొన్నారు. 0–5 సంవత్సరాల బాలల శారీరక, మానసిక అభివృద్ధిని తల్లిదండ్రులు నిరంతరం గమనించాలని, పోషకాహార లోపం లేదా అవయవాల అభివృద్ధిలో ఏవైనా సమస్యలు గమనించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. వంద పడకల ఆసుపత్రిలో బాలలకు అవసరమైన ఫిజియోథెరపీ, సైకాలజీ కౌన్సిలింగ్, స్పీచ్ థెరపీ వంటి సేవలు నిరంతరం అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా బాలలకు వినికిడి పరీక్షలు, సైకాలజీ కౌన్సిలింగ్, ఫిజియోథెరపీ మరియు జనరల్ ఫిజీషియన్ పరీక్షలు నిర్వహించినట్లు మల్లేశ్వరి గారు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు నాగరాణి, సాజిద్, కృష్ణ, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ గుర్రం తిరుపతి, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ అరుణ, సునీత, రజిత, ఏ అరుణ, అంగన్వాడి టీచర్లు ఆయాలు ఏ ఎన్ ఎమ్ లు, బాలల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..

# నీట్ -2026 పరీక్షలకు సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు

## జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

నీట్ (యుజీ)–2026 ప్రవేశ పరీక్షల సందర్భంగా జిల్లా పరీక్ష కేంద్రాల వద్ద శాంతి, భద్రతలు కాపాడేందుకు సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ (భారతీయ నాగరిక సురక్షా సంహిత–2023) అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. మే 3న జరిగే పరీక్ష రోజు మధ్యాహ్నం 12:00 గంటల నుంచి సాయంత్రం 7:00 గంటల వరకు పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ఈ నిబంధనలు కఠినంగా అమలవుతాయి. కీలక నిషేధాలుఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ప్రకటన ప్రకారం, పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఈ క్రింది కార్యకలాపాలు నిషేధించబడ్డాయన్నారు. ఐదుగురికి మించి గుంపులుగా నిలవడం, సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించడం. మైకులు, డీజేలు వాడటం, పరీక్ష సమయంలో ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ సెంటర్లు, స్టేషనరీ దుకాణాలు తెరవడం, అదనంగా, విద్యార్థులు పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వాచీలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లకూడదని సూచించారు. పరీక్ష కేంద్రాలు, భద్రతా ఏర్పాట్లు...జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయని, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, భద్రత కోసంపరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు, పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక పోలీస్ పెట్రోలింగ్ బృందాలు, అవాంఛనీయ సంఘటనలు నివారణకు నిఘా బృందాలు, ప్రజలకు విజ్ఞప్తిపరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరగేలా ప్రజలు, సంఘాల నాయకులు, తల్లిదండ్రులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా హెచ్చరించారు.




# మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగాలి

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు అధికారులకు సూచించారు. శుక్రవారం ఐడీఓసి కార్యాలయంలో మార్క్‌ఫెడ్, మార్కెటింగ్, రవాణా, సహకార, పౌర సరఫరాలు, సంస్థ, వ్యవసాయ తదితర శాఖల అధికారులతో మొక్కజొన్న కొనుగోలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో సుమారు 49175 హెక్టార్లలో మొక్కజొన్న సాగు జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు 3274 క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. మొత్తం 65,000 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాలని లక్ష ్యంగా పెట్టుకున్నట్లు స్పష్టం చేశారు. మొక్కజొన్న కొనుగోలుకు జిల్లాలో 7 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొనుగోలు తక్కువగా ఉండటంపై కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గోదాం, హమాలీలు, రవాణా సమస్యలు ఉన్నట్లు గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా, కొనుగోలు చేసిన మొక్కజొన్నను నిల్వ చేసేందుకు జిన్నింగ్ మిల్లులు తదితర గోదాంల సామర్థ్యంపై పూర్తి నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ కొనుగోలు చేసిన మొక్కజొన్న నిల్వ కోసం మండల వారీగా తహసీల్దారుల నుంచి నివేదికలు సేకరించనున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం మొక్కజొన్న ఉత్పత్తి అధికంగా వచ్చిన నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మార్క్ ఫెడ్ డిఎం శ్రీదేవి మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, ఆర్టీవో సందాని, సహకార అధికారి వాలియానాయక్, పౌర సరఫరాల డిఎం రాములు, పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్ వ్యవసాయ అధికారి బాబురావు, చిట్యాల మార్కెట్ కమిటి చైర్మన్ గుమ్మడి శ్రీదేవి పాల్గొన్నారు.

# విద్యుత్ తీగ తెగిపడి 6 ఎకరాల్లో మామిడి తోట దగ్ధం

## ఇల్లంద లో ఘోర ప్రమాదం

## దాదాపు 10 లక్షల రూపాయల ఆస్తి నష్టం

వర్ధన్నపేట/మే 01 ప్రభాత వార్త



11 కేవీ విద్యుత్ తీగ తెగిపడడంతో ఆరు ఎకరాల్లో విస్తరించి ఉన్న మామిడి తోట అగ్నికి ఆహుతైన ఘటన వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల ఇల్లంద గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఇల్లంద వ్యవసాయ మార్కెట్‌కు ఎదురుగా రైతు దేవేందర్ రావు అన్నదమ్ముల మామిడి తోట ఉంది తోట పై నుండి 11 కేవీ విద్యుత్ లైన్ వెళ్తోంది. ఇటీవల తోటలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు కోసం కాంట్రాక్టర్ విద్యుత్ స్తంభాలను నాటారు. అయితే, పాత 11 కేవీ వైరుకు అతి సమీపంలో కొత్త స్తంభాన్ని వేయడంతో, గాలికి వైరు స్తంభానికి రాపిడి గురై ఇన్సులేటర్ ఫెయిల్ అయ్యిందని దీనివల్ల వైరు తెగి నేరుగా తోటలో పడటంతో మంటలు చెలరేగాయి. సుమారు 6 ఎకరాల్లో ఉన్న మామిడి తోటలో 50 శాతం చెట్లు పూర్తిగా కాలిపోయాని రైతు దేవందర్ రావు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తోటలో ఏర్పాటు చేసిన డ్రిప్ ఇరిగేషన్ పైపులు కూడా మంటల్లో కాలి బూడిదయ్యాయి. కాంట్రాక్టర్ నిరక్ష ్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని, కనెక్షన్ ఇవ్వడంలో జాప్యం చేస్తూ స్తంభాలను అస్తవ్యస్తంగా నాటడం వల్లే వైరు తెగిందని, 11 కేవీ వైర్లకు కాసారం వెయ్యమని తెలిపిన వేయకుండా వెళ్లారని రైతు ఆవేదన తెలిపారు. గ్రామ సర్పంచ్ బేతి సాంబయ్యకు సమాచారం అందించగా, ఆయన వెంటనే గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంకర్‌ను పంపించి నీటిని స్ప్రే చేయించారు. మంటలు అదుపులోకి రాకపోవడంతో కరెంట్ అధికారులు సుమన్, విజయ్, రమేష్ , కానిస్టేబుల్ అనిల్ తో స్థానిక యువకులు పచ్చి కొమ్మలతో దాదాపు 3 గంటల పాటు శ్రమించి మంటలను ఆర్పివేసి, మిగతా తోట దెబ్బతినకుండా కాపాడారు. యువకులు బేతి ప్రసన్న, బొడ్డుపెల్లి శ్రీకాంత్, పరకాల నాగరాజు, సాయి తేజ, పిన్నింటి భరత్, కొందాటి అఖిల్, రాము, సమయస్ఫూర్తితో ఆలోచించి వెంటనే మంటలను అర్పాలని రంగంలోకి దిగి అర్పివేయడంతో గ్రామస్తులు అభినందించారు.

## ఇనుగుర్తిలో ఘనంగా కార్మిక దినోత్సవం

### సిఐటియు ఆధ్వర్యంలో ఎర్రజెండా పండు

*ఇనుగుర్తి, మే 1, ప్రభాతవార్త:*

ఇనుగుర్తి మండల కేంద్లంలో ని స్థానిక అంబేద్కర్ సెంటర్ లో సిఐటియు ఆధ్వర్యంలో మేడే సందర్భంగా కార్మిక దినోత్సవ వేడుకలను అత్యంత



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక లోకానికి చిహ్నామైన ఎర్రజెండాను నాయకులు ఆవిష్కరించి, సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... కార్మికుల హక్కుల కోసం, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సొప్పరి శీను, గ్రామ అధ్యక్షులు దుంపల రాజయ్య, కార్యదర్శి ఉత్తెపు శ్రీను, శ్రీరాం చందర్, వేముల బిక్షపతి, మట్టపల్లి అశోక్, సోమ శంకరయ్య, బూర శ్రీను, ముల్క లక్ష మ్ణ్, కలబోయిన రమేష్, సొప్పరి సంపత్, గుజ్జునూరి ప్రసాద్, దేవులపల్లి నాగయ్య స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలకు పోరాడుదాం

*గంగారం, మే 1, ప్రభాతవార్త*

మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడుదామని టియుసిఐ జిల్లా నాయకులు పూనెం రవికుమార్ అన్నారు.140 వ మేడే సందర్భంగా మండలంలోని పందెంలో టియూసిఐ



జెండాను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడాలని, 8 గంటల పని దినం అమలు చేయాలని, పనికి తగిన ప్రతిఫలం ఇవ్వాలని, పని స్థలాల్లో మెరుగైన పరిస్థితులు కావాలని, పెట్టుబడిదారుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన రోజే మే డే అని అన్నారు. కార్మిక వర్గంపై పెరుగుతున్న పనిభారానికి, పనిగంటల పెంపుకి, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిపి వర్కర్స్ యూనియన్ నాయకులు హైమద్ నరసయ్య హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు వసంతరావు, కాంతారావు సమ్మయ్య రవి శ్రీను ఈశ్వర్ సతీష్ సాయి సాగర్ లక్ష్మీ మ్రనారాయణ లక్ష మ్రయ్య పాల్గొన్నారు.

## తునికిఆకు కట్ట ధర నిర్ణయం

*గంగారం మే 01,ప్రభాతవార్త*

గంగారం మండల పరిధిలో తునికాకు సేకరణ ధరలపై గత కొద్ది రోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు ప్రజాప్రతినిధులు, సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీల నాయకుల చొరవతో ఎట్టకేలకు, శుక్రవారం తెరపడింది,ఏప్రిల్ 23న బూర్క వెంకటయ్య అధ్యక్షతన జరిగిన కీలక సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు పుల్లన్న, సూర్యం , స్థానిక ప్రజా ప్రతినిధులు కాంట్రాక్టర్లతో సుదీర్ఘ చర్చలు జరిపి ఈ సందర్భంగా గత నెల 18న కాచనపల్లిలో జరిగిన తీర్మానాన్ని అమలు చేయాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు,దీని ప్రకారం, 2026 సంవత్సరానికి గాను 50 ఆకుల కట్టకు ప్రభుత్వం నిర్ణయించిన రూ.3.40కి అదనంగా 2 పైసలు కలిపి, మొత్తం 3.42, రూ పాయలు చెల్లించాలని కాంట్రాక్టర్లు అంగీకరించారు. అలాగే మిగతా పనుల వేతనాన్ని గత ఏడాదితో పోలిస్తే 10శాతం పెంచి, 403 రూ గా ఖరారు చేశారు. వీటితో పాటు ఓటాయి, కామరాం పందెం, చింతగూడెం, మర్రిగూడెం, పునుగొండ్ల, మడగూడెం యూనిట్లకు కళ్లదారి కమిషన్, 190.05,రూ ఎల్తా ఖర్చులు రూ. 96.62, భర్తీకి రూ. 115.35 రేట్లను అమలు చేయాలని స్పష్టం చేశారు. కార్మికుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, ప్రమాద సమయాల్లో తక్షణ వైద్యం కోసం వాహన సదుపాయం కల్పించాలని మరియు ప్రభుత్వ ఇన్సూరెన్స్‌ను విధిగా అమలు చేయాలని ఈ సమావేశంలో నాయకులు తుది నిర్ణయం తీసుకున్నారు. ఈ ఏకగ్రీవ తీర్మానంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు పుల్లన్న సూర్యమన్న బుర్క వెంకన్న సర్పంచులు జజ్జరీ రాము సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నముప్పారంలో ఘనంగా మే డే వేడుకలు

*ఇనుగుర్తి, మే 1, ప్రభాతవార్త:*

ఇనుగుర్తి మండలం చిన్నముప్పారం స్థానిక రాజీవ్ సెంటర్‌లో శుక్రవారం నాడు అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. చికాగో వీధుల్లో ఎనిమిది గంటల పనిదినం కోసం కార్మికులు చేసిన పోరాటాన్ని, వారి త్యాగాలను వక్తలు ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. నిజాం నిరంకుశ పాలనపై సాయుధ పోరాటం చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు పిట్టల మంగయ్య చిత్రపటానికి ఆయన మనవళ్లు సురేష్, నరేష్, రాజేష్,



అలాగే మరో వీరయోధుడు ఠాకూర్ నర్సింగ్ చిత్రపటానికి ఆయన కుమారులు ప్రతాప్ సింగ్, భగవాన్ సింగ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశాభివృద్ధిలో కార్మికులదే కీలక పాత్ర అని, వారి శ్రమకు తగిన గుర్తింపు, హక్కుల రక్షణే మే డే అసలు లక్ష యమని బీజేపీ జిల్లా నాయకులు బోగ అనిల్, రాయిలి భవాని శేఖర్ తదితరులు ఉద్ఘాటించారు. అనంతరం కార్మిక నేతలు ఎల్లబోయిన కనకయ్య, ముంజంపెల్లి వెంకన్న, రామచంద్రు, దాసరి వెంకన్న తదితరులు ఎర్రజెండాను ఆవిష్కరించి కార్మిక ఐక్యత వర్ధిల్లాలని నినదించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మల్లం ఐలయ్య, ప్రముఖ నాయకులు కాలేరు శివాజీ, కదిరె జగన్, గుండా వెంకన్న, రాయిలి గంగాధర్ పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

*కొత్తగూడ, మే 1, ప్రభాత వార్త*

కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని టి యు సి ఐ జిల్లా నాయకులు ల్యాదల్ల రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రపంచ కార్మికుల 140 మేడే దినోత్సవం సందర్భంగా కొత్తగూడ కేంద్రలోని ఓటాయి గ్రామంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి మ్ర పథకం పేరుతో ఆటో డ్రైవర్లకు అన్యాయం చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.12000 చెల్లిస్తామన్న హామీని వెంటనే అమలుచేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఉచిత బస్ పెట్టడం వల్ల ఆటో కార్మికులు అనేక రకాలుగా ఆర్థిక ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారని తెలిపారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు12,000 ఇస్తామన్నా హామీ ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కంగాల పాపన్న, ఓటాయి గ్రామ సర్పంచ్ గట్టి రాములు, హమాలి సంఘం అధ్యక్షులు నీరటి నరసయ్య నాయకులు చేలకలపల్లి మురళి, గట్టి నాగరాజు, బుగ్గల సురేష్, గ్రామ పెద్దలు సోమిరెడ్డి, వల్లేపు రమేష్, సైదులు, ల్యాదల్ల సోమ నర్సయ్య, చంద్రమోళి అచ్చ, హా, ఐలేశ, వసంతరావు, మల్లికార్జున్, రాజు, జ్ఞానేందర్, యాకయ్య పాల్గొన్నారు.

## సివిల్ సప్లై లో ఘనంగామే డే వేడుకలు

*.చిట్యాల, మే 1 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని సివిల్ సప్లై హమాలి కార్మికులు ఏఐటియుసి ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు . కార్యక్రమంలో భాగంగా ఏఐటియుసి జెండా హమాలి మేస్త్రి సరిగోమ్ముల సురేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం లోని ప్రతి వస్తువును, మానవాళికి అవసరమైన ఆహార పదార్థాలను సరఫ రా చేస్తూ ప్రతి వస్తువును అందుబాటులోకి హమాలీలు తీసుకు వస్తు



న్నారని తెలిపారు. నిరంతరం శ్రమిస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరి ంచడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు గుర్రం నరసయ్య, కట్కూరి కుమార్ స్వామి, బండారి మధుకర్, శీల పాక నాగరాజు, కట్కూరి శ్రీనివాస్, బోట్ల సారంగం, బోయన కిరణ్, గుర్రం నాగేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాన్ని త్వరలో ప్రారంభిస్తాం

*కొత్తగూడ, మే 1, ప్రభాత వార్త*

మండల కేంద్రంలో సోషల్ వెల్ఫేర్ వసతి గృహాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు తెలిపారు. మండల కేంద్రంలో శిధిలావస్థలో ఉన్న సోషల్ వెల్ఫేర్ వసతి గృహాన్ని శుక్రవారం ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొన్ని అనివార్య కారణాలవల్ల సోషల్ వెల్ఫేర్ వసతి గృహం



2012లో మూత పడిందని దీంతో వసతి గృహ భవనాలు శిథిల దశకు చేరుకున్నాయన్నారు. వాటిని తొలగించి నూతన నిర్మాణాలు చేపట్టేంతవరకు వేరే దగ్గర ఈ విద్యా సంవత్సరం నుండి వసతి గృహాన్ని ప్రారంభిస్తామన్నారు. కొత్తగూడ,గంగారం ఏజెన్సీ మండలాల్లోని పేద విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు మూత పడిన వసతి గృహాన్ని పునః ప్రారంభించి విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామన్నారు. అయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల, బ్లాక్ అధ్యక్షులు వజ్జ సారయ్య, సుంకరబోయిన మొగిలి, జిల్లా కార్యదర్శి బానోత్ రూప్ సింగ్, మండల అధికార ప్రతినిధి ఇరుప రాజేశ్వర్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రాజం సారంగం, మాజీ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయినేని ప్రశాంత్ రెడ్డి, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లెపు రంజిత్, యూత్ కాంగ్రెస్ మండల నాయకుడు యాదగిరి కిరణ్ కుమార్, నేతకాని మహర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పశువుల గట్టయ్య, ఏజెన్సీ దళిత కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు జిమ్మిడి వెంకన్న పాల్గొన్నారు.

## 12 ఎకరాల్లో కాలిన మొక్కజొన్న పంట.....

*మొగుళ్లపల్లి, ప్రభాతవార్త మే 01:*

ప్రమాదవశత్తు మొక్క జొన్న పంట 12 ఎకరాల్లో కాలిన సంఘటన మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం ప్రమాదవశాత్తు మంటలు అంటుకోని దాదాపు 12 ఎకరాల్లో మొక్క జొన్న పంట కాలిపోయింది. ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను ఆర్పింది. పెద్ద ఎత్తున పంట నష్టం వాటిల్లిందని ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు వేడుకున్నారు. సంఘటన స్థలాన్ని తహసిల్దార్ సునిత, ఎంపిడివో సురేందర్,ఆరా ఐ శివరామకృష్ణ సందర్శించి వివరాలను అడిగి తెలుకున్నారు.కాలిపోయిన మొక్కజొన్న పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే ..మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో కూసు కొమురయ్య, గోనె శ్రీనివాస్, మొర్రి ఐలయ్య. పిండి దేవేందర్, నల్ల బుచ్చి రెడ్డి, నల్ల రాములు చెందిన సుమారు 12 ఎకరాల మొక్కజొన్న చేను కాలిపోయింది. విషయం తెలుసుకున్న భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు కె హుటాహుటిన ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చేరుకొని పంట చేసులోకి వెళ్లి రైతులతో మాట్లాడారు. జరిగిన సంఘటనను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందించుటకు నా వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. వేసవికాలంలో రైతులు తమ పంటల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఎమ్మార్వో, ఎంపీడీవో, వ్యవసాయశాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు రైతులు ఉన్నారు...



## రోడ్డున పడ్డ ఆర్టీసీ ఔట్సోర్సింగ్ కార్మికులు

**మే 01, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:వరంగల్ రీజియన్ లో అవుట్సోర్సింగ్ డ్రైవర్ లుగా మార్చి ఒకటవ తేదీన సుమారు 114 మంది డ్రైవర్లు ను రిక్రూట్మెంట్ చేసి, వారికి మెడికల్ చేసి ట్రైనింగ్ ఇచ్చి విధుల్లోకి తీసుకోకపోవడంతో దిక్కుతోచని స్థితిలో డ్రైవర్ల పరిస్థితి ఏర్పడింది. కొంతమంది డ్రైవర్లు దూర ప్రాంతాల నుండి వచ్చి ఎలాటైన డిపోలకి సమీపంలో భార్యా పిల్లలతో ఇల్లు కిరాయికి తీసుకొని నివాసం ఏర్పరచుకున్నారు. తెచ్చిన డబ్బులు అయిపోవడంతో అటు ఉద్యోగం లేక ఇటు వేరే పని చేయలేక రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది. వాస్తవంగా మార్చి నెలలో వరంగల్ రీజియన్ నుండి అదిలాబాద్ కి ట్రాన్స్ఫర్ అయిన రీజినల్ మేనేజర్ డి. విజయభాను ఆధ్వర్యంలో ఒక కమిటీ కూర్చొని అన్ని డిపోలో ఎంత అవసరం ఉందో అవసరం మేరకు రిక్రూట్మెంట్ చేశామని అప్పుడు చెప్పడం జరిగింది. వారికి ట్రైనింగు, మెడికల్ అయిపోయిన తర్వాత విధులకు పంపే సమయంలో విజయభాను అదిలాబాద్ రీజియన్ కు ట్రాన్స్ఫర్ అవ్వడంతో వారి పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది. నూతనంగా వచ్చిన రీజినల్ మేనేజర్ భవానీప్రసాద్ ని ప్రభాతవార్త అట్టి డ్రైవర్ల విషయం అడుగగా రీజియన్ లోని తొమ్మిది డిపోలలో ఏ డిపోలో ఎంత అవసరం ఉందో పరిశీలిస్తున్నామని, త్వరలోనే అవసరం మేరకు విధుల్లోకి తీసుకుంటామని భవాని ప్రసాద్ ప్రభాతవార్తకు తెలియజేశారు. గత రీజినల్ మేనేజర్ అన్ని డిపోలలో ఎక్కడెంత అవసరం ఉందో వెరిఫై చేసిన అనంతరమే రిక్రూట్మెంట్ జరిగిందని, ట్రైనింగు, మెడికల్ కూడా అయ్యాయని, కానీ ఆర్డర్ ఇచ్చే సమయంలో రీజినల్ మేనేజర్ విజయభాను బదిలీ అవడం నూతనంగా భవాని ప్రసాద్ రావడం తో వారి రిక్రూట్మెంట్ ఆగిపోయినట్లు ప్రభాతవార్తకు తెలియజేశారు. అయితే నూతనంగా వచ్చిన రీజనల్ మేనేజర్ భవాని ప్రసాద్ ఆర్టీసీ సమ్మె సమయములో రిక్రూట్మెంట్ అయిన 114 మందిలో 51 మందికి 22. 04. 2026 నుండి 30. 04. 2026 వరకు ఆర్డర్ ఇచ్చి తిరిగి మే ఒకటి నుంచి నిలిపివేయమని డిపో మేనేజర్లకు రీజినల్ మేనేజర్ భవాని ప్రసాద్ ఆర్డర్ ఇవ్వడంతో డ్రైవర్లను నిలుపుదల చేశారు. సమ్మె సందర్భములో విధులు నిర్వహించిన 51 మంది కూడా సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికుల నుండి తిట్లు తిన్నామని అనేక ఇబ్బందులు గురయ్యామని అయినా కూడా విధులు నిర్వహించమని అన్నారు. ఈ విధంగా రిక్రూట్మెంట్ ఎందుకు చేసుకోవాలి? ఎందుకు నిలిపివేయాలి? అని అధికారులను అడగలేక తమలో తామే బాధ పడుతున్నామని అన్నారు. గత ఆర్ఎం క్షుణ్ణంగా పరిశీలించే ఎంత అవసరమో అంత మందినే రిక్రూట్మెంట్ చేయడం జరిగిందని, కానీ కొత్త ఆర్ఎం విధుల్లోకి తీసుకోకుండా ఆపివేయడంతో రోడ్డున పడ్డామని, ఈఎంఐ లు కట్టలేక నానా ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే పై అధికారులు, ప్రభుత్వం స్పందించి తమను విధుల్లోకి తీసుకోవాలని వారు తెలియజేశారు

## కార్మికుల హక్కుల రక్షణ కోసం పోరాడుదాం

**ఏప్రిల్ 01, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



హనుమకొండ మర్కజీ పాఠశాల ప్రాంతంలో నిర్వహించిన మేడే ఉత్సవాల్లో హనుమకొండ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొని జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కార్మికులు వారి హక్కులను పోరాడి సాధించుకున్నారు. ప్రస్తుతం కార్మికుల హక్కులు ప్రమాదంలో పడి ఉన్నాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని విమర్శించారు. పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకుండా నాలుగు నల్ల చట్టాలను తీసుకొచ్చి కార్మికులకు అన్యాయాన్ని చేసే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. రాజ్యాంగంలో కార్మికుల కోసం ఉద్దేశించిన కనీసం పని గంటలు, పీఎఫ్, ఈఎస్ఐ వంటి కనీసం సౌకర్యాలు కార్మికులకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ స్ఫూర్తితో సంఘటిత, అసంఘటిత రంగంలోని కార్మికులు ఏకమై హక్కుల రక్షణ కోసం పోరాడాలని సూచించారు. భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగంలో ఆధ్వర్యంలో మే నెల మొత్తం కార్మిక చైతన్య మాసం పేరిట కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ప్రకటించారు. కార్మికుల పక్షాన పోరాడుతాం మేడే కార్యక్రవ ంంల ో భాగ ంగా బాలసముద్రంలోని నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## కార్మిక వేడుకల్లో ఎమ్మెల్యే నాయిని

**నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన వేడుకలకు హాజరైన ఎమ్మెల్యేకార్మికులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యేగతంలో కార్మికుల పక్షాన నిలబడని రాజకీయ పార్టీలు ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నాయిమే 01, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**



:అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నియోజకవర్గ పరిధిలో పలు ప్రాంతాలు పాల్గొంటూ కార్మిక జెండా ఎగురవేశారు. మొదటగా ఆర్టీసీ కార్మికులు ఆధ్వర్యంలో వరంగల్ 1 డిపో లో ఏర్పాటు చేసిన వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి సంసిద్ధంగా ఉండాలని సమ్మె సందర్భంలో శంకర్ గౌడ్ మరణం అందర్నీ బాధించిందని అన్నారు సమస్యల పరిష్కారానికి ఆత్మహత్యలు చేసుకోవద్దని కార్మికులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డిపో మేనేజర్ అర్పిత తో పాటు కార్మిక సంఘ నాయకులు ఎం. శ్రీనివాస్, సి హెచ్ ఆర్ చందర్, సజ్జన్ నాయక్, ఎల్లయ్య, బట్టు స్వామి, ఎస్ ఆర్ కుమార్ తదితలతో పాటు అనేక మంది కార్మికులు పాల్గొన్నారు. తరువాత హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో నిర్వహించిన మే డే వేడుకలలో కాంగ్రెస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రాంరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ గార్లతో కలిసి పాల్గొన్నారు. అనంతరం వడ్డేపల్లి చెరువు ప్రాంతంలో ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన మే డే వేడుకలో హాజరై జెండా ఆవిష్కరించారు. తదనంతరం కాజీపేట 47 వ డివిజన్ పరిధిలో అల్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్మిక దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఇటీవల ఆర్టీసీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం వేగంగా స్పందించి మంత్రివర్గ సమావేశం ద్వారా పరిష్కార చర్యలు చేపట్టిందని గుర్తు చేశారు. ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మరణాన్ని కొంతమంది రాజకీయ పార్టీలు స్వార్థ ప్రయోజనాల కోసం వినియోగించుకున్నాయని విమర్శించిన ఎమ్మెల్యే, ఆ కుటుంబానికి నిజమైన అండగా నిలిచింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి కార్మికుడికి అండగా ఉంటానని హామీ ఇచ్చిన ఆయన, కష్టకాలంలో ఒక సోదరుడిలా పక్కన ఉంటానన్నారు. కాజీపేట ప్రాంత కార్మికుల కోసం భవన నిర్మాణానికి ఇప్పటికే స్థలం కేటాయించినట్లు తెలిపారు. అదనంగా ఎస్ డి ఎఫ్ నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేసి భవన నిర్మాణానికి సహకరిస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమాల్లో వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## దత్తత సహాయ కేంద్రంపై అవగాహన కార్యక్రమం

**హాలియా,ప్రభాతవార్త, మే 1:**

ప్రజా పాలన ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హాలియా బస్టాండ్ లో మహిళా శిశు సంక్షేమ వారి ఆధ్వర్యంలో దత్తత సహాయ కేంద్రం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల సంక్షేమ సమితి చైర్మన్ చింత కృష్ణ మాట్లాడుతూ పిల్లలు లేని తల్లిదండ్రులు ఎవరైనా ఉంటే మిషన్ వాత్సల్య పథకం కింద పిల్లలను దత్తత స్వీకరణకు పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు. తీసుకోవాలనుకున్నవారు ఐసిడిఎస్ సిడిపిఓకి, డిసిపియుకు, చైల్డ్ హెల్ప్ లైన్ వన్ జీరో నైన్ ఎయిట్ కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి కే గణేష్ ,ఆర్టీసీ కంట్రోలర్, ఐసిడిఎస్ అనుముల ప్రాజెక్ట్ సిడిపిఓ విజయలక్ష్మి ్మ, ఏసీడీపీఓ సువర్ణ, సూపర్వైజర్ రమాదేవి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ మహేష్,అంగన్వాడీ టీచర్స్, కిశోర బాలికలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు దోచుకుంటున్నారని, వారి సమస్యలు పరిష్కరించుటలో నిరక్ష ్య ధోరణి అవ

## 4 లేబర్ కోడ్ ల రద్దుకై మేడే స్ఫూర్తితో పోరాడుదాం

**మే 01, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:140వ మే డే ను పురస్కరించుకొని హోటల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో హనుమకొండ లోని అశోక హోటల్ ముందు మే డే జెండాను సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ ఎగరవేశారు ,ఈ సందర్భంగా రాగుల రమేష్ మాట్లాడుతూ......కేంద్రంలోని మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం అధికారానికి వచ్చిన 2014 నుండి నేటి వరకు కార్మిక వ్యతిరేక విధానాలను నిస్సిగ్గుగా అమలు చేస్తున్నది, కార్పొరేట్ల ప్రయోజనాల కోసం వంద సంవత్సరాల క్రితం బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 24చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ లను తీసుకొచ్చింది. ప్రపంచ కార్మిక వర్గంతో పాటు భారత కార్మిక వర్గం ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న 8 గంటల పని విధానం, సమ్మె హక్కులను కార్మికులను అవసరాలను అనుగుణంగా జీతభత్యాలు సంక్షేమ పథకాలు లాంటివి కోల్పోవాల్సి వస్తున్నది, కార్మిక చట్టాల స్థానంలో లేబర్ కోడ్ వచ్చాయి , మళ్ళీ బ్రిటిష్ కాలం నాటి ఆటవిక పరిస్థితులు తలెత్తుతున్నాయి, ఆనాడు 8 గంటల పని కోసం ఏదైతే 1886 చికాకు అమరవీరుల త్యాగాల స్ఫూర్తిగా తీసుకొని మళ్ళీ 140వ మేడే స్ఫూర్తితో ఐక్య పోరాటాల కు హోటల్ కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో హోటల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శనిగరపు సంపత్, శ్రీధర్ యాదవ్, రఘు, జి నాగరాజు, లక్ష్మణ్ భాస్కర్, కొమురయ్య శ్రీను రాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతి పూలే గురుకుల ఇంటర్ అడ్మిషన్లు

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త**

మే 1 202627 విద్యా సంవత్సరానికి మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బిసి గురుకుల జూనియర్ కళాశాలల్లో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తు ప్రక్రియ చివరి దశకు చేరుకుంది. నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లా ఆర్ సి ఓశ్రీమతి స్వప్న గారి ఆదేశాల మేరకు నాగార్జునసాగర్ పరిసర ప్రాంతాల విద్యార్థులకు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఎంపీసీ బైపిసి సీఈసీ ఎం ఇ సి కోర్సుల్లో ప్రవేశాలకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఇంగ్లీష్ మీడియం బోధన, ఉచిత వసతి, పౌష్టికాహారం..తో పాటు విద్యార్థుల్లో నైపుణ్యత పెంపొందించేందుకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం ఈ గురుకులాల ప్రత్యేకత అని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఇది గొప్ప అవకాశం అన్నారు.

## ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని తగ్గించాలి

**హాలియా, ప్రభాతవార్త, మే 1:**

ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడే ఆవశ్యకత ప్రతి ఒక్కరు మీద ఉన్నదని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం హాలియా మున్సిపల్ కార్యాలయంలో వీధి వ్యాపారులకు, తోపుడు బండ్ల యజమానులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ వేరువేరుగా తడి చెత్త పొడి చెత్తగా చేసి మున్సిపల్ వాహనానికి అందించాలని అన్నారు. ఎస్సైసాయి ప్రశాంత్ మాట్లాడుతూ వీధి వ్యాపారం చేసుకునే తోపుడు బండ్లు వారు సాగర్ రోడ్డు మిర్యాలగూడ రోడ్ జంక్షన్ లలో ట్రాఫిక్కు విఘాతం కలిగించే విధంగా బండ్లను రోడ్లమీద ఉంచి వ్యాపారం చేసి ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తూ వివిధ రకాల యాక్సిడెంట్లకు కారణమ వుతున్న తోపుడుబండ్ల వ్యాపారం చేసుకునేవారు మీ యొక్క దుకాణ సముదాయాలను మార్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్, దేపావత్ ప్రసాద్ నాయక్, ఎడవల్లి రంజిత్, ఐ ఎన్ టి సి అధ్యక్షులు అన్వర్ దిన్, పుర ప్రముఖులు, తోపుడుబండ్ల వ్యాపారస్తులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## సెల్ఫ్ ఎన్యూమరేషన్ ద్వారా ఇండ్ల గణనలో ప్రజలు భాగస్వాములు కావాలి

**సూర్యాపేట, మే 1(ప్రభాత వార్త)**

:తెలంగాణలో తొలిసారిగా ఆన్లైన్ విధానంలో నిర్వహిస్తున్న ఇండ్ల గణనలో భాగంగా సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియలో ప్రజలు చురుకుగా పాల్గొనాలని మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. హన్మంత రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణలో మొట్టమొదటిసారిగా ఆన్లైన్ పద్ధతిలో జనాభా గణన ప్రారంభమవుతున్న నేపథ్యంలో, ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియ కొనసాగుతుందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. పట్టణ ప్రజలు, పుర ప్రముఖులు అందరూ ఇంటర్నెట్ ద్వారా లాగిన్ అయి సెన్సస్ అధికారిక వెబ్సైట్ లో సరైన వివరాలను నమోదు చేసి సెన్సస్ 2027ను విజయవంతం చేయాలని కోరారు. ప్రజలు స్వయంగా తమ వివరాలను నమోదు చేయడం ద్వారా గణన ప్రక్రియ మరింత పారదర్శకంగా, వేగవంతంగా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి మున్సిపల్ సిబ్బందిటీఎరెం, తదితరులు పాల్గొన్నారు

# బాలల ఆరోగ్యానికి బాల భరోసా శ్రీకారం.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, మే 1:



ఆరోగ్య తెలంగాణ నిర్మాణమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ముందస్తు ఆరోగ్య పరీక్షల ద్వారా చిన్నారులను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే బాల భరోసా కార్యక్రమం ఉద్దేశ్యమని రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా సంక్షేమ అధికారిణి ఈ.పి. ప్రేమలత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆరు సంవత్సరాల లోపు పిల్లల్లో పుట్టుకతో వచ్చే శారీరక, మానసిక లోపాలను ముందుగానే గుర్తించేందుకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమస్యలను తొందరగా గుర్తిస్తే సమయానికి చికిత్స అందించి పిల్లలకు ఆరోగ్యవంతమైన జీవితం కల్పించవచ్చన్నారు. జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల ద్వారా వేలాది మంది పిల్లలను గుర్తించి, స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రమాద స్థాయిలో ఉన్న పిల్లలకు ప్రత్యేక వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన చిన్నారులకు ప్రత్యేక వైద్య బృందాల ద్వారా పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. ప్రజలు తమ పరిసరాల్లో సమస్యలతో ఉన్న చిన్నారులను గుర్తించి ఈ కార్యక్రమం ద్వారా వారికి సహాయం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ హేమచల లక్ష్మీ నృరసింహ స్వామి వారి కళ్యాణం

## మహోత్సవానికి హాజరైన రాష్ట్ర ధనసరి సీతక్క





**మంగపేట మే1, ప్రభాతవార్త.** మంగపేట మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణం శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామి వారికీ ముత్యాల తలంబ్రాలతో పాటుగా పట్టు వస్త్రాలు అందజేశారు. శుక్రవారం రోజున ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు గ్రామం లో క్రీస్తు శకం ఆరవదశబ్దం లో స్వయంభుగా వెలసిన శ్రీ హేమాచల లక్ష్మీ నృరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈనాడు జరిగిన స్వామి వారి కళ్యాణం కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు గౌరవనీయులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క హాజరవ్వగా దేవస్థాన ఈవోతో పాటుగా ఆలయ అర్చక సిబ్బంది పూర్వకుంభంతో స్వాగతం పలకగా అభిజిత్ లగ్నమందు స్వామి కళ్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామివారికి ముత్యాల తలంబ్రాలతో పాటుగా పట్టు వస్త్రాలను అందజేశారు, ఈ సందర్భంగా స్వామి వారి దర్శనం అనంతరం వారి చరిత్ర ను విశిష్టతను వివరించి శేష వస్త్రమును అందజేసిన అర్చక సిబ్బంది ఈ కార్యక్రమంలో. ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ ,జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకెన్, ఐ టీ డి ఎ పి ఓ ఏటూరునాగారం లెనిన్ వత్సల్ ,జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి, ఆర్ డి ఓ ములుగు వెంకటేష్, ఎ ఎస్ పి ఏటూరునాగారం మనన్ బట్ ,రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య తహసీల్దార్ తోట రవీందర్ మల్లూరు దేవస్థానం ఏవో విరస్వామి, అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. గాంధీనగర్ గ్రామస్తులు మల్లూరు గుట్టకు వచ్చిన భక్తులకు సుమారు 6వేల మంది అన్నదాన కార్యక్రమం నిర్వాహించారు.

# మహిళలు అక్షరాస్యులై స్వావలంబన సాధించాలి.

## మున్సిపల్ చైర్ పర్సన్ చింతనిప్పుల చంద్రకళ.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,మే 1:** ఆర్థిక వ్యవహారాల నిర్వహణకు మహిళలు అక్షరాస్యులై స్వావలంబన సాధించాలని మున్సిపల్ చైర్పర్సన్ చింత నిప్పుల చంద్రకళ సూచించారు. శుక్రవారం ములుగు మున్సిపాలిటీ కార్యాలయంలో మెప్మా ఏడీఎంసీ వహీదా అధ్యక్షతన ఎస్ఎల్ఎఫ్ ఆర్పీలకు "ఉల్లాస్"పై నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ చైర్పర్సన్ ఆసియా షాహిన్తో కలిసి మాట్లాడుతూ, మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే ఉల్లాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్పించడమే ఉల్లాస్ లక్ష్యమని పేర్కొన్నారు. మెప్మా ఏడీఎంసీ వహీదా మాట్లాడుతూ, ఎస్ఎల్ఎఫ్ పరిధిలో 160 మంది నిరక్షరాస్య మహిళలను గుర్తించి, ప్రతి పది మందికి ఒక వాలంటీర్ ద్వారా విద్యాభ్యాసం అందించనున్నట్లు తెలిపారు. సిఆర్పీలు పద్మ, రమాదేవి ఉల్లాస్పై అవగాహన శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో టీఎల్ఎఫ్ అధ్యక్షురాలు అమీనా సుల్తానా, కార్యదర్శి జరీనా, ఎస్ఎల్ఎఫ్ సభ్యులు మాధవి, శ్వేత, స్రవంతి, సౌజన్య, అనుష, లావణ్య, లక్ష్మి, వనజ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా నాంచారమ్మ జాతర

## హాజరైన మంత్రి సీతక్క, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

## వేలాదిగా తరలివచ్చిన భక్తజనం...





**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామానుజాపూర్ గ్రామ పంట పొలాల మధ్య ఉన్న ఎరుకల నాంచారమ్మ జాతర శుక్రవారం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. వేలాదిగా తరలివచ్చిన ఎరుకల కులస్తులు, భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ములుగు ఎమ్మెల్యే, రాష్ట్ర పంచాయతీ రాజ్ ,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క), భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావులు హాజరయ్యారు. సంతోష చార్యులు, నరసింహచార్యుల ఆధ్వర్యంలో నాంచారమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ.. ఎరుకల నాంచారమ్మ జాతర సందర్భంగా ఎరుకల సోదరీ సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. జాతర అభివృద్ధికి, ఇక్కడికి వచ్చే భక్తుల కోసం, రోడ్ల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసేలా కృషి చేస్తానన్నారు. నాంచారమ్మ తల్లి చల్లని చూపులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. సంప్రదాయం ఉట్టిపడేలా జాతర నిర్వహణ... ఎరుకల కులస్తుల ప్రత్యేక వేషధారణలు, నాంచారమ్మ తల్లి రూపంలోని మహిళలు, పిల్లలు జాతరలో ప్రత్యేకంగా కనిపించారు. సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా జాతరను తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉత్సవ కమిటీ చైర్మన్ పల్లకొండ భాస్కర్ ఈసారి జాతరను వైవిధ్యంగా నిర్వహించేలా ప్రత్యేక చొరవ తీసుకున్నారు. జాతరలో పలువురు రాజకీయ నాయకులు, అధికారులు స్వచ్ఛందంగా భక్తుల కోసం తాగునీటి వసతి, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు సహకరించారు. జాతరలో ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. పెరుగుతున్న భక్తుల రద్దీ దృష్ట్యా వచ్చే ఏడాది మరిన్ని సౌకర్యాలు కల్పించేలా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు కోరారు. లోకిని అంజని అరవింద శివ, పాలకుర్తి నారాయణ, పాలకుర్తి సౌదలయ్య అన్నదానం నిర్వహించగా , ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ త్రాగునీటి సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, సర్పంచ్ పెండ్యాలఅశోక్, మండల పార్టీ అధ్యక్షుడు చెన్నోజు సూర్య నారాయణ, వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్, తహసీల్దార్ గిరిబాబు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుధాకర్, జిపిఓ సునీత, పంచాయతీ కార్యదర్శి రజనీకాంత్, బుర్ర సమ్మయ్య, పిట్టల ఐలుస్వామి, ములుగు జిల్లా అధ్యక్షుడు కేతిరి బిక్షపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లకొండ ఎల్లస్వామి, జిల్లాకోశాధికారి పాలకుర్తి సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనేటి రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూతాటి రవికుమార్, ఎరుకల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ సదానందం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేతిరి రాజశేఖర్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మనుపాటి రమేష్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కూతాటి శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు దుగ్యాల బాపు, భూపాలపల్లి జిల్లా కన్వీనర్ అంగిడి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# మే డే పోరాట స్ఫూర్తి తో కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలను గద్దె దింపాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి దావూద్

**ప్రభాతవార్త ఏటూరు నాగారం మే 1:** మే డే పోరాట స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలను గద్దె దింపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి దావూద్ అన్నారు . సీఐటీయూ ఆధ్వర్యంలో ఏటూరు నాగారం మండలం కేంద్రం లోని సిపిఎం పార్టీ కార్యాలయం, వై జంక్షన్, ప్రభుత్వ హాస్పిటల్ తోపాటు మండలం లోని వివిధ గ్రామలలో శుక్రవారం మేడే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చిటమట రమేష్ అధ్యక్షతన నిర్వహించిన మేడే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి దావూద్ హాజరై మాట్లాడుతూ కార్మికుల పోరాటాల్లో నుంచి పుట్టింది మేడే అని ,సర్వసంపదలు సృష్టించేది శ్రామిక వర్గం శ్రమ జీవులు కార్మికులే అని కొనియాడారు. ప్రపంచ వ్యాప్తంగా 8 గంటల పని హక్కు కోసం ఆనాటి ప్రభుత్వాల మెడలు వంచి పని గంటల హక్కు సాధించారు. తమ హక్కుల సాధన కోసం వేలాదిమంది ప్రాణాలర్పించారని ,1886 మే1వ తేదీన చికాగో నగరంలో చిందిన కార్మికుల ఎర్రని రక్తపు మడుగులో నుండి పుట్టిన జెండా ఈ ఎర్ర జెండా ఎంతో మంది కార్మికుల ప్రాణ బలిధానాల నుండి కార్మికుల సాధించుకున్న హక్కులను కాలారస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక పెట్టుబడి దారి సామ్రాజ్యవాద నియంత నిరంకుశత్వ పాలకులను గద్దెదించాలని వారి విధానాలవల్ల కార్మికులు చాలా రకాల దోపిడీకి గురి అవుతున్నారని అన్నారు. పెట్టుబడిదారులకు ప్రయోజనం చేకూరెలా పనిగంటల సమయాన్ని 8 గంటల నుండి 12గంటలకు పెంచడం కనీస వేతనం లేకపోవడం ఉద్యోగం ఆరోగ్య భద్రత లేకుండా సంఘంగా ఉండే హక్కు లేకుండా కార్మికుల చట్టాలను రద్దు చేస్తూ లేబర్ కోడ్స్ తీసుకువస్తే కార్మికులకు భద్రత లేకుండా పోతుందని విమర్శించారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేస్తూ తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేసి పాత చట్టాలనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల కార్మికుల ఆగ్రహానికి ప్రభుత్వాలు పతనం కాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్ రవి, సిపిఎం పార్టీ మరియు సిఐటియు కార్మిక సంఘం నాయకులు వసంత నాగయ్య, రమేష్, బాలోజు రమేష్ .కొండల్. సర్వర్. నర్సింగరావు. రమణయ్య. పి కృష్ణ. గౌస్. ఏరియా హాస్పిటల్ డాక్టర్ సుష్మా, స్టాఫ్ నర్స్ నాగదేవి, శారద, వెంకటేశ్వర్లు, హాస్పటల్ సిబ్బంది నర్సింహా రావు, గంగాధర్, సునిల్, తో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## మేడే వేడుకలు:కార్మిక చైతన్యానికి ప్రతీక

కమలాపూర్: ప్రభాతవార్త.

.ప్రపంచ కార్మికుల పండుగ మేడేను కమలాపూర్ మండల వ్యాప్తంగా కార్మిక సంఘాలు ఘనంగా జరుపుకున్నాయి. "శ్రమేవ జయతే" అనే నినాదంతో కార్మికులు తమ ఐక్యతను చాటుకున్నారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో జెండా ఆవిష్కరణలు, సభలు నిర్వహించి కార్మిక హక్కుల పరిరక్షణకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు.గూడూరు గ్రామంలో ఓం సాయి తాపీ సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వనజ కళాధర్, వార్డు సభ్యులు, సంఘ నాయకులు హాజరయ్యారు. ముందుగా నాయకులు టెంకాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఓం సాయి తాపీ సంఘం అధ్యక్షుడు గుడెల్లి రాజు కార్మిక పతాకాన్ని ఆవిష్కరించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాజీ ఉప సర్పంచ్ పాక కుమారస్వామి మాట్లాడుతూ, "చికాగో అమరవీరుల త్యాగఫలమే నేటి ఎనిమిది గంటల పనిదినం. కార్మికుల చెమట చుక్కల విలువను ప్రపంచానికి చాటిన రోజు ఇది. కార్మికులు తమ హక్కుల కోసం నిరంతరం పోరాడాలి. శ్రమకు తగిన గుర్తింపు, గౌరవం దక్కాలంటే సంఘటితంగా ఉండాలి" అని పిలుపునిచ్చారు.ఓం సాయి తాపీ సంఘం, హమాలీ సంఘాల నాయకులు మాట్లాడుతూ, కార్మిక చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలన్నారు. "కనీస వేతనం, పని భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ లాంటి హక్కులు ప్రతి కార్మికుడికి దక్కాలి. మేడే అంటే కేవలం సెలవు దినం కాదు, మన హక్కుల కోసం మరింతగా పోరాడేందుకు స్ఫూర్తినిచ్చే వేదిక" అని వారు స్పష్టం చేశారు. కార్మికుల కష్టానికి తగిన ప్రతిఫలం దక్కాలని, వారి జీవితాల్లో వెలుగులు నింపేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో ఓం సాయి తాపీ సంఘం అధ్యక్షుడు గుడెల్లి రాజు, ఉపాధ్యక్షుడు ఉప్పుల తిరుపతి, ప్రధాన కార్యదర్శి చీర సాంబయ్య, కోశాధికారి మామిడిశెట్టి వేణుగోపాల్, సభ్యులు ఉప్పుల రవి, భాష బోయిన మల్లికార్జున్, కుమారస్వామి, వార్డు సభ్యులు పిల్లల రాజు, భయగాని సుమంత్, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, మాజీ ఉపసర్పంచ్, నాయకులు సాంబయ్య, రవీందర్,వేణు, తాళ్లపల్లి ప్రశాంత్, కుమారస్వామి, తదితరులు పాల్గొని మేడే శుభాకాంక్షలు తెలిపారు

## మే డే స్ఫూర్తితో ఉద్యమిద్దాం

పరకాల మే 1 (ప్రభాత వార్త )



మేడే స్ఫూర్తితో కార్మికులంతా ఐక్యంగా ఉద్యమ స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్ రద్దు కోసం ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు. శుక్రవారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా పరకాల పట్టణంలో వివిధ ప్రాంతాల్లో సిఐటీయూ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాదారం కాలనీ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిఐటీయూ జిల్లా కోశాధికారి బొట్ల చక్రపాణి , సిపిఎం పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్ సంయుక్తంగా మాట్లాడుతూ 1886 మే 1న అమెరికాలోని చికాగో నగరంలో కార్మికుల పనిగంటల తగ్గింపు, కనీస వేతనాల అమలు, భద్రతా చర్యల కోసం జరిగిన చారిత్రాత్మక పోరాటాన్ని స్మరించారు.ఆ ఉద్యమంలో అనేక మంది కార్మికులు ప్రాణత్యాగాలు చేయడంతోనే ఎర్రజెండా పుట్టుక తీసుకుందని పేర్కొన్నారు. అనంతరం నేటి పరిస్థితులపై స్పందిస్తూ, కేంద్ర ప్రభుత్వం కార్మికులు సాధించుకున్న పలు కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయడం ద్వారా పనిగంటలు పెంచడం, సమ్మె హక్కులను పరిమితం చేయడం వంటి చర్యలు తీసుకుంటోందని విమర్శించారు. ఈ విధానాలు కార్మిక వర్గ ప్రయోజనాలకు విరుద్ధమని తెలిపారు.అదేవిధంగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం, జాతీయ ఆస్తులను పెద్ద పెట్టుబడిదారులకు అప్పగించడం ద్వారా కార్మికులు, రైతులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులకు వ్యతిరేకంగా మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్యంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.దశాబ్దాల పోరాటాల ద్వారా కార్మికులు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటిని నాలుగు కోడ్‌లుగా మార్చడం కార్మిక వర్గానికి గొడ్డలిపెట్టు అని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ, శ్రమజీవుల హక్కులను కాలరాస్తున్నారని ధ్వజమెత్తారు. ఎనిమిది గంటల పని దినానికి బదులు 12 గంటలకు పెంచి చికాకు అమరవీరులు ఏళ్ల తరబడి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను మోడీ ప్రభుత్వం లో కాలరాయబడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనాలు, ఉద్యోగ, సామాజిక భద్రత లేకుండా కార్మికులను యజమానులకు కట్టు బానిసలుగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో కార్మికులందరూ ఐక్యమై కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిపై రాజీలేని పోరాటం చేయాలని చక్రపాణి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మడికొండ ప్రశాంత్ బొచ్చు ఈశ్వర్,సిఐటియు మండల నాయకులు బొచ్చు ఆదాం, మడికొండ ప్రమోద్ ,భయ్యా కృష్ణంరాజు,రమేష్, మోహన్ ,సాంబయ్య ,సారయ్య కమల్, రాజు తదితరులు పాల్గొన్నారు

## మండుతున్న ఎండలు.. జంకుతున్న జనాలు

రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

(పరకాల ప్రభాత వార్త )

భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ప్రజలు బయటకు రావాలంటే జంకుతున్నారు. ప్రజలు తమ పనులు చేసుకునేందుకు ఉదయం, సాయంత్రం సమయాల్లోనే బయటకు వచ్చి తమ పనులు చేసుకుంటున్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావడానికి జంకుతున్నారు. ఆదివారం వస్తే చాలు కొనుగోలుదారులతో కిక్కిరిసిపోయే పరకాల పట్టణంలోని అంగడి బజారు ఆదివారం కొనుగోలుదారులు లేక బోసిపోయింది. గతంలో ఎన్నడు లేని విధంగా ఉష్ణోగ్రతలు అత్యధికంగా నమోదు కావడంతో ప్రజలు బయటకు రావడానికి ఇబ్బందులు పడుతున్నారు. సాయంత్రం నాలుగైనా అంగడి బజార్లో అమ్మకం దారులు తప్ప కొనుగోలు దారులు లేని అంగడి బజార్ దర్శనమిచ్చింది. డివిజన్ వ్యాప్తంగా భానుడు ప్రభావం చూపడంతో ప్రతి ఆదివారం కిక్కిరిసిపోయే పరకాల వారసంత కొనుగోలుదారులు లేక బోసి పోయింది. ఎండల తీవ్రతతో జనాలు బయటకు రావడానికి ఆలోచిస్తున్నారు.ఎండ తీవ్రత రోజురోజుకు పెరగడంతో గతంలో లేని అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదుకావడం వేడితో కూడిన ఈదురు గాలులు వీయడంతో బయటకు రావడానికే ప్రజలు బెదిరిపోతున్నారు. ఎండల తీవ్రతపై వాతావరణ శాఖాధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. డివిజన్ లో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని అత్యవసరమైతే తప్ప ఎవరు కూడా బయటకు రాకూడదని సూచిస్తున్నారు.

### చల్లటి పానీయాలకు భలే గిరాకి...

ఎండలు మండుతుండటంతో ప్రజలు చల్లటి పానీయా ల వైపు చూస్తున్నారు. కూల్ డ్రింక్‌లతో పాటు చెరుకు రసం, పుచ్చకాయలు, ఐస్



క్రీం, మజ్జిగ, లస్సీ వంటివి అధికంగా తీసుకుంటున్నారు. చల్లటి పానీయాలకు ధరలు కూడా మండుతున్నాయి. కూలర్ల కూడా పెద్దఎత్తున విక్రయాలు జరుగుతున్నాయి. మధ్యతరగతి ప్రజలు కూలర్లు వాడుతుండగా కాస్త ఆర్థికంగా ఉన్నవారు ఏసీలను వినియోగిస్తున్నారు.ప్రత్యామ్నాయాలపై దృష్టి...ఉదయం నుంచే ఎండ వేడి ఎక్కువ కావడంతో వాటిని తట్టుకునేందుకు ప్రత్యామ్నాయలను అనుసరిస్తున్నారు. టోపీలు, హెల్మెట్‌లు, మాస్క్‌లు, రుమా ళ్లు ధరించి జనం ఉపశమనం పొందుతున్నారు. రోడ్ల పక్కల నీడనిచ్చే చెట్లు కనిపిస్తే చాలు సేదతీరుతున్నారు. కొత్త కుండలను తీసుకొని చల్లని నీటితో ఉపశమనం పొందుతున్నారు. ఎండలు పెరుగుతున్నందునా కొత్త కుండల విక్రయాలు కూడా పెరుగుతున్నాయి. మనుషుల పరిస్థితి ఇలా ఉంటే, పశు పక్షాదుల పరిస్థితి కూడా ఇబ్బందిగా మారింది. గ్రామాల్లో ఉండే కోతులు ఎక్కడ నీరు కనిపించినా వాటిలో దూకడం పరిపాటిగా మారిందని గ్రామస్తులు చెబుతున్నారు. అలాగే పశువులు కూడా ఆయా గ్రామాల చెరువుల్లో ఎండలకు తాళలేక సేద తీరుతున్నాయన్న అభిప్రాయం ఉంది.

## శ్రమ శక్తి అవార్డు అందుకున్న నల్ల స్వామి

ధర్మసాగర్, మే 1 (ప్రభాతవార్త



):ప్రతి సంవత్సరం మే డే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతిష్టాత్మక శ్రమ శక్తి అవార్డు ఈ ఏడాది ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామానికి చెందిన నల్ల స్వామికి లభించింది.హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కార్మిక శాఖా మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా నల్ల స్వామి ఈ అవార్డును అందుకున్నారు.3దశాబ్దాలుగా తాపీ మేస్త్రిగా భవన నిర్మాణ రంగంలో సేవలందిస్తున్న నల్ల స్వామి,తన కృషి, అనుభవంతో ప్రత్యేక గుర్తింపు సంపాదించారు.అదే సమయంలో కార్మిక సంఘంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ,కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్నారు.కార్మికుల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ముందుండి పోరాడుతున్న ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం ఈ అవార్డును ప్రదానం చేసింది.ఈ సందర్భంగా గ్రామస్తులు,కార్మిక సంఘ నాయకులు నల్ల స్వామిని అభినందించారు.

## ఉపాధి హామీ కూలీలకు శీతల పానీయాలు పంపిణీ

ఐనవోలు,ప్రభాతవార్త



మండలంలోని కక్కిరాలపల్లి గ్రామంలో అంబేద్కర్ యువ జన సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక(మేడే) దినో త్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.అ నంతరం కోమటికుంటలో పని చేస్తున్న ఉపాధి హామీ కూ లీలకు బిస్కెట్స్,స్వీట్స్,శీతల పానీయాలు పంపిణీ చేసి వా రితో కలిసి శ్రమదానం చేశారు.ఈ సందర్భంగా కూలీలకు మే డే శుభాకాంక్షలు తెలియజే శారు.ఈ సందర్భంగా అంబే ద్కర్ యువజన సంఘం ము ఖ్య సలహాదారు,మాజీ సర్పం చ్ కంజర్ల రమేష్ మాట్లాడారు . వృత్తి ఏదైనా శ్రమించే ప్రతి మనిషికి సమాన గౌరవం ఇవ్వ డం అలవర్చుకోవాలన్నారు. యువత చెడు మార్గంలో కా కుండా సేవ మార్గంలో నడుచు కుంటూ పనిపట్ల బాధ్యతతో పాటు కష్ట విలువను తెలుసు కోవాలని కోరారు.కార్యక్రమం లో సంఘము సలహాదారు లు ,వార్డ్ మెంబర్ ఆరూరి అ శోక్,ఆరూరి ఏలియా,ఉపా ధ్యక్షులు కంజర్ల ప్రదీప్,బర్ల వేణు,ప్రధాన కార్యదర్శి కంజర్ల నరేష్,కార్యదర్శులు ప్రభు చర ణ్,అంకిత్,సభ్యులు ఆరూరి మహేష్,తుల్ల శ్రావణ్ ,బర్ల ప్రకాష్,నాగబాబు,నాగరాజు, రాజేష్,రవి,విజయ్,అఖిల్, జగన్,అక్బర్ తదితరులు న్నారు.

## దామెర లో ఘనంగా (మే డే) కార్మిక దినోత్సవం

దామెర, మే 1, ప్రభాతవార్త



మే డే సందర్భంగా దామెర మండల కేంద్రంలో గోనెల గోపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏ ఐ సి టి యు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నర్రా ప్రతాప్ జెండాను ఎగరవేశారు.ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం మే 1న జరుపుకునే మే డే (అంతర్జాతీయ కార్మిక దినోత్సవం) ను కార్మికుల శ్రమకు వారి పోరాట ప్రతిమకు సూచకంగా నిర్వహించబడుతుంది అని అన్నారు కార్మికుల హక్కులు, సమాన వేతనం, పనిఘంటలు, ఉద్యోగ భద్రత వంటి అంశాలపై అవగాహన కల్పించేందుకు ఈ దినోత్సవం ముఖ్య పాత్ర పోషిస్తుందని నర్రా ప్రతాప్ వివరించారు. కార్మికుడే దేశ నిర్మాణ శిల్పి ...... ఏఐసిటియూ జిల్లా కార్యదర్శి : ఎం ఎస్ రావు కార్మికుడే దేశ నిర్మాణ శిల్పి అని హనుమకొండ జిల్లా ఏఐసిటియు కార్యదర్శి ఎమ్మెస్ రావు అన్నారు. మే డే సందర్భంగా వారు మాట్లాడుతూ1886లో చికాగో నగరంలో కార్మికులు రోజుకు 20 గంటలు పని చేసే వారిని 20 గంటలు పని చేయడంతో కార్మికులు అనేక ఇబ్బందులకు గురై పిల్లలను కూడా సరిగా చూసుకునే పరిస్థితి లేకపోవడంతో కార్మికులు రోజుకు 8 గంటల పని సమయం అమలు చేయాలని భారీ ఉద్యమం చేపట్టారు. అనంతరం 1889లో పారిస్ లో జరిగిన అంతర్జాతీయ కార్మిక సమావేశంలో మే 1ను కార్మిక దినోత్సవంగా ప్రకటించారు.భారతదేశంలో మే డేభారతదేశంలో తొలిసారిగా 1923లో చెన్నై లో మే డే వేడుకలు నిర్వహించారు. అప్పటి నుంచి దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు, సంస్థలు, ప్రభుత్వ విభాగాలు మే డే రోజును ఘనంగా జరుపుకుంటున్నాయి అని ఎం ఎస్ రావు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిటియు నాయకులు గోనెల గోపాల్ తో పాటు బైగాని సంపత్, జక్కుల శంకర్, సోనబోయిన విజయ్, సదం రాజు, గోనెల సురేష్, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు

## తెలంగాణ పునర్నిర్మాణంలో కార్మికులు భాగస్వాములు కావాలి

త్రిపురారం, మే 1, ప్రభాతవార్త

అన్ని రంగాలలో పనిచేస్తున్న కార్మికులు తమ హక్కుల సాధనలో భాగంగా ఐక్య పోరాటాలు చేస్తూ తమ హక్కులను పరిరక్షి ంచుకోవడంతోపాటు తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే వేడుకల్లో భాగంగా శుక్రవారం మండలంలోని పెద్దదేవులపల్లి రెడ్డీస్ ల్యా బ్, మండల కేంద్రంలో బి.ఆర్.టి.యు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మే డే వేడుకల్లో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి తో కలిసి పాల్గొన్నారు

## కాజీపేట ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్స్,క్లీనర్స్ మే డే వేడుకలు

**కాజిపేట్ మండల్ మే1(ప్రభాతవార్త)కా**

ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్స్ క్లీనర్స్ అసోసియేషన్ మేడే దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగాఅధ్యక్షులు, టేకుల.తిరువ ఎల్(తిరుపతి)మాట్లాడుతూ, ప్రతియేటా మే 1వ తేదీన మేడే లేదా,అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం జరుపుకుంటామన్న విషయం తెలిసిందే. మే డే జరుపుకునేందుకు ప్రధానంగా రెండు కారణాలు ఉన్నాయి. ఆ రోజున కార్మికులు వారి హక్కులను గుర్తు చేసుకోవడం, సమాజానికి వారు చేసిన సేవలకు గాను తగిన గుర్తింపు ఇచ్చివారిని,సన్మానించడం. కార్మిక దినోత్సవం మూలాలు పరిశీలిస్తే మనకు 19వ శతాబ్దంలో కనిపిస్తాయి. అప్పుడు అమెరికాలో కార్మికులు తమ హక్కుల కోసం పోరాడారు.1886, మే 1న దాదాపు 2 లక్షల మంది కార్మికులు 8 గంటల పనిదినాన్ని డిమాండ్ చేస్తూ భారీ సమ్మెకు దిగారు.అంతేకాకుండా చక్కటిపనివాతావరణాన్ని కల్పించడం, తక్కువ వేతనాలు, బాలకార్మికుల వంటి అంశాలపై కూడా పోరాటం చేశారు.అమెరికాలో ప్రారంభమైన ఈ ఉద్యమం అటు ఐరోపా దేశాలకు కూడా పాకింది. షికాగోలో హింసాత్మకంగా మారింది. షికాగోలోని హేమార్కెట్ స్క్వేర్‌లో జరిగిన శాంతియుత సమావేశంలో బాంబు పేలడంతో ఈ ఘటన విషాదకరంగా మారింది. ఈ



ఘటనలో ఇటు పోలీసులు అటు సమ్మెలో ఉన్న కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఇక చేసేదిలేక ప్రభుత్వం దిగొచ్చి 1894లో కార్మిక దినోత్సవం ఏర్పాటు చేస్తూ ఆరోజు సెలవుదినంగా ప్రకటించింది. 1916లో తొలిసారిగా రోజుకు 8 పని గంటలు మాత్రమే అన్న డిమాండ్‌కు ప్రభుత్వం అంగీకారంతెలిపింది. అన్నారు. ఈకార్యక్రమంల ప్రెసిడెంట్, గడ్డం.శ్రీనివాస్, లూద్రు, మర్రెడ్డి, ప్రధాన, కార్యదర్శి, మాదాసి. విజయ్, ఉపాధ్యక్ష ఎడు. నాగరాజు, ఎగ్జిక్యూటివ్, మెంబర్ దద్దు. రామన్న, లక్ష్మణ్‌కార్యదర్శి కొలిపాక. రమేష్ కోశాధికారి. విజయ వర్ధన్ రెడ్డి, రాజేష్, కర్రీ. అనిల్ కుమార్, శివ, ముఖ్య సలహాదారుడు తిరుపతి, చుంచు. బద్రి, రవి, సంపత్, రియాజ్, ఎండి. ముషీర్, శ్రీను, అంకుష్, చిన్న, రాజేష్, సురేష్, నాగరాజు, శ్రవణ్, శ్రీనివాస్, వినోద్, శీను, రాజు, వెంకటేష్, సాజిత్, తోటకూరి, శీను, జోజి, రవి, ప్రవీణ్, మాదాష్. కుమార్, సాజిత్, రామ్, సింగ్, యూనియన్స్ , సభ్యులందర వా పాల్గొన్నారు

## శ్రమ చేద్దాం, శ్రమను గుర్తిద్దాం, శ్రమను గౌరవిద్దాం

**కాజిపేట్ మండల్ మే1(ప్రభాతవార్త)**

సుబ్బయ్య పల్లి గ్రామంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా,నిర్వహించారు. ఈ మేడే కార్మిక దినోత్సవ వేడుకల్లోపుట్ట.బిక్షపతి,ముఖ్యఅతిథిగా,పాల్గొని, మేడే జెండా ఆవిష్కరించి వారు మాట్లాడుతూ మే 1 తేదీన అంటే మే డే. దీన్ని అంతర్జాతీయ కార్మిక దినోత్సవం అని కూడా పిలుస్తారు. అమెరికాలో మాత్రం ప్రస్తుతం దీన్ని'లాయల్టీ డే'గా వ్యవహరిస్తున్నారు.అమెరికాలో ప్రారంభమైన ఈ ఉద్యమం అటు ఐరోపా దేశాలకు కూడా పాకింది. షికాగోలో హింసాత్మకంగా మారింది. షికాగోలోని హేమార్కెట్ స్క్వేర్‌లో జరిగిన శాంతియుత సమావేశంలో బాంబు పేలడంతో ఈ ఘటన విషాదకరంగా మారింది. ఈ ఘటనలో ఇటు పోలీసులు అటు సమ్మెలో ఉన్న కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఇక చేసేదిలేక ప్రభుత్వం దిగొచ్చి 1894లో కార్మిక దినోత్సవం ఏర్పాటు చేస్తూ ఆరోజు సెలవుదినంగా ప్రకటించింది. 1916లో తొలిసారిగా రోజుకు 8 పని గంటలు మాత్రమే అన్న డిమాండ్‌కు ప్రభుత్వం అంగీకారం తెలిపింది. ఇక. భారత్‌లో మొదటి సారిగా 1923 మే 1వ తేదీన



కార్మిక దినోత్సవాన్నిజరుపుకోవడం జరిగింది. అన్నారు. ఈ, కార్యక్రమంలో, వస్కుల. భరత్, పుట్ట. బిక్షపతి, పుట్ట. రవీందర్, చించు. వాసు, నేదునూరి. రాజమౌళి, ఎర్ర. కుమార్, ఎర్ర. నాగరాజు, మోతి. లింగారెడ్డి, గ్రామ కార్మికులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## సామాజిక సేవకు గుర్తింపుగా కిరీటికి 'దళిత రత్న-2026' అవార్డు

**ఆత్మకూరు, ప్రభాతవార్త మే 1:**

హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బరుపట్ల కిరీటి ప్రతిష్టాత్మకమైన "దళిత రత్న అవార్డు-2026"ను అందుకున్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, జగ్జీవన్ రామ్, మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతి లో నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారు.సామాజిక సేవలో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు సేవలందిస్తున్నందుకు గాను మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ నిర్వాహకులు కిరీటిని ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కిరీటి మాట్లాడుతూ, తనకు ఈ అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉందని, ఇది తనపై మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో ప్రజాసేవలో ముందుకు సాగుతానని



పేర్కొన్నారు. అలాగే తనకు ఈ గుర్తింపు రావడానికి కృషి చేసిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా కమిటీ వైస్ చైర్మన్ మేదరి రోజా రాణి, మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ, పొన్నం మహేష్ కుమార్ గౌడ్‌లకు కూడా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, మాజీ మంత్రి డాక్టర్ ఏ. చంద్రశేఖర్, మాట్ల బిక్షపతి, ఆరూరి సాంబయ్య, దరుగూరి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాకీలో కరుణ..

**విధి నిర్వహణలో ధీరత్వం ఆత్మకూరు సిఐ సంతోష్‌కు వరంగల్ సిపి రివార్డు, ప్రశంసలు**

**ఆత్మకూరు : ప్రభాత వార్త మే 1**

పోలీస్ అంటే కేవలం లాఠీ పట్టుకున్న అధికారి మాత్రమే కాదు, ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచే ఒక భరోసా అని నిరూపిస్తున్నారు ఆత్మకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సిఐ) సంతోష్. ఆయన అంకితభావం, నిరంతర ప్రజా సేవను గుర్తిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తాజాగా ఆయనను రివార్డుతో సత్కరించారు.

**ప్రజల ముంగిట పోలీస్ సేవలు**

సిఐ సంతోష్ విధి నిర్వహణలో ఖిఫ్రెండ్లీ పోలీసింగ్ఖి కేవలం నినాదంగా కాకుండా ఒక విధానంగా అమలు చేస్తున్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడిని మర్యాదపూర్వకంగా పలకరించడం, వారి సమస్యను ఓపికగా విని తక్షణ పరిష్కారం చూపడం ఆయన ప్రత్యేకత. దీంతో పోలీస్ యంత్రాంగంపై సామాన్య ప్రజల్లో నమ్మకం రెట్టింపయ్యింది. శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ పడకుండానే, ప్రజల పట్ల స్నేహపూర్వక వైఖరిని కనబరుస్తూ ఆయన అందరి మన్ననలు పొందుతున్నారు.

**సామాజిక రుగ్మతలపై సమరం**

కేవలం నేరాల నియంత్రణకే పరిమితం కాకుండా, సమాజ శ్రేయస్సు కోసం సంతోష్ విశేషంగా కృషి చేస్తున్నారు. మత్తు పదార్థాల మహమ్మారి నుండి యువతను రక్షించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సైబర్ నేరాలు, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై గ్రామాలు, పాఠశాలలు, కాలేజీలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి పౌరులను అప్రమత్తం చేస్తున్నారు. నిరంతరం గ్రామాల్లో పర్యటిస్తూ, ప్రజలతో నేరుగా మమేకమై శాంతి భద్రతల పరిస్థితిని సమీక్షించడం ఆయన పనితీరుకు నిదర్శనం



## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**



**హనుమకొండ, మే 1 (ప్రభాతవార్త )**

: ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు.శుక్రవారం ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల,ఎలుకుర్తి గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి,నిల్వలు,కొనుగోలు వివరాలను పరిశీలించారు.గన్నీ సంచులు సమృద్ధిగా ఉండేలా,హమాలీల కొరత లేకుండా,కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా చూడాలని సూచించారు.రైతులకు కూపన్ విధానం అమలు చేసి సౌకర్యవంతంగా కొనుగోలు కేంద్రాలకు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు.సాయిపేటలో ఉపాధి హామీ పనులను పరిశీలించిన కలెక్టర్,కూలీలకు తాగునీరు,ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని,ఉదయం వేళల్లో పనులు నిర్వహించాలని సూచించారు.ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కూలీలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రవి, డీఆర్‌డీఓ మేన శ్రీను, సిసిఓ సంజీవ రెడ్డి,డిసిఎస్ ఓ వాజిద్ అలీ,డిఎం సివిల్ సప్లైస్ మహేందర్, ఆర్డీవో రాథోడ్ రమేష్,ఏడీఏ ఆదిరెడ్డి,తహసీల్దార్ సదానందం,ఎంపీడీవో అనిల్ కుమార్, పిఏసిఎస్ ధర్మసాగర్ సెక్రటరీ పింగిలి రాజిరెడ్డి ఏఓ రాజేష్ ఏఈవో దివ్య ,ఆఫీస్ సిబ్బంది ఆవుల కుమారస్వామి,బొడ్డు ప్రభుదేవ్,కలకోటి మురళీకృష్ణ రైతులు పాల్గొన్నారు.

## మేడే సందర్భంగా పంచాయతీ సిబ్బందికి ఘన సన్మానం

**ధర్మసాగర్, మే 1 (ప్రభాతవార్త):**



ధర్మసాగర్ మండలం కరుణాపురం గ్రామ పంచాయతీ పరిధిలో మేడే సందర్భంగా పంచాయతీ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. గ్రామ సర్పంచ్ గుర్రపు రీనా ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాలకవర్గం తరఫున సిబ్బందికి నిత్యావసర సరుకులు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ గుర్రపు రీనా ప్రవీణ్ మాట్లాడుతూ పంచాయతీ సిబ్బంది గ్రామ పరిశుభ్రత, అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఎండ, వాన తేడా లేకుండా ప్రజల సేవలో నిరంతరం కృషి చేస్తున్న వారి సేవలు అమూల్యమని తెలిపారు. మేడే రోజున కార్మికుల శ్రమను గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆకారపు అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి పద్మ, వార్డు సభ్యులు ఆకారపు అరుణ్, రాజారపు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## గట్లనర్సింగపూర్ లో మే డే వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ అజయ్ కుమార్**

**భీమదేవరపల్లి: మే1(ప్రభాత వార్త)**

హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగపూర్ గ్రామములో మేడే వేడుకలు భవన కార్మికుల (తాపిమేస్త్రీల) సంఘం అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్ అధ్వర్యములో భారి ర్యాలి కూడలిలో జెండా ఎగరవేశారు. మేడే సందర్భంగా గ్రామాములో మోట్టమోదటిసారిగా సభ ఏర్పాటు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిధిగా గ్రామ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ కుమార్ మాట్లడుతూ శ్రమకు తగ్గ ఫలితాన్ని ఆశించడం రాజ్యాంగం మనకు కల్పించిన నైతిక హక్కు అని సభను ఉద్దేశించి మాట్లాడారు. వెట్టిచాకిరి అనే పదం గ్రామములో వినపడద్దు అని వ్యాఖ్యానించారు. కార్యక్రమానికి ఉప సర్పంచ్ బోడిగె శ్రీనివాస్, సుకుమార్ ,వార్డు సభ్యులు ,సంగ అయిలయ్య, పెద్దబోయిన రమాదేవి, హరికృష్ణ, కాసనగొట్టు సాయిరాం, బొల్లంపల్లి సంజీవయ్య, సీనియర్ తాపీమేస్త్రీ వీరబ్రహ్మాచారి, క్యాషియర్ అంబాలా బాబు, తాపీమేస్త్రీ సంఘం సభ్యులు, వివిధ పార్టిల నాయకులు, యువకులు, గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు